PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post without prepayment - హైదరాబాదు - మంగళవారం - 10-5-83 - సంపుటం: 70 - సంచిక: 37 - పుటలు: 8 - వెల: 50 పైసలు - ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై	పోస్టు ద్వారా రూ. పై
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

స్వీట్ అర్థ్ అపూర్వ రూపకల్పన
ఒక్కటే కోటు, కేటిల్స్, పూలు పళ్లు పొదిగిన
ఒర్తోడే కార్డులు
తెలుగు కార్డులతో అలిపాటలు
మెస్సలు తొడిగిన ముహూర్తాలు
అవసరమైనప్పుడు మీకు తెలిసిన పాటలతో నింపండి. చేతనే వెప్పుకోవచ్చు. ఈ కార్డులను పోస్టులో పెట్టుటకోసం మీకు లాభపాటి కాదు.
SAPOC.84-2

రాష్ట్రంలో ఎక్కడా బియ్యం ధర కిలో రు.2.65 మించే వీలు లేదు

కలెక్టర్లకు ఎన్టీఆర్ హెచ్చరిక: వంద పైచిలుకు జనాభా గ్రామాలకు ఈ నెలాఖరులోగా మంచి నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 9:

గ్రామీణ స్థాయిలో ఒకే సంస్థ ద్వారా రైతులకు కావలసిన వ్యవసాయ సామగ్రి, పశువులు, వర పతి పొదార్యాలు, పశ్చవేక్షక యంత్రాంగం, మార్కెట్ వ్యవస్థ మొదలైన వాటి నన్నింటిని సమకూర్చాలని ప్రభుత్వం యోచిస్తున్నది. పాఠశాలలు, హాస్టళ్లు, వైద్యం, పోలీస్ వ్యవస్థ మొదలైనవి కూడా గ్రామీణులకు అతి చేరువలో ఉండేట్లు చూడాలనేదా ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమవారం ఉదయం ఇక్కడ "జిల్లా కలెక్టర్ల సమావేశం" ప్రారంభిస్తూ ఈ విషయం వెల్లడించారు.

"ప్రభుత్వానికి జిల్లాలలో కలెక్టర్లే ప్రతినిధులు. పాలన యంత్రంగంలో అవినీతిని నిర్మూలించి ప్రజల విశ్వాసం చూరగొనడంలో కలెక్టర్ల అత్యంత కీలకమైనపాత్ర నిర్వహించాలి. ప్రజల అవసరాలకు, ఆశయాలకు అనుగుణంగా క్రొత్త వ్యవస్థను రూపొందించడానికి అందరం అంకితమై సహకరించాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

"పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తలపెట్టిన ప్రజాహిత కార్యక్రమాలకు కలెక్టర్లు అంకితం అవుతారని నమ్ముతున్నాను. కలెక్టర్లు తమ శక్తి సామర్థ్యాలను క్రోడీకరించి, విజ్ఞతతో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయగలరనిఆశిస్తున్నాను. మనందరి ధ్యేయం ప్రజా హితం. నా అకాంక్ష పరిశుద్ధమైన ప్రజాపాలన" అని శ్రీ రామారావు అన్నారు.

"జాతి విద్రోహుల గురించి ఎప్పటి కప్పుడు కనిపెట్టి ఉండండి, దోపిడీదారు, దొంగతనాలు, మానభంగాలు, వరకట్నపు చావులు అరికట్టేందుకు కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు సురక్షితంగా జీవించే వ్యవస్థను మనం నెలకొల్పాలి" అని ఆయన అన్నారు.

"ప్రగతిపథం క్రింద చేపట్టిన కార్యక్రమాలను నిర్ణీతకాలంలో సక్రమంగా పూర్తిచేయడం కలెక్టర్ల బాధ్యత. వీటి అమలుకు నెలవారీ కార్యక్రమం సిద్ధం చేసుకోవాలి. ఇవి అమలు జరుగుతున్న తీరుపై ప్రతి పక్షం రోజులకు నివేదిక విపేదికలు పంపాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

"పక్షం రోజుల పాటు పరపరాక అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. వంద మంది కి పైగా జనాభా గల అన్ని గ్రామాలకూ మే అఖరులోగా ఏదో ఒక జలవనరు అందించి తీరాలని కలెక్టర్లను ఆదేశించాం, ఐదేళ్లలోగా అన్ని గ్రామాలకు నమ్మకమైన జలధారల ద్వారా శాశ్వత మంచినీటి సరఫరా పథకాలు రూపొందించాలని కలెక్టర్లను కోరుతున్నాను. చెరువులను ఏ ఎత్తిన్నీ లోను ఇళ్ల స్థలాలకుగాని, ఇతరవసతులకుగాని వాడరాదు. పూడికతీసి సుస్థిర జలాశయాలు ఏర్పాటు చేయాలి, నీటి కొరతను బట్టి ప్రతిపాటా మంచినీటి సరఫరా పథకాలు చేపట్టే గ్రామాల జాబితా సిద్ధం చేసి అవసరాలు రూపొందించాలి. పదివేలరూపాయలకంటె తక్కువ ఆదాయం ఉన్న గ్రామాలను రక్షిత మంచి నీటి సరఫరాకు విరాళాలిచ్చే పథకం క్రింద నుంచి మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఇది దాదాపు 90 శాతం గ్రామపంచాయతీలకు వర్తిస్తాయి. మిగిలిన గ్రామాలకు ఆర్థిక స్థితిని బట్టి విరాళమిచ్చే 'స్లాబ్' పద్ధతి ప్రవేశపెట్టాం. మంచినీటి పథకాలను కలెక్టర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలి. పేద్దపు నీటి పారుదల పథకాలు ప్రక్కనే ఉన్న జిల్లాకు తప్పని సరిగా ఆ పథకాల నుంచి మంచినీరు అందించాలి. మంచినీటి సరఫరా ఏర్పాట్లు, నీటి పారుదల పథకంలో అంతర్భాగంకావాలి. నీటి పారుదలలోను ఈ విషయం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

పౌరసరఫరాల వ్యవస్థను ఆటు ఉత్పత్తి దారులకు, ఇటు వినియోగదారులకు కూడా ప్రయోజకరమైన రీతిలో అభివృద్ధి చేయాలి, రవీ పంటకొలాలికి సరిజిల్లాకు ధాన్య సేకరణ లక్ష్యాలను కలెక్టర్లకు తెలియజేశాం. వచ్చే జూన్ 15వ గా ఈ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం విజయవంతం చేయడానికి కలెక్టర్లు గట్టిగా కృషి చేయాలి. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా అందే బియ్యాన్ని చౌకధరపోలీడీలర్లు ప్రక్కదారిమళ్లించి దొంగ రవాణా చేసే వ్యవహారాలు, బోగస్ రేషన్ కార్డులు, వంటి అక్రమ వ్యవహారాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి. కేటాయించిన బియ్యాన్ని నెలవిరిలోగా తప్పనిసరిగా తీసుకువెళ్లే ఏర్పాట్లు చేయాలి. పేదవాడు వీలుమట్టి నాలుగైదు దఫాలుగా బియ్యం కొనే అవకాశం ఇవ్వాలి" అని ఆయన సూచించారు.

భిన్నధాన్య సేకరణ కార్యక్రమం ఇబ్బందులు ప్రకటించింది, దీని అమలులో రైతులను కలెక్టర్లు ఆదుకోవాలి. శ్వేతాలుకు కేంద్రం ప్రకటించిన ధాన్యాంధరకంటే ఇరవై రూపాయలను మిల్లుల యజమానులు అదనంగా తప్పని సరిగా చెల్లించేట్లు కలెక్టర్లు గట్టి చర్యలు తీసుకోవాలి. పేద్దా మార్కెట్లలో బియ్యం అమ్మకం ధర పెరగకుండా చూడాలి. బియ్యం ధరలను అదుపులో ఉంచే నిమిత్తం రబీసీజను కాలంలో రెండున్నర లక్షల టన్నుల బియ్యం స్థానిక మార్కెట్లకు లభ్యంచేయాలని మిల్లర్లను ఆదేశించాం. జూలై కాలంలో రాష్ట్రంలో అమ్మవలసిన లెవీయేతర బియ్యంలోని సగభాగంలో వినియోగం కాకుండాఉన్న విల్వలుకాక అదనంగా ఈరెండున్నరలక్షల టన్నులు లభ్యమవుతాయి. దీని ప్రకారం మిల్లర్ల వద్ద ఉన్న మొత్తం అరులక్షల 81వేల టన్నుల బియ్యాన్ని కలెక్టర్లు రాష్ట్రంలోనే అమ్మి వేయాలి. ఈమొత్తం బియ్యాన్ని వచ్చేనవంబర్ అఖరునాటికి క్వింటాలు 265 రూపాయలకు మించకుండా మిల్లర్లు అమ్మవలసి ఉంటుంది. అన్ని జిల్లాల సూపర్ బజార్ మార్కెట్లలో బియ్యం ఒకేరీతిలో లభ్యం అయ్యేందుకు వీలుగా తిరుగుడిల్లాల కలెక్టర్లు, మిగులు జిల్లాకలెక్టర్లకు మధ్య పూర్తి సమన్వయం ఉండాలి.

లెవీ చెల్లించనవసరంలేని మిల్లర్లు తమంతటతామే మిల్లర్ల దుకాణాలద్వారా కిలో రెండు రూపాయల అరవై అయిదు పైసల ధరకు మించకుండా ప్రజలకు బియ్యం అమ్మడానికి కలెక్టర్లు సత్వర చెప్పాలి ధరల అదుపుపై కలెక్టర్ల చర్యలను ఎప్పటికప్పుడు నాకు తెలియజేయాలి, పౌర సరఫరాల కమీషనర్ సూచనను తుదతప్పకుండా అమలిస్తు కలెక్టర్లుఆయనకు నివేదికలు పంపించాలి అని ముఖ్యమంత్రి సూచించారు.

"బలహీనవర్గాలకు ఇళ్లస్థలాలు పంపిణీచేయడానికి ప్రభుత్వం ఈ ఏడాది చేపట్టిన కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయడానికి కలెక్టర్లు కృషి చేయాలి. ఉద్యోగులకు వసతి గృహాలు ఏర్పాటుచేయడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి, బడిపిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద పుష్టికరమైన ఆహారాన్ని సరిగా అందించాలని ప్రభుత్వం యోచిస్తున్నది దీనికి కలెక్టర్లు తగు సూచనలు చేయాలి, రాష్ట్రంలో మునుపెన్నడూలేనంత ఎక్కువ అనావృష్టి పరిస్థితులు ఈ ఏడాది రావడం వల్ల కృంగిపోతున్న గ్రామీణ ప్రజలను ఆదుకోవాలి. అర్హులకు ఉపాధి లభించేట్టు కరువు నివారణ పనులను వెంటనే ప్రారంభించి జూన్ లోగా పూర్తి చేయాలి కరువు నివారణకోసం అందించిన నిధులు సక్రమంగా, ప్రయోజన కరంగా వాడడానికి కలెక్టర్లు శ్రద్ధ తీసుకోవాలి. కరువు నివారణ పథకాలను ఇంత వరకూ సమర్థవంతంగా అమలు చేసిన కలెక్టర్లను అభినందించకుండా ఉండలేను" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇం.కాం.లో త్రిపురాదేచేరిక

న్యూఢిల్లీ, మే 9:

మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ నాసిక్‌రావు త్రిపురాదేను ఇం. కాం.లో చేర్చుకున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చందూలాల్ చంద్రాకర్ తెలియజేశారు.

మహేంద్రనాథ్‌నుండి పౌరసరఫరాల శాఖ ముఖ్యమంత్రి స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 9:

రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పి. మహేందర్‌నాథ్ అదీనంలో గల పౌర సరఫరాల శాఖను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆదివారం తీసుకొన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ముఖ్యమైన పౌర సరఫరాల శాఖ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ మార్పిడి జరిగినట్లు ఆ వర్గాలు తెలుపుతున్నాయి.

శ్రీ మహేందర్‌నాథ్ పద్ధ ప్రస్తుతం రెవెన్యూ, పట్టణ భూ పరిమితులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు ఉన్నాయి.

గ్రామాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో లోపాల నివారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 9:

గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అవకతవకలు, మోసాలు జరగకుండా నివారించడానికి యువ శక్తిని క్రోడీకరిస్తూ పటుత్వపరంగా ఒక యువ దళాన్ని ఏర్పాటు జేసే పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.

సాంప్రదాయాలను ఇకముందు "రెసిజన్" ప్రకటన లేకుండా నిర్ణీత మొత్తానికి ఇవ్వడానికి నిర్ణయించినట్లు కూడా ఆయన ప్రకటించారు.

అర్హత వసతులు లేకుండా ఆరేళ్లలో "తెలుగుగంగా" పథకాన్ని పూర్తి చేయడానికి వీలవుతుందా? అని విలేకరులు అడుగగా "మూడు నుంచి ఆరేళ్లలోగా పూర్తి చేయాలని ఆ ఒప్పందంలోనే ప్రాసుకొన్నాం. పూర్తి చేయాలి, చేస్తాం కూడా!" అని ముఖ్యమంత్రి అన్నారు. 'తెలుగుగంగ' పథకంపై అఖిలపక్ష సమావేశం జరపాలని ప్రతిపక్ష నాయకులు చేసున్న డిమాండ్‌పు విలేకరులు ఏస్తావించగా, అది "పబ్లిక్ డాక్యుమెంట్". దాని మీద చర్చకు అవకాశం లేదు, అయినా ఎలాగూ దానిని శాసన సభలో చర్చిస్తారు గదా! అని ఆయన అన్నారు. శాసనసభ సమావేశాలు ఎప్పుడు జరుగుతాయి? అని ప్రశ్నించగా అది ఇంకా ఆలోచించవలసి ఉందని ఆయన చెప్పారు

ఈ ఏడాది అనావృష్టి బట్టి చేపట్టవలసిన పథకాలకు వచ్చే సంవత్సరం నుంచి బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని ఆయన చెప్పారు.

"అల్లుడిని నియమించలేదు"

పార్టీ ముఖ్యపదవులలో బంధువులను నియమిస్తున్నట్లు వచ్చిన ఆరోపణల గురించి విలేకరులు వస్తావిస్తగా. "ఎవరిని నియమించాం?" అని ఆయన అడిగారు. "మీ అల్లుడిని నియమించాడు కదా!" అని విలేకరులు అనగా, 'నా అల్లుడు చుట్టుండనుంచీ పార్టీలోఉన్నాడు. అప్పుడూ ఇందువే, ఇప్పుడూ ఇందువే, అతను కష్టపడి మాకు పని. అతనికి మిండిన బాధ్యత లేదు. పార్టీ సమావేశాలు మాత్రమే ఏర్పాటు చేస్తారు, నేను అతనిని నియమించే చేయలేదు. రెండువంతులమంది కలసి అతనిని ఎన్నుకొన్నారు" అని శ్రీ రామారావు చెప్పారు

ప్రెస్‌మీట్ విడుదలకు వెళ్లనని చెప్పి, నెలా రెండు ఒక వ్యక్తి ఏర్పాటు చేసిన విందులకు ఎలా వెళ్తారని విలేకరులు అడుగగా, అది బహిరంగంగా ఏర్పాటుచేసిన విందని, తానేగాక ఎందరు పిల్లలు హాజరయ్యారని, "పబ్లిక్ విందులకు" మాత్రమే తాను హాజరవుతానని ఆయన చెప్పారు.

ప్రజాబలంతోనే "మహానాడు"

"మహానాడు" పదవి ధన బలంతో గాక "ప్రజా బలంతోనే సార్థకమైనదని విశ్వాసంగా" జరుపుతామని శ్రీ రామారావు చెప్పారు. శ్రేయులు జగ్‌జీవన్ రాం, వీరబాహుసింగ్, అద్వానీ ప్రభృతులు ఈ సభకు హాజరవుతారని, "ఎజెండా" ఏమీ ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు.

ప్రతిపక్షాల బలాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నారా? అని అడుగగా, అలాంటిదేమీ లేదన్నారు. వారు ప్రతిపక్షాలకు చెందిన నాయకులు గనుక కేవలం పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవడానికి వారితో సమావేశమవుతున్నట్లు ఆయన తెలిపారు.

వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ కలసి కాంగ్రెస్ (ఐ) కు వ్యతిరేకంగా ఒక ప్రభంజనం ఏర్పాటుచేసే ఉద్దేశంతో సమావేశమవుతున్నారా? అని అడుగగా, అలాంటిదేమీ లేదన్నారు. ఇటువంటి ప్రభంజనాలకు చెందిన నాయకులు గనుక కేవలం పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవడానికి వారితో సమావేశమవుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతిపక్షాల బలాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నారా? అని అడుగగా, అలాంటిదేమీ లేదన్నారు. వారు ప్రతిపక్షాలకు చెందిన నాయకులు గనుక కేవలం పరస్పర అభిప్రాయాలు తెలుసుకోవడానికి వారితో సమావేశమవుతున్నట్లు ఆయన తెలిపారు.

పారిశ్రామిక ఉత్పత్తుల టోకు దర నిర్ణయంపై సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 9:

పరిశ్రమలు తయారుచేసిన వస్తువులపై ఎక్సైజ్ సుంకాన్ని నిర్ణయించే సందర్భంలో దాని టోకుధరను లెక్కకట్టేటప్పుడు అర్హత్ పైకప్ మెంట్, పన్ను నీటి, విక్రయ వ్యవస్థ, విల్వనడు పాయాలు, పాకింగ్‌లపై పెట్టే ఖర్చును కూడ దానిలో చేర్చాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

న్యాయమూర్తి శ్రీ పి. ఎన్. భగవతి న్యా. ఆర్. ఎస్. పాఠక్, న్యా. ఎ ఎన్. సేన్‌తో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పువల్ల ప్రభుత్వానికి ఇంత వరకూ వచ్చే ఆర్థిక వనరు ఏమేరకు కాకుండాపోవునో దు. 400 కోట్లకు పైబడిన మొత్తం ఇప్పుడు వసూలు కాగలదు.

1944 సెంట్రల్ ఎక్సయిజ్ సుంకం చట్టంలోని 4వ సెక్షన్‌కు 1975 లో చేసిన సవరణకు అన్వయం చేసే విషయమై దేశంలోని వివిధ పారిశ్రామిక సంస్థలు కోర్టులకెక్కి స్టేఆర్డర్లు తెచ్చుకోవడంతో ఏర్పడిన పరిస్థితి ఈ తీర్పుతో తొలగిపోయింది.

సవరించబడిన చట్టాన్ని, తయారైన వస్తువు టోకు దరకు యిచ్చిన నిర్వచనాన్ని సవాలుచేస్తూ దాఖలైన 200 అపీళ్లపై సుప్రీంకోర్టు ఇప్పుడీ పాదరక్షణ తీర్పునిచ్చింది.

దేనవి పెంచుటకు ముగిసిన తరువాత పరిపరిగా తీర్పు ఇవ్వవలసినదనీ, తీర్పుకు కారణాలు వివరించాలనీ, ఆగస్టు 17 న ఒక్కొక్క కేసును విడి విడిగా విచారణకు స్వీకరించాలనీ న్యాయమూర్తులు పేర్కొన్నారు

స్వల్పాదాయవర్గాలు అన్నింటికీ బియ్యం సరఫరా: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 9:

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం వర్తించే కుటుంబాలన్నిటికీ అవసరమైన బియ్యాన్ని ఎలాగైనా సరే సరఫరా చేసి తీరతామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

శ్రీ రామారావు సోమవారం సాయంత్రము పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ పథకం క్రింద మొదట్లో నెలకు 90 వేల టన్నులు సరిపోతాయని అనుకోగా ఇప్పుడు నెలకు అక్షర 80 వేల టన్నులు అవసరం ఉందని అంచనా వేసినట్లు వెల్లడించారు. రాష్ట్రములో 1 కోటి 8 లక్షల కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని ఆయన చెప్పారు.

ఇన్ని కుటుంబాలకు బియ్యం లభ్యం చేయగలరా అని విలేఖరులు అడిగ్గా ఎలాగైనా చేస్తామని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మంచినీటి కల్పన పథకాలకు, బలహీన వర్గాల గృహ నిర్మాణము, కిలో రెండు రూపాయల బియ్యంపథకం, బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం, మహిళా సమాజం, యువజన సేవల కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వవలసిందిగా ఈ రోజు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్లను కోరినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

"ప్రగతి పథం" పథకం క్రింద రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి పెంచేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు సప్లయి చేయబడతాయని ముఖ్యమంత్రి చెబుతూ, జిల్లా స్థాయిలో నాణ్యతను తనిఖీ చేసే యంత్రాంగాన్ని పటిష్టం చెయవలసిందిగా కలెక్టర్లను కోరారు.

1983-84 వ సంవత్సరంలో రాష్ట్రీ వ్యవసాయ శాఖ మున్నెన్నడూ లేని విధంగా 120 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, రాగి, పప్పు ధాన్యాలు వగైరాల పరిటలను మేలురకపు విత్తనాలను సప్లయ్ చేసేందుకు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకొంటోందని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం పెట్ట సేద్యం ద్వారా ఉత్పత్తిని పెంచడానికి ప్రాముఖ్యత ఇవ్వబడుతోందని, అందుకోసం కేంద్ర ప్రతిపాదిత "మెట్ట సేద్యం అభివృద్ధి జల పరీవాహక క్షేత్రాల అభివృద్ధి పథకం" క్రింద రాష్ట్రంలోని 23 జిల్లాలలో 250 జలపరీవాహక క్షేత్రాలను గుర్తించడం జరిగిందని ఆయనచెప్పారు. వీటి కోసం రు 16.50 కోట్లు ఇచ్చు పెట్టబడుతాయి.

బలహీనవర్గాల వారికి నిర్మించే వాడలకు డిపాజిట్ లేకుండా ఉచితంగానే వీధి దీపాలకు విద్యుత్ సరఫరా కలుగజేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. గతంలో బకాయిలు చెల్లించనందుకు విద్యుత్ సరఫరా తీసివేసిన గ్రామాల వీధి దీపాలకు తిరిగి విద్యుత్ సరఫరా ఇవ్వవలసిందిగా రాష్ట్రవిద్యుత్ బోర్డునుఆదేశించినట్లు ముఖ్యమంత్రిచెప్పారు

ఉద్యోగంచేసే మహిళలకు దౌర్జన్య శక్తుల కబంధ హస్తాలనుండి రక్షణ కల్పించేందుకు ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలో ఒక వసతి గృహాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు శ్రీ రామారావు వెల్లడించారు.

ఒక్కొక్క వసతి గృహంలో 50 మంది ఉండేందుకు వీలుగా ఒక్కొక్కటి రు. 10-15 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందుకై బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపు చేస్తామన్నారు.

కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద ఆర్థిక సహాయం పొందేందుకు వీలుగా ఇటువంటి వసతి గృహాల నిర్మాణంలో స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకో వలసిందిగా ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు.

మహిళలు ఉద్యోగానికి వెళ్లినప్పుడు వారి పిల్లలను సంరక్షించేందుకు క్రెషెస్‌ను స్థాపించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. ఇటువంటివి శైలం గాదా, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో అవసరమన్నారు.

బలహీన వర్గాల గృహ నిర్మాణం

హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు నిర్మించి నిలుపెట్టిన గృహాలు ప్రభుత్వం నూరించిన సమాధ ప్రకారమే అవసరమయిన పౌకర్యాలతో నిర్మించ వలసిందిగా ముఖ్యమంత్రి కలెక్టర్లను కోరారు. అంతేగాక, ఈ గృహాలు వీలైనంత వరకు వర్షాకాలం రాకముందే పూర్తి చెయ్యవలసిందిగా కలెక్టర్లకు చెప్పినట్లు శ్రీ రామారావు

(6-వ పేజీ చూడండి)

★ కప్పు కాఫీతో రు 1000 దగా

కడపనుండి ప్రొద్దుటూరుకు వచ్చే బస్ రద్దీగా వుంది. నాలుగో సీటులో కూర్చున్న ఓ నవ నాగరిక యువకుడు, హ్యాండ్ బ్యాగ్ పుచ్చుకుని విల్చున్న రమేష్‌బాబు అనే అందాన్ని పాదరపూర్వకంగా ఆహ్వానించి కూర్చోమన్నాడు. రమేష్‌బాబు ఆ యువకునికి కృతజ్ఞతలు చెప్పి కూర్చున్నాడు. పరిచయాలు అయ్యాక వచ్చిన పని ఒకటి కొనడం చెప్పుకున్నాడు.

రమేష్ తాను బిలమకూరు కోరమండల్ పాక్టరీకి వెళ్లి సిమెంటు డీలర్‌షిప్ సంపాదించే నిమిత్తము వెళుతున్నానని ఆ యువకునికి చెప్పాడు. నల్ల కళ్లద్దాలు వసరించుకొని నేనూ అదే పని మీద అక్కడికే వెళుతున్నానని అన్నాడా యువకుడు. మంచిదైందనుకున్నాడు రమేష్‌బాబు. గంటసేపటిలో ప్రొద్దుటూరు చేరుకున్నారు. యాత్రగుండ్ల బస్టాండులో బస్సు కోసం ఎదురు చూస్తున్నారిద్దరు. ఆ యువకుడు రమేష్‌ను కాఫీకి ఆహ్వానించాడు. రమేష్ మొహమాటపడుతూనే లోపలికి కాఫీ త్రాగాడు. బిల్లు ఆ యువకుడే చెల్లించాడు.

పని నిమిషాల్లో బస్ వచ్చింది. కోరమండల్ సిమెంట్ ఫాక్టరీకి చేరుకున్నారు ఇద్దరు. అక్కడ ఉన్న ఒక చిన్న మకాణంలో కూర్చున్న ఆ యువకుడు తాను మెనేజర్‌తో మాట్లాడి వస్తానని, ఎదురుగా వున్న ఓ బిల్డింగ్‌లో కెళ్లాడు. రమేష్ ఎదురు చూస్తూ వున్నాడు. కొంత సేపట్లో ఆ యువకుడు తిరిగి వచ్చి డీలర్ షిప్ వచ్చిందని అందుకు పెట్టిన రూపాయలు అర్పయిందని చెప్పాడు రమేష్ కూడ డీలర్‌షిప్ సంపాదించాలని ఏదో అడగబోయాడు ఆ యువకుడ్ని, అది గ్రహించిన ఆ యువకుడు "నీకు డీలర్ షిప్పే కదా కావల్సింది, లోపల ఆఫీసర్ మనవాడు. కాపోతే ఓ వెయ్యి దాకా ఖర్చవుతుంది" అన్నాడు. ఆతుతలో వున్న రమేష్ అయినా పరవాలేదని ఎది తప్పకోట్లిచ్చి డీలర్ షిప్ "మనకే రావాలి!" అన్నాడు. నోట్లందుకున్న ఆ యువకుడు "అదెంత పని యిప్పటికే అయిపోతుంది!" అని లోపలికి వెళ్లిపోయాడు. ఎంతసేపైనా తిరిగి రాని ఆ యువకుని కోసం రమేష్ ఎదురు చూసి లోపలికి వెళ్లగా అక్కడ అలాంటి వారు ఎవరు లేరని, డబ్బు తీసుకుని డీలర్‌షిప్ యిప్పిస్తానని మభ్యపెట్టి మోసగించాడని తెలిసింది. నిక్కమొహం వేసుకున్న రమేష్ బస్సెక్కి ప్రొద్దుటూరు చేరాడు, ఆంధ్రపత్రిక విలేఖరికి ఈ విషయం చెప్పాడు.

అంతేకదా! తప్పు కాఫీ ప్రొద్దుటూరులో వెయ్యి రూపాయలు!" అన్నాడు విలేఖరి.

★ తగరపు వలస

మధ్యప్రదేశ్ బస్తర్ అడవుల్లో రాత్రి పూట రోజూ పెళ్లి సందడిలా ఉంటుంది. కొన్ని వందల పొయ్యిలు పెట్టి అక్కడ సుమారుగా దొరికే కిరోసిన్‌తో ఏదో ఉడక పెడుతున్నట్లు ఉంటుంది. ఆటపాటలు పిందు చేసుకొంటున్నారా అనిపిస్తుంది. అది పిందూ కాదు. వినోదంకాదు. తగరపు ఖనిజం ముడిసరుకు నుండి తగిదాన్ని దొంగచాటుగా బట్టీపట్టి తయారు చేయటం. ఈ ఖనిజం దేశంలో విస్తారంగా దొరకటం లేదు.

పెద్ద పెద్ద శుద్ధి కర్మాగారాలు అవసరం లేకుండా తగరం తయారు చేసే పాటు పద్ధతిని వీరు కనుగొన్నారు. సంవత్సరానికి ఒకక్వింటాల్ తగరం అక్రమంగా అమ్మి 10నుండి 15 వేల దాకా గడిసారు ఈ గిరిజనులు తగరం తయారీలో నిష్ణాతులయ్యారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులమీద వీరికి ఉలాపేలేదు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం కేటాయించిన ఖర్చు కూడా దారా తగ్గిపోయింది.

చుట్టుపట్ల మార్కెట్లలో తగరం అమ్మిన డబ్బుతో గిరిజనులు నాగరికపు వస్తువులపై మోజుపడి విస్తారంగా కొంటూ చేతిగడియారాలతో, భుజం మీద వేలాడే అత్యంతాడంబర ట్రాన్సిస్టర్, వందరూపాయల బక్కట్టలు కుక్కిన జేబులతో వారు ప్రత్యక్షమవుతూ ఉంటారు.

అనంతపురం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితిని వివరించే ఒక దృశ్యం.

కలైడాస్కోప్



గవర్నమెంటు ఉద్యోగం వచ్చేవయసు దాటిపోయిందని మా అబ్బాయికి తక్కువ కట్నం అడిగాను - ఇప్పుడు ఎక్కువ ఇవ్వాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎండోమెంట్సు కమీషనర్ వారి కార్యాలయము, హైదరాబాదు.

Rc. నం. M 2/88417/82 తేది 10-2-83 లోని నోటీసు

ఏ. పి. పి. & హెచ్. ఆర్. ఐ. లోని 74(1) సెక్షన్ మరియు ఎండోమెంట్స్ రూల్సు XVII ఆఫ్ 1966 లోని నిబంధనల క్రింద నోటీసు.

ఈ క్రింద షెడ్యూలు నందు యివ్వబడిన వివరాలలో గల వివరణల ప్రకారం గల భూమిని అమ్ముటకు అనుమతి కొరకు ఎగ్జిక్యూటివు ఆఫీసర్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయము, దేవుని కడప, కడప తాలూకా & జిల్లా వారు దరఖాస్తు చేసినందున, ఈ ప్రతిపాదనకు అక్షేపణలు మరీ సలహాను వ్రాత మూలకముగా యిది ఏ. పి. గజెట్‌లో ప్రచురింపబడిన తేదీనుండి 30 రోజులలోగా ఈ కార్యాలయమునకు చేరునట్లు పంపవలసినదిగా ఆసక్తిగల వ్యక్తులకు యిందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు

(ఎ) ప్రతిపాదించిన లావాదేవీల స్వభావం: బహిరంగ వేలంద్వారా అమ్మకము.

(బి) ప్రతిపాదించిన లావాదేవీలకు సంబంధించిన ఆస్తుల సరియైన వివరణ సర్వే నెంబర్లు, విస్తీర్ణమునకు సంబంధించిన సమాచారంలో సహా. ఒకవేళ ఆస్తులు మునిసిపాలిటీ సరిహద్దులలో ఉంటే వార్డు నెంబరు మరియు డోరు నెంబరు కూడా తెలుప వలెను.

ఆస్తులావస్థ గ్రామం పేరు, పట్టణం, తాలూకా & జిల్లా.	ఆర్. ఎస్. నెంబరు	విస్తీర్ణం ఎక్. సెం.	సరిహద్దులు:
1) పన్న చాక్ (గ్రా) కడప జిల్లా.	277/1 బి	0-19 మెట్ట	తూర్పు: దేవాలయం భూమి, పశ్చిమం: నాగు. దక్షిణం: దామం చెర సుబ్బయ్య, ఉత్తరం: గొల్ల పాన్నయ్య.
	294/2	0-39 మెట్ట	తూర్పు: ఎప్పరావు, వెంకటస్వామి, నోవ టమ్మ, దామన్చెర్ల సుబ్బయ్య, పశ్చిమం: రామచెర్ల సుబ్బయ్య, దక్షిణం: కొప్పాలు గోవన్న, ఉత్తరం: సిద్దావటం వెంకటమ్మ.
	319	0-10 మెట్ట	తూర్పు: దామన్చెర్ల సుబ్బయ్య, పశ్చిమం: కె. సి. కెనాల్, దక్షిణం: ఎప్పరాల బాబయ్య, ఉత్తరం: ఎప్పరాల పేరయ్య.
		0-68	
2) ఉక్కాయపల్లి (గ్రా) కడప తాలూకా & జిల్లా.	597/1	1-21 మెట్ట	తూర్పు: పి. శ్రీనివాసమూర్తి, పశ్చిమం: శిరమ్ సెట్టి సెద్దమ్మ, దక్షిణం: రోడ్, ఉత్తరం: ఎస్ హుస్సేన్ సాహెబ్.
	391	0-86 మెట్ట	తూర్పు: దేవాలయం భూమి, పశ్చిమం: కాదంబి నరసింహాచార్యులు, దక్షిణం: జి. చెన్నాజి, ఉత్తరం: దేవాలయభూమి.
	392/2	0-50 మెట్ట	తూర్పు: బి. కృష్ణారావు, పశ్చిమం: జి. గురయ్య, కె. నరసింహారెడ్డి, దక్షిణం: జి చెన్నాబ్బి ఉత్తరం: దేవాలయం భూమి.
		2-57	
	326/1	0-13 హుగాణి	తూర్పు: — . పశ్చిమం —, దక్షిణం: పూరనంబరు, ఉత్తరం: —
3) కడప టవున్, కడప తాలూకా & జిల్లా.	198	0-37 మెట్ట	తూర్పు: యెండిరెడ్డి రామచెర్లి, పశ్చిమం: పిడుగు గంగాధరం, దక్షిణం: కె. సుబ్బారెడ్డి & వై. రామచెర్లి. ఉత్తరం: కె. సి. కెనాల్.
	354	0-43 మెట్ట	తూర్పు: పాండిగ పిచ్చయ్య & వి. నారాయిన. పశ్చిమం: పాండిగ పిచ్చయ్య. దక్షిణం: పుట్టా సుబ్బయ్య & పాండ్రిగ పిచ్చయ్య ఉత్తరం: ఎస్. చిన్న కామ సాహెబ్.
4) పాత కడప (గ్రా) కడప తాలూకా & జిల్లా	268	0-20 మెట్ట	తూర్పు: పాపుండ్లి చిన్న పీరారెడ్డి. పశ్చిమం: ఎస్. బాయదుంబి, దక్షిణం: వాగు, ఉత్తరం: రోడ్.
	333	0-35 మెట్ట	తూర్పు: టి. వెంకటరెడ్డి. పశ్చిమం: మోపూరు శంకర్ రెడ్డి, దక్షిణం: మోపూరం శంకర్ రెడ్డి, డి. లింగమ్మ, ఉత్తరం: టి. సూరా రెడ్డి.
	364/1	0-40 మెట్ట	తూర్పు: రోడ్, పశ్చిమం: టి. వెంకటమ్మ, దేవాలయం భూమి, దక్షిణం: చంపూరి గురవయ్య, ఉత్తరం: టి. వెంకటరెడ్డి & కె. రాజగోపాలరెడ్డి.
	1040/2	0-17 మెట్ట	తూర్పు: కాల్వ. పశ్చిమం: పి. వరసింహులు, దక్షిణం: పెద్దపల్లి నరసింహులు, ఉత్తరం: జె. ఏ. బాబన్న.
	1105	0-36 మెట్ట	తూర్పు: కె. సత్యభామమ్మ, పశ్చిమం: ఎస్. వెంకట వర్రమ్మ. దక్షిణం: కే. సత్యభామమ్మ & కాలవ, ఉత్తరం: ఎస్. వెంకట నరసమ్మ.
	1109	0-14 మెట్ట	తూర్పు: కె. సత్యభామమ్మ, పశ్చిమం: కాల్వ. దక్షిణం: లలితమ్మ, ఉత్తరం: కాల్వ.
	1127/2	0-46 మెట్ట	తూర్పు: కాల్వ, పశ్చిమ: కాల్వ, దక్షిణం: వై. వీరారెడ్డి, ఉత్తరం: కాల్వ.
	330	0-28 మెట్ట	తూర్పు: కాల్వ, పశ్చిమం: దేవాలయం భూమి, దక్షిణం: కాల్వ, ఉత్తరం: మోపూరు శంకరరెడ్డి.
	362/2	0-95 మెట్ట	తూర్పు: కాల్వ, పశ్చిమం: ఖాదర్ మొహిదీన్ భాషా, దక్షిణం: కనపర్తి రాజగోపాల్, ఉత్తరం: దేవాలయంభూమి, టి. సుధాకర రెడ్డి, కె. లింగారెడ్డి.
	1196	0-66 మెట్ట	తూర్పు: మోపూరు శీతావర్తి రెడ్డి, పశ్చిమం: జి. సుబ్బారాయుడు, దక్షిణం: కాల్వ, ఉత్తరం: వై. సుబ్రమణ్యం, కె. లక్ష్మమ్మ, పి. కృష్ణయ్య, కె. నరసింహులు.
		3-97	
5) పెంబంపల్లి, కడప తాలూకా & జిల్లా.	308	2-06 మెట్ట	తూర్పు: వెన్నులోడ్, పశ్చిమం: పి. వెంకట సుబ్బయ్య, దక్షిణం: హరిజనవాడ, ఉత్తరం: దేవాలయంభూమి.
	309	0-91 మెట్ట	తూర్పు: వెన్నులోడ్, పశ్చిమం: టి. వెంకట సుబ్బయ్య, దక్షిణం: దేవాలయంభూమి, ఉత్తరం: హరిజనవాడ.
6) ఓబులంపల్లి, గుర్రంపాడు (గ్రా) కడప తాలూకా & జిల్లా.	176/1	0-47	తూర్పు: చెల్లపుల్లారెడ్డి, పశ్చిమం: కొమ్ము వెంకటయ్య, పశ్చిమం: చెల్లవాగ సుబ్బారాయుడు, ఉత్తరం: దావనం వెంకటస్వామి.
	175/5	0-02	తూర్పు: సోమనంజీవు, పశ్చిమం: జె. పుల్లయ్య, దక్షిణం: ధావనం వెంకటస్వామి & కొమ్ము వెంకటయ్య, ఉత్తరం: ధవనం వెంకటస్వామి & కొమ్ము వెంకటయ్య.
		0-49	

(సి) ప్రతిపాదించిన ఈ లావాదేవీలకు సంబంధించిన అస్తులపైన లాండ్ రెవెన్యూ, పన్ను, క్విట్ రెంట్, గ్రౌండ్ రెంటు, ఆస్తి పన్ను వగైరాల ద్వారా అంచనా వేసిన రెవెన్యూ: రూ. 702-29.

(డి) ఈ వ్యవహారమునకు సంబంధించిన అస్తులపైన ఏవైనా ఇబ్బందులున్నాయా ?

(ఇ) అంచనా వేయబడిన ధర:— రూ. 80,000 లకు పైబడి.
(కమీషనర్ వారి ఉత్తర్వులో)

[సం] పి. ఆనందరావు ముదలియార్
జాయింట్ కమీషనర్ (ఎపి)

DIPR No. 759/C2/Advt-II/83

పరిగి రోడ్డులో బస్సు షెల్టర్ అవశ్యకత

హిందూపురం, మే 9:

హిందూపురం పెద్ద బస్టాండు తరువాత చెప్పుకోదగ్గ మరో బస్టాండు పరిగి రోడ్డులో వుంది. ఇక్కడ బళారి దుర్గం, రాయదుర్గం, మడకశిర, మధుగిరి మొదలగు ప్రాంతాలకు వెళ్ళే బస్సులు దాదాపు 30 వరకు నిలబడుతాయి. కాని యిక్కడ బస్సు షెల్టర్ లేదు. ప్రయాణీకులు కాఫీ హోటల్లోను, అంగడి పట్టున చిన్న చిన్న పిల్లలతో చాల యిబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఆర్. టి. సి. బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు ఎక్కువ నిలబడుతాయి. ఇక్కడి తక్షణం ఒక బస్సు షెల్టరు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఇది విన్నిందదానికి ప్రభుత్వం ముందుకు వస్తుందో. స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వస్తాయో. ప్రయాణీకుల యజమానులు ధైర్యం చేస్తారో వేచి చూడవలెనే గాని, ప్రాయసలవి గాదు,

మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

హైదరాబాదు వద్ద ఆర్ అండ్ డి ఎస్టాబ్లిష్‌మెంటునకు నివాస వసతి కోసం కొంత ఫర్నిషర్ ఏర్పాటు చేయుటకు గాను తేది 14-5-83 నాడు గారిసన్ ఇంజనీర్ (ఎస్టేట్స్), (INDEX) ఆర్ అండ్ డి, కంచన్‌బాగ్, చాంద్రాయణగుట్ట, హైదరాబాదు వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. వనియొక్క అంచనా ఖరీదు రూ. 1.50 లక్షలు. ఎం ఇ ఎస్ జాబితాలో లేని కాంట్రాక్టర్లు తాము యితర డిపార్ట్‌మెంటుల జాబితాలో వున్నట్లు ఉత్తరం నకలు, ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్లు, ఆర్థిక వనరులు, గత రెండేండ్ల కాలంలో తమచే నిర్వహించబడిన పనుల వివరాలను, ఏ అధికారి పర్యవేక్షణలో నిర్వహించినదీ తెలుపునూ దరఖాస్తులతో దాఖలు పర్చ వలసి వున్నది. ఈ పనికి టెండరుతో పాటుగా మిలిటరీ ఇంజనీర్ సర్వీసుల వద్ద స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్ లేని కాంట్రాక్టర్లు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రు. 5000.

davp 683(135)/83

అనంతపురంలో ఇటీవల జరిగిన "మేరీస్" ఇంగ్లీషు తెలుగు మీడియం పాఠశాల వార్షికోత్సవంలో శ్రీమతి పి. ఇందిగాదేవి | ఎస్ పి. ఎ, శ్రీ పి. వెంకయ్య సతీమణి పాఠశాల విద్యార్థి జి. డి నందకుమారికు బహుమతి ఇస్తున్న దృశ్యం. వెనక నిలబడినవారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఉషా శాంతికుమారి.

మున్సిపాలిటీల ఆర్థిక వనరులు పెంచేందుకు ఏకసభ్య సంఘం

కడపట్ల, మే 9:

పురపాలక సంఘాల అధ్యక్షుల అధికారాలు పెంచేందుకు, మునిసిపాలిటీల ఆర్థిక వనరులు ఎక్కువయ్యేందుకు సూచనలు చేయడానికి ఏకసభ్య సంఘం ఒక దానిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర పురపాలక చైర్మన్ల ఛేంబరీ విజ్ఞప్తి చేసింది.

ఈ ఛేంబర్ కార్యవర్గం ఆదివారం ఇక్కడ సమావేశమై 1982-83 కు సంబంధించి మునిసిపాలిటీల కిచ్చే గ్రాంట్లను తక్షణమే విడుదల చేయాలని కూడా కోరింది. సకాలంలో గ్రాంట్లు విడుదలకాని పక్షంలో మునిసిపాలిటీలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనవలసి వస్తుందని, అది అభివృద్ధి పనులు కుంటువడతాయని తాము ఆమోదించిన తీర్మానంలో వివరించింది.

మునిసిపల్ ఉద్యోగుల జీతాల క్రిందే మునిసిపల్ ఆదాయంలో 30 నుంచి 40 శాతం దాకా ఖర్చు అవుతోందని, చాలా మునిసిపాలిటీలు ఈ భారాన్ని భరించలేకుండా ఉన్నాయని, కనుక మునిసిపల్ సిబ్బంది వేతనాలు ప్రభుత్వ వేతనాలు ఎరిగి జీతాలని కూడా కార్యవర్గం కోరింది.

వెనుకబడిన కులాల అభ్యర్థులకు ఆర్థిక సహాయం

హైదరాబాద్, మే 9:

షెడ్యూలు కులాల, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు 82.68 ఆర్థిక సంవత్సరానికి అందించే ఆర్థిక సహాయానికి అర్హులయిన అభ్యర్థుల జాబితా ప్రభుత్వం అడుగుకొంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో ఫైనల్ పరీక్షలు పూర్తి కాగానే 83-84 కి కూడా అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందజేసే నోటిఫికేషన్ ప్రభుత్వం త్వరలో జారీచేస్తుంది.

సంగారెడ్డి తాలూకా గ్రామాలలో నీటి ఎద్దడి

సంగారెడ్డి, మే 9:

మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకా ఉత్తరపల్లి, గుంతపల్లి, మునుదేవునిపల్లి, కోనాపూర్, గొల్లపల్లి గ్రామాలలో త్రాగడానికి నీరులేక ప్రజలు వాపు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా వెనుకబడిన తరగతుల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సర్వింలు తెలియ జేశారు.

బావులలో నీరు ఎండి పోవడంతో ప్రజలకు, పశువులకు కూడా నీరు లేక అల్లాడి పోతున్నారని, పదకొండవ వేట తాలూకాలోని మల్లెపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో బోరింగ్ పంపులు కూడా చెడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు.

ప్రభుత్వం తక్షణం ఈ రెండు తాలూకాల వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

(హి,స)

అనంతపురం కౌన్సిల్‌లో గలభా

అనంతపురం, మే 9:

పురపాలక సంఘ సమావేశం చెయిర్మన్ శ్రీ ఎ. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. 46 తీర్మానాలు ఆమోదించారు. కుక్కలనసట్టడంపనికి రు. 3 వేలు కేటాయింపు తీర్మానంపై ఒక సభ్యుడు వివిధకుక్కలు ఎన్ని పున్నాయో ముందుగా లెక్కచెప్పాలని కోరారు.

దానితో గొడవ సాగింది. సభను వాయిదా వేసేందుకు చెయిర్మన్ విరక్తిచెందారు. గలభా ఎక్కువైన పందున చెయిర్మన్ రు. 3 వేలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

ప్రజారోగ్యపనులకు 60 రోజుపని బందు కొనుగోలుకుగాను రు. 50 వేలు మంజూరు తీర్మానంపై కూడా గొడవ రేగింది. సభ్యులు బిగ్గరగా అరవడం, బల్లపై గుద్దడం జరిగింది. రామదండ ప్రదర్శనలో వీధి దీపాలపై కూడా వివాదం సాగింది.

(కం)

కుట్టుమిషన్ల గుట్టేమిటి?

ఆలూరు, మే 9:

ఆలూరువట్టణంలోని హరిజనవాడలో గత నెల 16వ తేదీన శ్రీ కిరణ్ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ ఇంత వరకు అధికారులు కుట్టుమిషన్లు ఏర్పాటు చేయలేక పోయారని మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ మహాల్ ఈరన్న ఆరోపించారు. ఇందుకు సంబంధించి దాదాపు 80మంది హరిజన మహిళలను కూడా అధికారులు ఎంపిక చేశారని, నేడో, రేపో కుట్టు మిషన్లు కేంద్రంలో ఏర్పాటు చేస్తారన్న ఆశతో హరిజన మహిళలు కూలీలకు వెళ్ళకుండా ఇన్నాళ్ళు కూర్చున్నారని, కుట్టుపని నేర్చుకొనే అభ్యర్థులకు నెలకు పంద రూపాయలు ఉపకార వేతనాన్ని చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడం, అటు కేంద్రంలో కుట్టుమిషన్లు లేక, ఇటు ఎంపికైన మహిళలు కూలీలకు వెళ్ళనివ్వకుండా పస్తులు పడేలా ఉండడం హరిజనులకు కల్పిస్తున్న ఉపాధి ఇదేనా అని శ్రీ ఈరన్న విమర్శించారు. కుట్టు మిషన్లు ఏర్పాటు చేశామాలేదా అన్న సంగతి కూడా అధికారులు తెలుసుకోలేక కేంద్రాన్ని ప్రారంభించడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన అన్నారు. కుట్టుమిషన్లు వెంటనే ఏర్పాటు చేసి మహిళాశిక్షణార్థులకు ఉపాధి కల్పించాలని ఆయన అధికారులను కోరారు.

ఎత్తిపోత పథకం

ఆలూరు తాలూకా గూళ్యం గ్రామానికి దగ్గరలో ప్రవహించే తుంగభద్రకి ఉపనది అయిన హగరినదికి సమీపంలో ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని తాలూకా తెలుగుదేశం కమిటీ అధ్యక్షులు శ్రీ బసలింగప్ప ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

హగరిబెళగలు గ్రామానికి దగ్గరలో ప్రవహించే ఆలూరు బ్రాంచ్ ఎగువ కుడి కాల్వపీటిని ఆరూరు మీదుగా మళ్లించి ఆలూరు చెరువులో నీటిని నిండుగా చేస్తే ప్రస్తుతం ఇప్పుడున్న 70 ఎకరాల భూములకుగాక అదనంగా మరో 3 వందల ఎకరాల భూములకు నీటి పారుదల సౌకర్యం కలుగుతుందని, అదనంగా పిల్ల కాలువలను నిర్మిస్తే దాదాపు 15 గ్రామాలకు చెందిన మరో వేల ఎకరాల సారవంతమైనభూములకు నీటి పారుదల ఉపయోగ పడుతుందని, వీటి నిర్మాణాలను వెంటనే చేపడితే వ్యవసాయ కూలీలకు ఏడాదిపొడవున ఉపాధి పొందే అవకాశం ఉన్నదని బసలింగప్ప ప్రభుత్వానికి సూచించారు.

రాయచోటిలో ఇంజనీరుకు వీడ్కోలు

రాయచోటి, మే 9:

వందాయతిరాజ్ అడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ జి. శ్రీనాములు పెళ్ళి తర్వాత జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కడప జిల్లా పంచాయతిరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. రామ క్రిష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీనాములు పెళ్ళిగారి, సేవాతత్పరతను కార్యదీక్ష, పట్టుదల మొదలగు అంశములపై అడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ పి. శంకరప్ప, హెడ్ క్లార్కు శ్రీ కె. ప్రకాశరావు, వర్క్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. క్రిష్ణ మూర్తి ప్రసంగించారు. శ్రీనాములు పెళ్ళి సభకు తగు రీతిని సమాధాన మిచ్చారు.

మొదటి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. సాంబశివరావు స్వాగతం పలికారు. అడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ పి. శంకరప్ప వందన సమర్పణ గావించారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

ఏజెంట్లు కావలెను

1984 సం. రపు బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. 50% కమీషన్. 500 కొత్త డిజైన్లు. ఆకర్షణీయమైనవి. వివరాలు ఉచితం.
Sri Ambaji Fine Arts,
Post Box No, 78, Sivakasi.

హిందూపురం పురపాలక సంఘము

Rc. No. 3706/83 F1 Dt. 19-4-83

టెండరు నోటీసు

1983 - 84 వ సంవత్సరమునకు హిందూపురం మునిసిపాలిటీకి ఈ క్రింద నిర్దేశించిన పరికరములు, వగైరాలు, సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచే గాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని 30-5-83 (సోమవారము) సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించబడును. సదరు సీలు టెండర్లు అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండరు బాక్సు తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.50 లు మరియు ధరావత్తు మునిసిపల్ ట్రెజరీలో 28-5-83 సాయంత్రము 5 గంటలలోపల చెల్లించవలయును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వివరములు	ధరావతు
1) శుద్ధమయిన కొబ్బరి నూనె సప్లయి చేయుటకు.	రూ. 200/—
2) 501 (లేక) నిరాశా అర్క సబ్బులు.	రూ. 200/—
3) శానిటరీ పరికరములు మరియు నైట్ సాయిల్ డ్రమ్ములు మరియు వగైరాలకు.	రూ. 500/—
4) ట్రాక్టరుకు, లారీలకు కావలసిన టైర్లు, ట్యూబులకు.	రూ. 200/—
5) పినాయిల్ సప్లయి చేయుటకు.	రూ. 150/—
6) ఆర్. సి. సి. డ్రమ్ము బిళ్ళ సప్లయి చేయుటకు.	రూ. 200/—

[సం] పి. వెంకటేశ్వరరావు
కమీషనరు I/C,
హిందూపురం పురపాలక సంఘం.

వెనుకబడిన కులాల అభ్యర్థులకు ఆర్థిక సహాయం

(పేజీ 1 తరువాత)

క్రమ సంఖ్య	పరిధుల వివరణ	అంచనా మొత్తం	ధరావత్తు సొమ్ము డిపాజిట్
1)	చెయిన్ లింక్ ఫెన్సింగు పరిధుల చేయుట మరియు బిగించుట వగైరా.	రూ. 10,00,000	రూ. 25,000
2)	చెట్ల గార్డులను తయారు చేయుటమరియు పరిధుల చేయుట.	4,00,000	10,000
3)	మట్టి కుండలు పరిధుల చేయుట.	1,44,000	3,600
4)	ఎర్ర మట్టిని పరిధుల చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. I)	2,10,000	5,250
5)	ఎర్ర మట్టిని పరిధుల చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. II)	4,28,000	10,700
6)	ఎర్రమట్టిని పరిధుల చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. III)	1,96,000	4,900

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(హార్టికల్చర్ సెక్షన్)

కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగు, ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాద్.

టెండరు నోటీసు

నెం. 938/CH/MCH/83 తేది 3—5—1983

విషయం:—ఎం. సి. హెచ్.—హార్టికల్చర్ సెక్షన్—గార్డెన్ సామగ్రి సరఫరా. 1983—84 కొరకు టెండర్లు పిలుపు గురించి.

ఈ దిగువ తెలిపిన గార్డెన్ సామగ్రి, పనిముట్లు మరియు ఎక్విప్‌మెంట్స్ వగైరాలు సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లు తేది 13—6—1983 నాడు మ. 3 గంటల వరకు లేదా అంతకు ముందుగా చీఫ్ హార్టికల్చరిస్ట్ వారి కార్యాలయం, కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్, ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాదు వద్ద అందుకోబడును. టెండర్లు అదేరోజున సా. 4 గంటలకు హాజరైన టెండరుదార్లు లేదా వారి ప్రతి నిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	సరఫరాల వివరణ	అంచనా మొత్తం	ధరావత్తు సొమ్ము డిపాజిట్
1)	చెయిన్ లింక్ ఫెన్సింగు సరఫరా చేయుట మరియు బిగించుట వగైరా.	రూ. 10,00,000	రూ. 25,000
2)	చెట్ల గార్డులను తయారు చేయుటమరియు సరఫరా చేయుట.	4,00,000	10,000
3)	మట్టి కుండలు సరఫరా చేయుట.	1,44,000	3,600
4)	ఎర్ర మట్టిని సరఫరా చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. I)	2,10,000	5,250
5)	ఎర్ర మట్టిని సరఫరా చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. II)	4,28,000	10,700
6)	ఎర్రమట్టిని సరఫరా చేయుట. (హార్టికల్చర్ డివిజన్ నెం. III)	1,96,000	4,900

నియమ నిబంధనలు:

1) ప్రతి అయిటమునకు టెండరు డాక్యుమెంట్లలో వివరముగా తెలిపిన విధముగా వివరణలు, స్పెసిఫికేషన్లు, హార్టికల్చరల్ స్టాండర్డ్సులు వగైరాలకు సరిపడు పట్టు సామగ్రి మరియు సరుకుల సరఫరాలు ఉండవలెను.

2) హార్టికల్చర్ పనులలో అనుభవము గల ఆఫరుదార్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

3) అన్ని టెండర్లతో పాటుగా ప్రతి అయిటమునకు ధరావత్తు సొమ్ము క్రింద ఎం. సి. హెచ్. ఖజానా చలానాను జతపరచి పంపవలెను. ధరావత్తు సొమ్ము చలానా లేని టెండర్లు వెంటనే తిరస్కరించబడును. ప్రతి అయిటమునకు విడివిడిగా టెండర్లు దాఖలు పరచ వలెను. ప్రతి టెండరు కవరుమీద పని పేరు మరియు అయిటం సంఖ్య స్పష్టంగా వుండవలెను.

4) టెండర్లతో పాటుగా ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ ఒరిజినల్‌ను మరియు ఫోటోస్టాట్ కాపీను కూడా పంపవలెను. (ఒరిజినల్‌ను తిరిగి యివ్వబడును) లేనిచో టెండర్లు తిరస్కరించ బడును.

5) మునిసిపల్ ఖజానాలో ప్రతి పనికి రూ. 5-50 లను చెల్లించి టెండరుడాక్యుమెంట్లను తేది 23—5—1983 నుండి 10—6—1983 వాటి వరకు పొందవచ్చును.

6) ఇతర వివరాలను చీఫ్ హార్టికల్చరిస్ట్ నుండి లేదా ఆఫీసు మేనేజరు నుండి ఏ పని రోజున నైనా ఆఫీసు పని వేళలో పొందవచ్చును.

7) ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసర్ వారు అధికారం కల్గియున్నారు.

స్పెషల్ ఆఫీసరు, ఎం. సి. హెచ్.

హిందూపురం పురపాలక సంఘము

Rc. No. 3706/83 F1 Dt. 19-4-83

టెండరు నోటీసు

1983 - 84 వ సంవత్సరమునకు హిందూపురం మునిసిపాలిటీకి ఈ క్రింద నిర్దేశించిన పరికరములు, వగైరాలు, సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచే గాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని 30-5-83 (సోమవారము) సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించబడును. సదరు సీలు టెండర్లు అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండరు బాక్సు తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10.50 లు మరియు ధరావత్తు మునిసిపల్ ట్రెజరీలో 28-5-83 సాయంత్రము 5 గంటలలోపల చెల్లించవలయును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వివరములు	ధరావతు
1) శుద్ధమయిన కొబ్బరి నూనె సప్లయి చేయుటకు.	రూ. 200/—
2) 501 (లేక) నిరాశా అర్క సబ్బులు.	రూ. 200/—
3) శానిటరీ పరికరములు మరియు నైట్ సాయిల్ డ్రమ్ములు మరియు వగైరాలకు.	రూ. 500/—
4) ట్రాక్టరుకు, లారీలకు కావలసిన టైర్లు, ట్యూబులకు.	రూ. 200/—
5) పినాయిల్ సప్లయి చేయుటకు.	రూ. 150/—
6) ఆర్. సి. సి. డ్రమ్ము బిళ్ళ సప్లయి చేయుటకు.	రూ. 200/—

[సం] పి. వెంకటేశ్వరరావు
కమీషనరు I/C,
హిందూపురం పురపాలక సంఘం.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

రామగుండం డివిజన్ - 1.

నోటీసు

కుమారి ముద్దు రజని,
జూనియర్ వర్కు,
వీరియా హాస్పిటల్, గోదావరి ఖని.

నీవు తేది 13—2—1983 నుండి వరుసగా నీ విధమైన పెలవుగాని లేక అనుమతి గాని లేక సంతృప్తికరమైన కారణము గాని లేకుండా పనికి హాజరు కానందున నిన్ను పని నుండి ఎందుకు తొలగించ కూడదో సంజాయిషీ ఇవ్వ వలసిందిగా ఒక నోటీసును నీ యింటి చిరునామాకు పంపడమైనది. అట్టి కవరును పోస్టువారు బట్వాడా చేయలేక వాపసు చేసినారు.

కంపెనీ నియమ నిబంధనావళి 16(16) ప్రకారము ఒక పర్మిట్టుదారు వరుసగా (10) పది దినముల కంటె మించి అనుమతి గాని లేక సంతృప్తికరమైన కారణము గాని లేకుండా నాగాలు చేసిన యెడల, అటనిపై క్రమ శిక్షణ చర్య తీసుకోబడును.

ఇందుమూలముగా నీకు తెలియ జేయునది ఏమనగా మేము నీపైన ఉన్న నేరుపరకు పని నుండి ఎందుకు బర్తరఫ్ చేసుకూడదో లిఖిత పూర్వక సంజాయిషీని మూడు రోజులలో తెలియ బరచమనీ, నీవు సూపరింటెండెంట్, వీరియా హాస్పిటల్, గోదావరి ఖని, వారి ఆఫీసు వద్ద తేది 1—6—1983 సాయంత్రం 3-00 గంటలకు పర్సనల్ ఆఫీసర్ గారిచే జరుపబడు విచారణకు హాజరై, నిన్ను పని నుండి ఎందుకు తొలగించ కూడదో తెలుపుకొనుటకు అవకాశము కల్పించ బడినది.

నీవు ఈ అవకాశమును వినియోగించుకొనని యెడల మా వద్ద గల సాక్ష్యాధారములతో విచారణ జరిపి, తగిన క్రమ శిక్షణ చర్య గైకొనబడును.

ఇట్లు
సూపరింటెండెంటు,
వీరియా హాస్పిటల్, గోదావరి ఖని.

SCC/GDK/ADVT/23/83-84.

నేవల్ డాక్‌యార్డు అప్రెంటిస్ స్కూల్, బొంబాయి

అప్రెంటిస్ ట్రెయినింగ్

భారతదేశంలో గల రిక్రూటింగ్ కేంద్రములలో 1983 జూన్ నెలలో "డిజిగ్నేటెడ్ మరియు నాన్-డిజిగ్నేటెడ్ ట్రేడ్"లలో అప్రెంటిస్ (నావికుడు) నందు ప్రవేశమునకై 1983 సెప్టెంబరు 1 నాటికి 14 ఏండ్లకు తక్కువ గాకుండను మరియు 19 ఏండ్లకు మించకుండను (షెడ్యూల్డ్ కులం/తెగల వారి విషయంలో 5 ఏండ్ల వరకు పైచు వయోపరిమితి సడలింపబడును) వయసు గల బాలురకు పోటీ పరీక్ష నిర్వహ

ఆహారం ఒక పెద్ద సమస్యా? తిండి మానేస్తే సరి

ప్రపంచ ఆహార సమస్య, కాలిఫోర్నియాకు చెందిన విలీ బ్రూక్స్ అనే ఒక వేదాంతి. అతి విమూర్తమైన సర్వాంతర్యామి రీతిలో, విస్మృతాత్మకంగా అనదగిన పరిష్కారాన్ని కనుగొని ఈ ఉపాయాన్ని బాగా ప్రచారం చేయటం మొదలెట్టారు. ఇంతకీ ఆహార సమస్యకి ఆ విస్మృతమైన పరిష్కారం— "అన్నం తినకండి అని అంతే—

మనిషి దేహం సజీవంగా వుండటం పోషిగా సాగిపోటానికి దేహానికి తిండి అనవసరం అని బ్రూక్స్ అంటారు. ఆయన తన విమోక్ష సిద్ధాంతం ప్రచారానికి కాలిఫోర్నియాలో ఒక సంస్థను నడుపుతున్నారు.

నిజానికి ఆహారం అనదగిన సమస్తం అంటే తిండి, ఎలాగ శరీరాన్ని విషకలుషితం చేస్తుంది అని ఆయన వాదం. కేవలం స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గాలిని (ప్రాణవాయువును) పీల్చటం ద్వారా మానవ శరీరానికి కలిగే పోషణ చాలునని అని విలీ బ్రూక్స్ అభిప్రాయం. బౌద్ధ దేశపు ప్రాచీన ఋషులు దీర్ఘకాలం అన్నం లేకుండా జీవిక సాగించారో శేదో యదార్థం తెలియదు కానీ, కడచిన 18 ఏళ్ళుగా తాను ఏమీ తినలేదనీ, అయినా ఎంతో ఆరోగ్యంగానే వున్నానని, ఆయన చెప్పారు. ఆహారం, అన్నం తినటం అనేది మానివేయటం ఎట్లా అనే అంశంపై ఆయన ఇచ్చే ఉపన్యాసాలు, ప్రజలు తలసరి 100 డాలర్లు చెల్లించి వినిపించుకుంటున్నారు.

ఆధునిక పద్ధతి ప్రాణాయామాన్ని కూడా ఆయన కనిపెట్టారు. ఈ ఆధునిక పద్ధతి ప్రాణాయామానికి ఆయన "బ్రీదేరియానిజం" అని పేరు పెట్టారు.

కృష్ణానదిపై విజయవాడవద్ద కనకదుర్గమ్మ వారధికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శనివారంనాడు శంకుస్థాపనచేసిన దృశ్యం

టైపు షార్ట్‌హాండ్ పరీక్షలు ఒక్క నెల వాయిదా వెయ్యాలి

నంద్యాల, మే 9:

డిగ్రీతోపాటు టైపు షార్ట్ హాండ్ మొదలైన ఎన్ని కళల్ని నేర్చుకున్నా ఈ రోజుల్లో ఉద్యోగం గ్యారంటీ లేదు. అందుకే చదువు పూర్తయ్యే లోపునే సాధ్యమైనన్ని అర్హతలు సంపాదించుకోవాలని విద్యార్థులు తాపత్రయపడుతూవుంటారు.

కానీ రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యామండలి వారికి విషయంలో సరైన అవగాహన వున్నట్టు లేదు. చదువు సంధ్యలన్నీ పూర్తిచేసి కాళ్లు చావుకుని తీరిగా కూర్చుని వున్న వారు మాత్రమే సాంకేతిక పరీక్షలు వ్రాస్తున్నారని ఈ బోర్డు వారు నమ్ముతున్నట్లు కనిపిస్తోంది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 3 వ సంవత్సరం డిగ్రీ పరీక్షలు మే 9 నుంచి 25 వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మే 18 నుంచి జూన్ 4 వరకూ, మొదటి సంవత్సరం డిగ్రీ పరీక్షలు జూన్ 6 నుంచి 16 వరకూ జరుగుతున్నాయి. అయితే సాంకేతిక విద్యా మండలి టైపు, షార్ట్‌హాండ్, టైలరింగ్, డ్రాయింగ్, బుక్‌కీపింగ్, అకౌంటెన్సీ వగైరా పరీక్షలను మే 24 నుంచి జూన్ 13 వరకూ నిర్వహించడానికి సుముహూర్తం నిశ్చయించారు. డిగ్రీ పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఈ పరీక్షల వల్ల చదువుకి అంతరాయం వాటిల్లుతుంది. రెండూ నొల్లుకుందాం అని ప్రయత్నిస్తే రెండిట్లో తప్పే ప్రమాదం వుంది

అందువల్ల టైపు, షార్ట్‌హాండ్ మొదలైన పరీక్షలకు ఒక నెల గడువు పెంచితే బాగుంటుందని స్థానిక డిగ్రీ విద్యార్థుల సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఒక అభ్యర్థనను ముఖ్యమంత్రికి కూడా పంపినట్లు ఆ సంఘం కార్యదర్శి శ్రీ పి. మహబూబ్ భాషా విలేకరులకు చెప్పారు. (కం)

కవితాధారతో అంబేద్కర్‌విగ్రహాల చిత్రపటాల శుద్ధి

హైదరాబాద్, మే 9:

కళా ప్రపూర్ణ బోయి భీమన్న శతవార్షికోత్సవం ఉదయం ప్రకాశం సుప్రభాత సమయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఎదుట ఉంచుకొని తమ కవితా ధారతో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు.

శతి వంతమైన ఈ శుద్ధివల్ల ఒక్క ట్యాంకుబండ్‌వద్ద విగ్రహమే కాదు. లోకంలో ఎక్కడెక్కడి అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలు, ఫోటోలు, ఆయన నామధేయమూ కూడా ప్రకాశోదయ కాంక్షలేని స్వార్థపరులైన నాయకుల స్పర్శవల్ల మలినమైనవన్న తమ కవితాశక్తిరవ సంకల్పంతో ప్రక్షాళితాలై పునరుత్థానం పొందాయని, తమ ఎదుట గల, హృదయంలోగల అంబేద్కర్ మూర్తిలో అట్టి పునరుత్థానాన్ని తాము దర్శించినట్లు, తమలక్ష్యం నెరవేరినట్లు ఆయనచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

సైనికదళాలకు హర్‌చరణ్‌సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 9:

అమృత్‌సర్ దేవళంలోకి వెళ్లమని సైనికులకు, పారా మిలిటరీ బారికేడ్లకు అదేశించిన స్వర్ణదేవాలయం లోకి అడుగుపెట్టి కలుషితంచెయ్యవద్దని సైనిక దళాలకు అకాలిదళ్ నాయకుడు హర్‌చరణ్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

సిక్కులకు స్వర్ణదేవళం పవిత్రమైనదనీ, దానిలోకి పోలీసులను రానివ్వమని ఆయన పత్రికల వారికి చెప్పారు.

ఢిల్లీ నుండి 11 వ తేదీన కొన్ని వందల మంది సిక్కులు రైఫిల్స్ ఉన్న ఆయుధాలతోను, కృపాణాలతోను అమృత్‌సర్ వస్తారని, ఆ స్వర్ణ దేవళ పవిత్రతను రక్షించడానికి వారు ప్రాణాలకు తెగించారని ఆయన చెప్పారు.

సిక్కుల వ్యవహారంలో శ్రీ రాజీవ్ గాంధీ వంటి తొత్తుల ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జోక్యం చేసుకోకూడదని, ఆయనను విస్మరించకుండాడానికి అమెకు వ్యవస్థ ఉంది కాని సిక్ నాయకులను అహ్వానించడానికి అమెకు వ్యవధి లేకపోయిందని ఆయన విమర్శించారు.

వంశాల్ మోర్చాలో విదేశీ హస్తం లేదనీ, ఖలిస్తాన్‌కి అకాలీదళ్ వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.

రీగన్ విదానాలపట్ల పాశ్చాత్య దేశాల కీనుక

లండన్, మే 8: పశ్చిమ్ దేశాలతో వ్యాపారం సహా అనేక విషయాలపై వర్తించు తూరాల్ దేశాలకు, అమెరికాకు మధ్య సంబంధాలు దెబ్బతిన్న పూర్వరంగంలో పాశ్చాత్య దేశాల అధినాయకులు ఈ నెల చివరి భాగంలో సమావేశం జరుపుతున్నారు.

అమెరికాలోని నిలియమ్స్‌బర్గ్ లో ఈ అధినాయక సమావేశం జరుగుతోంది.

ఈ సమావేశంలో సైబీరియన్ పైప్ లైన్ విషయం సమస్యకు సంబంధించి పశ్చిమ్ దేశాలతో వాణిజ్యం సమస్యకు అత్యధిక ప్రాధాన్యం వుంటుందని ఈ సమస్యలు పరిష్కారం కాకపోవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పశ్చిమ్ దేశాలతో వాణిజ్యం సురింపు అమెరికా అధ్యక్షులు పాశ్చాత్య దేశాల పైన దృష్టిసారిస్తున్నారు. రీగన్ విధానాలు తమ ఆంతరంగిక వ్యవహారాలలో అనవసరంగా జోక్యం చేసుకొన్నట్లుగా వున్నదని పాశ్చాత్య దేశాల వారు గట్టిగా భావిస్తున్నారు.

అమెరికా ఎగుమతుల చట్టాన్ని సవరించుకుంటుదేశాలవారికి అభ్యంతరకలిగించింది.

అమెరికాలోని బంగారు నిల్వలకు కూడా అమెరికన్ చట్టాలను వర్తింపచేయడాన్ని బంగారు నిల్వలు కలిగిన దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

ఇరాన్‌పై ఆంక్షలు విధించడం, ఇరాక్‌కు సహాయపడటం, ఇరాక్ పైపులైన్ నిర్మాణం, ఇరాక్ పై ఆంక్షలు తొలగించడం, ఇరాక్ పై ఆంక్షలు తొలగించడం, ఇరాక్ పై ఆంక్షలు తొలగించడ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. చైత్ర బ. త్రయోదశి మంగళవారం

1983 వ సం. మే 10, మంగళవారం, బ. త్రయోదశి రా. 3.18, రేవతి రా. 11.36, వర్జ్యం : ప. 11 21 మొదలు 12.59 వరకు.

1983వ సం. మే 11, బుధవారం బ. చతుర్దశి రా. 2.22, అశ్విని : రా. 11.28, వర్జ్యం : సా. 7.29 మొదలు 9.05 వరకు.

ఒడలేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నౌదులకు నవి సేయకునికి పరాయణము పరమ దుర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. చైత్ర బ. త్రయోదశి మంగళవారం

దుర్భిక్ష పరిస్థితి

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితిని కేంద్ర పరిశీలక బృందం పరిశీలించుకొని ఢిల్లీ వెళ్లింది. ఈ బృందం తన నివేదికను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ప్రజాళికా సంఘం సలహాదారు శ్రీ ఎం.ఎస్. చౌదరి నాయకత్వంలోని ఈ బృందం శుక్రవారంనాడు హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో చర్చలు జరిపింది. వీరు మూడురోజుల పాటు తొమ్మిది - చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, నల్గొండ, మహబూబ్‌నగర్ - జిల్లాలలో పర్యటించారు. అనావృష్టి సహాయ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం ఇదివరలో విడుదల చేసిన రు 68 కోట్లు మాత్రమే కాక, మార్చి నెలాఖరుకు రాష్ట్ర ప్రభుత్వం రు 13 కోట్లు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సహాయ చర్యలకు రు 165 కోట్లు కేంద్ర సహాయాన్ని ఆయన కోరుతూ, కేంద్రం ఉదారంగా వ్యవహరించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

మనకు ప్రకృతి వైపరీత్యాలు కొత్తకాదు కాని ఈ మధ్య అవి ప్రభావం హెచ్చుగా ఉంటోంది. అందుచేత ప్రజలు మరిన్ని ఇబ్బందులకు గురిఅవుతున్నారు. మనది ముఖ్యంగా వ్యవసాయక రాష్ట్రం కావటం వల్ల, అనావృష్టి ఫలితం అధికంగా ఉండడం సహజం. కోస్తా ప్రాంతంలోని కృష్ణా, గోదావరిడెల్టాల మాదిరిగా రాయలసీమ, తెలంగాణాలలో డెల్టా ప్రాంతాలు లేకపోవడంవల్ల ఈ రెండు ప్రాంతాలలోను అనావృష్టి వల్ల విపరీత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిజం చెప్పాలంటే కోస్తా ప్రాంతంలోని మెట్ట తాలూకాలలో కూడా యిదే పరిస్థితి ఉంటోంది. అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనడానికి మనం సరయిన ఏర్పాట్లు చేసుకొనక పోవడం చేత, వేలాది గ్రామాలలోని ప్రజలు మంచినీటికి నయితం గోచుకోలేని స్థితిలో ఉన్నారు. ఇక్కడ వస్తున్న చిక్కు ఏమంటే అనావృష్టి ఏర్పడితే, ఏవో కొన్ని సహాయ చర్యలకుపూనుకోవడం, కేంద్ర సహాయాన్ని కోరడంతో తృప్తిపడుతున్నాం. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి ఆలోచనలు చేయడం లేదు. అనావృష్టి అంటూ పెట్టిన అరుపులను, రెండు చుక్కలు పడితే మరచిపోతున్నాం. ఈ పద్ధతిని విడనాడి, సమగ్రమయిన పథకాలను రూపొందించుకొని, అమలుపరచడం ఎంతయినా అవసరం. ఈ సందర్భంగా మనం ఒక ముఖ్యమయిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. నదులకు ఆనకట్టలుకట్టి కొన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తున్నట్లే, వర్షాధార భూములలో కూడా శాశ్వతంగా పంటలువండే ఏర్పాటు చేయడం ప్రభుత్వ ధర్మం. ఇందుకు భూగర్భ జలాలను సరిగా వినియోగించుకోవాలి. ఇంతవరకు ఈ విషయంలో చెప్పుకోదగిన కృషి జరగలేదు. మన రాష్ట్రంలో సాగుకు లాయకు అయిన భూమిలో 24 శాతం మాత్రమే సాగులో ఉంది. రైతులతో నిమిత్తం లేకుండా ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లే, మెట్ట తాలూకాలలో భూగర్భజలాలను ప్రభుత్వమే వినియోగంలోకి తేవాలి. ఇంతవరకు యీ ప్రాంతాల రైతులకు కొన్ని రాయితీలు మాత్రమే ఇస్తున్నారు. గొట్టపు బావుల త్రవ్వకం గాని, విద్యుచ్ఛక్తి వాడకంవంటిపనులకు రైతులు హెచ్చుమొత్తాలను భరించవలసి వస్తోంది. ఈ ఖర్చులు పన్నెండారు రైతులు భరించలేనివిగా కూడా ఉంటున్నాయి. అనావృష్టి ప్రాంతాలలో కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయవలసి ఉంది. కొన్ని ప్రధాన పరిశ్రమలను యిలాంటి ప్రాంతాలలోనే నెలకొల్పాలి కూడా. డెల్టా ప్రాంతాలలోని రైతులు హాయిగా తమకాలాన్ని వెళ్లబుచ్చుతూంటే, తాము దినదిన గండంగా తమ జీవితాలను గడపవలసి వస్తోందని మెట్ట ప్రాంతాలలోని రైతులు భావిస్తున్నారు. ఈ అభిప్రాయాన్ని బలపడనీయడం రాష్ట్రానికి మంచిదికాదు. అందుచేత ప్రభుత్వం విస్తృతమయిన, సమగ్రమయిన పథకాలను అమలుచేయడం ప్రారంభించాలి. ఈ విషయంలో తెలుగుగంగ పథకం ప్రశంసనీయం. అయితే దీనిపైనా విభేదాలు రావడం దురదృష్టకరం ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి, అన్ని విషయాలను చర్చించడం మంచిది. మరో విషయం. ప్రకృతి వైపరీత్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే ఎదుర్కొనలేదు. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహాయం ఎంతయినా అవసరం. మనదేశంలో పెక్కు రాష్ట్రాలలో యిలాంటి పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఆవృత్త నిధిని ఏర్పాటుచేసి, అనావృష్టి, తుఫాను, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించడం మంచిది.

ఆధునిక ఆంధ్ర భాషలో వర్ణమాల

మానవుడు సంఘజీవి. సంఘములో మానవుడు తనయొక్క భావాలను వ్యక్తీకరించటానికి భాషను ఉపయోగిస్తాడు. ఇతర జంతుజాలం నుంచి మానవుని వేరు చేయటానికి ఈ భాష మూలసాధనం. మానవునకు విశ్వంలో ఇంత ఉన్నత స్థానాన్ని ఇచ్చిన ఈ భాష సుమారు 8 వేల భాగాలుగా విస్తరింపబడి లోకమున వ్యవహరింపబడుతుంది. ఈ భాషలను భాషా శాస్త్రవేత్తలు నాగరిక భాషలని, అనాగరిక భాషలనీ రెండు వర్గాలుగా విభజించారు. లిపి, సాహిత్య చరిత్రగలవాటిని నాగరిక భాషలని, కేవలము లిపి లేకుండా వాడుకలో మాత్రమే ఉన్నవాటిని అనాగరిక భాషలని అన్నారు. ప్రపంచములో నున్న భాషలను అధ్యయనం చేయటానికి వాటిని కొన్ని కుటుంబాలుగా విభజించిరి. లిపి, సాహిత్య చరిత్రగల ఆంధ్ర భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందినదిగా భాషా శాస్త్రవేత్తలు నిర్ణయించారు.

ఆంధ్ర భాషా వర్ణమాలను పరిశీలించినచో తొలుత "ఆంధ్ర శబ్ద చింతామణి" అన్న వ్యాకరణం సంస్కృతములో రచించబడింది. దాని ననుసరించి పరవస్తు చిన్నయ సూరి ఆంధ్ర భాషలో బాల వ్యాకరణం రచించారు. చిన్నయ సూరి సంస్కృతానికి వర్ణములేబది అని, ప్రాకృతానికి వర్ణాలు నలువదనియు, తత్సమ-తద్భవ-దేశ్యాలతోనున్న ఆంధ్రభాషకు ఏబదియైదు వర్ణములు గలవని నిర్ధారించారు. అట్లే ప్రౌఢవ్యాకర్త 'ఆంధ్రభాషకు వర్ణంబు లేబదియైదని' ఒకే సూత్రంలో నిబంధించారు. వారి నిరూపణలో వర్ణాలిచ్చి :

అ, ఆ ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, , అం, అః

క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, ఛ, జ, ఝ, ఞ, టు, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ల, వ, శ, ష, స, హ, ళ

ఆధునికుల దృష్టిలో వర్ణాలు

ఆధునిక భాషా శాస్త్రవేత్తల దృష్టిలో తెలుగునందు పది అచ్చులు, ఇరవై రెండు హల్లులు వెరసి 32 వర్ణాలున్నట్లు శాస్త్రవేత్తలు నిర్ధారణచేశారు. ఐ, ఔ, ఋ సంధ్యక్షరాలు కావున వాటిని, పూర్ణార్ధ బిందువులు కేవలం వర్గ పంచమాక్షరములకు ప్రత్యామ్నాయాలైన లిపి సంకేతాలు కాబట్టి వాటిని అచ్చుల నుంచి తొలగించారు. దంత్య చ, జ తాలవ్య చ, జ లు పరస్పరం పరిపూరక వ్యాప్తిలో నున్న సవర్ణాలు అయినందున సవర్ణాలుకు వర్ణమాలలో స్థానం లేదు కాబట్టి దంత్య చ, జ లను వర్ణమాల నుంచి పరిహరించారు. శకట రేఫను చిన్నయసూరి మున్నగు లాక్షణికులు ప్రత్యేక వర్ణంగా గుర్తించ లేదు. అప్పకివి మొదలగు వారు ప్రత్యేక వర్ణంగా పరిగణించారు. తెలుగు భాషా చరిత్ర అనగా సంస్కృత, ప్రాకృత, శాసనాంలోని తెలుగు కూడ నుద్దిష్టం. శాసన భాషలలో కన్పించే అవర్ణాన్ని వర్ణమాల యందు హల్లులు 22 అవుతాయి.

అచ్చులు :- అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఒ, ఓ-10

హల్లులు :- క, గ, చ, జ, ట, డ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, ళ, క్ష, వ, స, హ - 22

పై వర్ణమాలను ఆధునిక శాస్త్రజ్ఞులు ఈ క్రింది విధముగా నిరూపించారు.

సమాన సన్నివేశంలో ఒకే స్థానములో భిన్న ధ్వనులు భిన్నార్థములకు దారి తీస్తే దానిని "వర్ణం" అన్నారు.

ఒక స్థానలలో వర్ణ భేదముంచి మిగిలిన స్థానాలలో సమానత్వముంటే దానిని సమాన సన్నివేశమందురు.

ఉదా :- అసు - అ + ా + ఉ

అసు - అ + ా + ఉ

పై విభజనలో మొదటి స్థానాలైన అ, ఆ లు మాత్రమే భేదముండి మిగతా స్థానాలైన రెండు స్థానాలు ఒక విధంగా కలవు. దీనిని సమాన సన్నివేశమందురు.

ఈ సమాన సన్నివేశము అర్ధభేదమిస్తే దానిని ప్రత్యేక వర్ణంగా గుర్తించారు.

అసు : పలుకుట

ఆసు : తాకు

పై సన్నివేశములో ధ్వనిభేదముతో పాటు అర్థ భేదము కూడ కలదు. కావున అ, ఆ, లు భిన్న వర్ణాలు. వర్ణమాలలోని మిగతా వర్ణాలను కూడా ఆధునిక భాషా శాస్త్రవేత్తలు ఈ విధంగానే నిరూపణ చేశారు.

—గుజ్జుల సంజీవరెడ్డి

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

43 వ సర్గ

విజఘాన విరూపాక్షం
శరజాలేన లక్ష్మణః 25

ఒకేఒక్క బాణముతో లక్ష్మణుడు విరూపాక్షుణ్ణి విరూపుణ్ణి చేశాడు.

అగ్నికేతుశ్చ దుర్ధర్షో
రశ్మికేతుశ్చ రాక్షసః
సుప్తఘ్నో యజ్ఞ కోపశ్చ
రామం నిర్భిద్యుశ్శరైః 26

తేషాం దశార్ధాం రామస్తు
శిరాంసి నిశితైశ్శరైః
క్రుద్ధశ్చోర్ధ్వ శ్చిచ్ఛేద
మహారైరగ్ని శిఖోపమైః 27

అగ్నికేతువు, రశ్మికేతువు, సుప్తఘ్నుడు, యజ్ఞకోపుడు తీక్ష్ణ బాణ ప్రయోగముతో రాముణ్ణి బాధించగా రాముడు అగ్ని జ్వాలలను పోలి మోరమురైన నారాచాలతో అనలుగురి శిరస్సులనూ తెగవేసి రణాధి దేవతకు బలిచేశాడు.

వజ్రముష్టిస్తు మైందేన
ముష్టినా నిహతో రణే
పపాత సరథస్సాశ్వః
పురాద్ర ఇవ భూతలే 28

వజ్రముష్టి అనే రాక్షసుడు మైందుని పిడికిటి పోటు రథ అశ్వసారథులతో చచ్చి డాబా కూలినట్టు యుద్ధభూమిలో పడ్డాడు.

నికుంభస్తు రణేనీలం
నీలాంజనచయ ప్రభం
నిర్భిభేద శరైస్తీక్ష్ణైః
కరైర్మేఘ మివాంశుమాన్ 2

పున శ్శర్మ శాతేనాథ
క్షిప్రహస్తో నిశాచరం
చిఛేద సమరే నీలం
నికుంభం వజ్రహాసవత్ 3

నికుంభుడు సహజంగా కండ పుష్టి కల వీలుకాదు. బాణ ప్రయోగంలో గాలి పువ్వు రేకుల్ని చిమ్మి నట్టి ప్రావీణ్యం, హస్తలాఘవం కలవాడు. అలాటి శక్తి సామర్థ్యం చూపించి కాటుక కొండలాగున్న నీలుణ్ణి బాణ వర్షములో ముంచెత్తి ఒక్కమారే బాణాలు ప్రయోగించి నొప్పించి హేళనగా నవ్వాడు. సర్వసేనాధిపతి వట. వానరా! ఎలాఉంది బాణాలదెబ్బ అన్నట్టు.

[సశేషం

తెలుగుగంగ 'చిత్తూరు'కు లేదా?

రాష్ట్ర విభజన జరిగినప్పుడు వాంచూ కమీషన్ సిఫారసుమేరకు పట్టి రెండేళ్లయినా మద్రాసులోఅతిథి రాజధానిగారాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి నోచుకోని తెలుగు ప్రజలు, తమ ఉదాత్త భావంతోకృష్ణా జలాలను మద్రాసు ప్రజల దప్పిక తీర్చేందుకు తరలించడానికి అంగీకరించారు. మంచిదే. కానీ తెలుగుగంగ పథకం రాయలసీమ, తెలంగాణా ప్రజల్లో ఆశోపాలకు తలమిత్తి వివాదాస్పదంగా తయారైంది. మద్రాసుకు 15 టి.ఎం.సి. నీరు, ఈ ఒప్పందం ప్రకారం సరఫరా కాగా, అదనంగా నెల్లూరు, రాయలసీమలకు 27.5 టి.ఎం.సి. నీరు సరఫరా అవుతుంది. తెలంగాణాకు ఈ ఎంత నీరు విడుదలవుతుందని కొందరు నాయకులు వక్కాణిస్తున్నారు. రైట్ కెనాలుకు, 19 రైట్ బ్రాంచి కెనాల్‌కు 27.5 టి.ఎం.సి.ల చొప్పున నీరు కేటాయించబడ వలసి వుంటే, ఇప్పుడు ఎడమ కాలువకు 3 టి.ఎం.సి.ల నీరే మిగులుతుందని విధాన పరిషత్‌లో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కేశవరావు అన్నారు.

ఈ పథకం వలన వర్షపాతం, భూగర్భ జల సౌకర్యం, సామాజిక ప్రాజెక్టు క్రింది నీటి పారుదల సౌకర్యం వున్న నెల్లూరు జిల్లాకు, తెలుగు గంగ వలన ఆత్యధికలాభంచేకూరుతుంది. శ్రీశైలం కుడి కాలువ వలన లాభం చేకూరని జమ్మలమడుగు, కమలాపురం, కడప తాలూకాలకు తెలుగు గంగ వలన కూడా లాభం చేకూరదు. ఇది శ్రీ భాగ్ ఒప్పందానికి కూడా ఎంతయినా విరుద్ధం.

చిత్తూరు జిల్లాలో ఒక మధ్య తరగతి నీటి పారుదల ప్రాజెక్టు కూడా లేదు. వ్యవసాయదారులు భూగర్భ జలాలపై (బావుల నీరు) ఆధారపడతారు. ఈ పథకం వలన నెల్లూరు జిల్లా రైతులకు 90 శాతం సేద్యపు నీరు లభించగా, రాయలసీమకు 20 శాతం లభిస్తుంది. కాని చిత్తూరు జిల్లా ప్రజలకు కేవలం 1 శాతం మాత్రం లభించుచున్నది. శ్రీకాళహస్తి తాలూకాలో కొంత, వత్యవేడు తాలూకాలో చాలా వరకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

ప్రముఖ ఇంజనీరు మాచింటి ట్లు కృష్ణా నీటిని పెన్నా, హేమావతి ద్వారా పాకాల మీదుగా తరలించి వుంటే చిత్తూరు జిల్లాకు చాలా లాభం చేకూరేది.

కానీ ఇప్పుడు పెద్దఎత్తున, తెలుగు గంగ' పథకానికి మార్పులు చేయడం సాధ్యపడకపోతే, కాలువను రేణిగుంట, కాళహస్తి ద్వారా తరలించి అంజీరమ్మ లోయలో రిజర్వాయర్ నిర్మిస్తే, తడ, పుత్తూరు, నగరిల మీదుగా నగరి నది ద్వారా వూండి రిజర్వాయర్‌కు జలాలు తీసుకొని వెళ్లవచ్చు. ఈ మార్పు వల్ల శ్రీ కాళహస్తి, పుత్తూరు, నగరి తాలూకాలకే కాగక, తడ ప్రాంతానికి కూడా సేద్యపు నీరు లభిస్తుంది.

అంతమాత్రమే గాక నీటి ఎద్దడికి తరచు గురి అవుతున్న తిరుపతి, చిత్తూరు పట్టణాలకు రేణిగుంటనుండి నీటిని పంపింగ్ ద్వారా (త్రాగేనీటిని) సరఫరా చేయవచ్చు, పరిశ్రమలకు అన్ని హంగులు వున్న చిత్తూరు పట్టణానికి నీటివసతి వుంటే, పరిశ్రమలు మరిన్ని స్థాపించడానికి వీలు కలుగుతుంది. తిరుపతి, గాజులమండ్యం ప్రాంతంలో కూడా పరిశ్రమలు ఎదుర్కొంటున్న నీటి కొరత తీరుతుంది.

ప్రభుత్వం తెలుగు గంగకు, ఈ స్వల్ప మార్పులు చేస్తే, చిత్తూరు జిల్లాకు కొంతవరకైనా నీటి పారుదల సౌకర్యములో వ్యాయం చేకూరుతుంది.

— రాజాజ్యోతి

లేఖలు

సామర్థ్యంలేదా?

ఆర్యా, ప్రస్తుతము జరుగుతున్న వెస్ట్ ఇండీస్-భారత్ క్రికెట్ సీరీస్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు 2-0తోఆధిక్యతలో వున్నది. మన జట్టులోని సభ్యులలో ఒక్క మొహిందర్ అమర్‌నాథ్ మినహా మిగతా వారందరూ పేలవంగా ఆడుతున్నారు. దిలీప్ వెంగ్‌సర్కార్ సామర్థ్యం కూడా దెబ్బతిన్నట్టు అగుపిస్తోంది.

కె. వి. సూర్యనారాయణ రావు, 1/34 వాజీపేట. కదిరి.

సిగరెట్-కమిషన్

ఆర్యా, సిగరెట్లు త్రాగువారికి రేటులు పెరగవని ఆర్థికమంత్రి శ్రీ ముఖర్జీ హామీ ఇచ్చారు. బాగానే ఉంది. అయితే, వాటిని అమ్ముకొని జీవించేవారి సంగతి పరిశీలించాలి.

రు. 100 పెట్టుబడి పెడితే చార్మినార్ కంపెనీవారు రు 3 పనామా కంపెనీవారు రు 2 ఇం. టొ.కం.వారు రు 1 కమిషన్ ఇస్తున్నారు. ఇంతకి ముందు కమిషను రేటులు రు 8, 7, 5 ఉండేవి. సిగరెట్ వ్యాపారులకి నష్టం కాదా?

పి. రాజశేఖర్, 4/1 బ్రాడీపేట, గుంటూరు.2.

ఇంకా రాలేదు

ఆర్యా, స్వయం ఉపాధి కల్పన కింద పురుషోత్తపురం గ్రామాభివృద్ధి అధికారి ద్వారా అప్పుకి దరఖాస్తు పెట్టాను.

ఇది జరిగి 10 నెలలు అయినప్పటికి నాకు రుణం రాలేదు.

సిహెచ్. సహదేవు ఆచారి, పురుషోత్తపురం-532 323.

చెన్నాడ చెరువులో.....

ఆర్యా చెన్నాడ చెరువు పొంగి మూడు యొక్క కీచాలు. ఇక్కడ హరిజనవాడకి ఎటువంటి సదుపాయాలు లేవు. రోడ్ లేదు. దిడివరిగా పనిచెయ్యదు. ఆడవారికి పాయిఖానా లేదు. మంచినీరు దొరకదు. స్మశానం లేదు.

యస్. జె. మేడిది, చెన్నాడ చెరువు (ప.గో.)-58424.

పరీక్షలు

ఆర్యా, పరీక్షహాలులోని ఉపాధ్యాయుడు హాలులోని విద్యార్థులకోసే కాకబయటివారి పేరమైన చిట్లకు, దెబ్బలకు గురికావలసి వస్తున్నది. అట్టి ఉపాధ్యాయునికి ఎమాత్రమూ రక్షణ లేదు. పరీక్ష హాలులో నిజాయితీతో వ్యవహరించిన ఉపాధ్యాయునికి సంఘంలో అవమానం ఎదురౌతున్నది. హాలులో ఉన్న ఆ రెండున్నర గంటలు నరకంలో ఉన్నట్లుగానే ఉంటుంది.

ఎన్.బదరీన్‌ధ్ అండ్ కృష్ణమూర్తి, శ్రీ విద్యారణ్య హైస్కూలు, అనంతపురం.

సిగ్గుచేటు

ఆర్యా, క్రికెట్ పెన్టు నాలుగు పెన్టులలో కూడా భారతజట్టు పరాజయం పొందటం, భారతీయులంతా సిగ్గుపడాలసిన విషయం. ఎందువలన అంటే ప్రతిభ వున్నా దానిని వినియోగించుకోలేక ఓటమిపై ఓటమి ద్వేషాలతో ఇలా భారతదేశ కీర్తిని అతలాకుతలానికి క్రుంగదీస్తున్నారు. ఇకనైనా అలా చేయకుండా మన జాతి ప్రతిష్టను ఖండఖండాంతరాలకు మారుమ్రోగించాలి.

చీమలపాటి లక్ష్మణ రావు, రాంబాబు, కేర్. ఎ. వి. ఆర్, టైలర్, కొండపల్లి-521 228.

దేశపరిస్థితి

ఆర్యా, దేశపరిస్థితి చాలా ఘోరముగానే ఉన్నది. అస్సాం సమస్య. పంజాబ్ సమస్య అలాగే ఉన్నవి. కేంద్రప్రభుత్వం ఈ సమస్యలను వెంటనే పరిష్కరించవలెను. దీని వలన దేశసమైక్యతకుదెబ్బ తగులును. ఈ సమస్యలవలన యుద్ధ ప్రమాదం కూడ కలుగును. వెంటనే గట్టిగా చర్యలు తీసికొనవలెను.

కొండాడ వెంకటరావు, కాకినాడ టైలర్స్, అనకాపల్లి.

కాపీలు

ఆర్యా, ప్రస్తుత విద్యావిధానం కాపీలు రాయడానికి అనువుగా ఉంది. దీనిని మార్చవలసిన అవసరం ఎంతయినా వుంది.

యస్. కే. నసీయాబేగం కేర్ అవ్ అబ్దుల్ లతీఫ్, 2 నెంబర్ బస్తీ, ఇల్లెందుకాలరీస్-507 123.

వేదాంత సభల వైభవము!!

ఆర్యా 16-3-83 తేది నాటి (మా) ఆంధ్రపత్రిక దినపత్రికలో చీరాలలో వేదాంతసభలు "శిర్లకిలో 9, 10, 11, తేదీలలో శ్రీ చిన్నరామానుజ జియర్ వారి ఆధ్వర్యమున ఉభయ వేదాంత సభలు జరిగినవని చదివి వానిలో ఉపన్యాసకులు అవధులలో ప్రసంగించిన విశేషవిషయాలను పాఠకులకు తెలియ పరచు చున్నాము.

శ్రీ విశిష్టాద్వైతమున శ్రీ రామానుజాచార్యులు వారు (సంస్కృత) వేదాంతమునకే ప్రాధాన్యత విచ్చారనే విషయం వారి రచనలను బట్టి తెలుస్తుంది వారికి పూర్వము ద్రవిడ దేశమున అళ్వారులను వారు ద్రవిడ భాషలో వేదాంత విషయములను గేయ రూపమున రచించిరందురు. కావి, శ్రీరామానుజాచార్యులవారు రచించిన గ్రంథములలో వారిని గురించిన విషయమే తెలియవరచబడేదన్నది విశిష్టాద్వైతుల లేక శ్రీ వైష్ణవ ప్రదాయుల వాదము. రామానుజుల తరువాత విశిష్టాద్వైతమున ద్రవిడ రచనలను చేర్చి దానిముక్కు నోరు నొక్కారు. అప్పటికే దాని స్వరూపము పూర్తిగామారింది. ఇది జగమెరిగిన సత్యము. కాగా ఈ సభలలో ఉపన్యాసకులు ఈ విషయాన్ని మరుగు చేసి కేవలం ద్రవిడ భాషాప్రశస్తి, ద్రవిడరచనలు, రచయితలు, ఆళ్వారులు, వీటి వైభవాన్ని మాత్రం వివరించారు. ఈ ప్రయత్నంలో మన ప్రాచీన ఋషులను, అణువులన్నారు. ఆళ్వారులను పర్వతములన్నారు. వేదము వాదముల వల్ల కల్మషమైనదన్నారు. వేదసారముగనుక ద్రవిడ ప్రబంధము (నీలాయిరము) వేదము కన్న మిన్న అన్నారు విష్ణుదేవాలయాల్లో ద్రవిడ పఠనముగాని, ఆళ్వారుల విగ్రహాలు గాని, లేక పోతే అవి వితంతువులు భోజన ఫలహారాలే అన్నారు. ఆచార్యుడే (గురువు) మోక్షమిచ్చునన్నారు. పరమాత్మ కదా మోక్షమిచ్చునది. వేదవ్యాస వాల్మీకులు రామాయణ, భారత భాగవత భగవద్గీతాదులను వేదమును కడున్యూన భావంతో విమర్శించారు. వేదమన్న ద్రవిడ ప్రబంధమే అన్నారు. ఇందుకు వారి రచనములే సాక్ష్యములు. ఇట్లా ఇంకా అనేక విషయాలు విచిత్రముగా తెలియవర్చారు. ఇట్లా చెప్పారేమిటని విన్నవారు విస్తుపోయారు. విస్తరణ భీతిచే ఇవ్వట తెలియ పర్చటానికి వీలు కాలేదు కనుక వీరు విశిష్టాద్వైత ప్రచారకులు గాని ప్రభోధకులుగాని కారు. వీరు రామానుజ మతస్థులే అని స్పష్టమగుచున్నది.

రామానుజాచార్య సౌమిత్రి, ఇతరులు, కేర్ అవ్ శ్రీసాహితీసదన్ పావరాజుపేట, చీరాల - 523 155.

దినఫలం

10-5-1983 మంగళవారం

శక వం॥ 1905 - వైశాఖం-20

★ మేషం : ఉత్తరాల మూలంగా అనేక విషయాలు తెలిసికోగలరు. ప్రయాణ మూలకంగా కొందరకు ఆదాయం చెప్పదగిన దినం.

★ వృషభం : పనులు అనాయాసంగా నెరవేరుతాయి. చాలా మందికి ఉద్యోగావకాశాలు కూడా చెప్పదగియున్నవి.

★ మిధునం : స్త్రీ మూలకంగా ఇబ్బందులుండ గలవు. మన శాంతులకు లోపం ఏర్పడుతుంది. చేపన ప్రయత్నాలు సత్ఫలదాయకం అనలేము.

★ కర్కాటకం : సంఘంలోగౌరవం పనుకూరుతుంది. ఉన్నత విద్యా విషయంలో కొందరకు "సీట్లు"లభించే అవకాశమున్నది గ్రహించండి.

★ సింహం : ఎప్పుడో సగం చేసి వదిలిన పని ఈ దినం ముగింపుకు రావటం గమనింపగలరు. సంఘ సేవలో కొందరు నిమగ్నులుకాగలరు.

* కన్య : దైవ దర్శనానికి దూర ప్రాంతాలకు కొందరు పోనున్నారు. కొందరు విదేశ ప్రయాణ సన్నాహాలు చేయనున్నారు॥

★ తుల : 'ప్రయివేటు' రంగంలో ఉద్యోగించే వారికిఅభివృద్ధికనిపిస్తుంది స్థిరాస్తి అభివృద్ధి అయ్యే విధానం కనిపిస్తుంది.

★ వృశ్చికం : ఉత్తర ప్రత్యుత్తరాల మూలంగా అనేక విషయాలు తెలిసికొంటారు. మీ ప్రజ్ఞ రాణించే అవకాశం గల దినం.

★ ధనుస్సు : కళాసాహిత్య రంగాలలో అభవం గల వారికి నటనా సామర్థ్యం గల వారికి 'సిపి' రంగానుభవం గల వారికి సదవకాశాలు లభించే దినం.

★ మకరం : వ్యాపారస్తులకు ఉత్తమ ఫలదాయకమే. తెల్లని వస్తువులు విక్రయించే వారికి యిబ్బంది చేయవలిసున్నది. అధికార వర్గాన్ని గమనించి మెలగాలి.

★ కుంభం : గ్రహించండి, ఒకానొక వ్యవహార విషయంలో మీదేపై చేయిగా చెప్ప వచ్చు. ధన లోపం లేని దినంగా చెప్పవచ్చు.

★ మీనం : అధికారుల గమనించి నడుచు కోవాలి. మీరు ఆశించిన 'ప్రమోషన్' ఇప్పుడు లభించదు. నూతన మిత్ర సంపద చేకూర గల దినంగా గ్రహించండి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

నాటకరంగంలో "ఆంధ్రకేసరి"

మహాత్మాగాంధి గారి అమర సందేశంతో తాను నిర్వహిస్తున్నన్యాయవాద వృత్తిని సైతం ఎదిరి పెట్టి, గాంధి గారి పిలుపు మేరకు స్వాతంత్ర్య సమరంలో దూకి, తెల్లదొరల గుండెల్లో గుబులు పుట్టించి నాటి బ్రిటిష్ పాలకులనే గడగడ లాడించిన వీరుడు. అతి నిరాడంబరుడు, దేశభక్తుడు అయిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి రాజకీయ రంగ చరిత్ర తెలియని వారుండరేమో!

ఆయన ఒక్క రాజకీయ రంగంలోనే కాదు. నాటక రంగంలోనూ అందెవేసిన చేయి. నాటకాలలో యీయన ముఖ్యంగా స్త్రీ పాత్రలను విశేషంగా పోషించి, నాటకాలను రక్తికట్టిస్తూ తన అభినయ కౌశలముతో ఎందరో అమాయక వనితల మనసులను కలవరపరచేవాడట. ప్రకాశం గారి స్త్రీ వేషానికి ప్రేక్షకులు ముగ్ధులై పంతులు గారు నాటక ప్రదర్శన లిస్తున్నారంటే ప్రజలు తండోపతండాలుగా ఆ నాటకానికి పోజరయ్యేవారట. పంతులు గారి నాటకాలను తిలకించి, ఆ నటనాకౌశలానికి ముగ్ధుడైన పర్లాకిమిడి సామ్రాజ్యపు రాజు మందర రాజగురుజవబడు ఒరిస్సా బిరుదు స్టార్ ఆఫ్ ది స్టేజి యన్న బిరుదునొసగాడట.

1889 వ సంవత్సరంలో ప్రకాశం పంతులుగారు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి మరియు నాయుడు గారితో కలసి 'హిందూ నాటక సమాజమును' స్థాపించారు. ఈ నాటక సమాజం 1894 లో నాట్యకళను పోషించి, బహుళ ప్రజాదరణను పొందింది. ఈ నాటకసమాజానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు పారిజాతాపహరణము, శ్రీరామ జననం, నలదమయంతి మున్నగునాటకాలను వ్రాసియివ్వటం జరిగింది. 'శయోపాఖ్యానం' నాటకంలో చిత్రలేఖ పాత్రనూ, 'పారిజాతాపహరణం'లో సత్యభామ పాత్రనూ 'సారంగధర నాటకం'లో రత్నాంగి పాత్రనూ, కీచక వధలో ద్రౌపది పాత్రనూ ప్రకాశం పంతులు గారు ధరిస్తూ, నవరసాలను పోషించుతూ, ప్రేక్షకులచే శభాష్ యనిపించుకొనేవారట.

ఈ విధంగా రాజకీయ రంగంలోనే గాక నాటక రంగంలో కూడ ప్రకాశం గారు తన జీవితాన్ని అంకితం చేసి చరితార్థుడయ్యాడు.

- పెండేకంటి ఆంజనేయులు

'శిశు నికుంజ్'కి బహుమతులు

ఆంధ్ర విశ్వవిద్యాలయ సోషల్‌వర్కు డిపార్టుమెంటువారు నిర్వహించిన 'వెన్నెల' నేపీకాంపిటేషన్'లో విశాఖపట్నంలోని శిశు నికుంజాకు చెందిన ఇద్దరు బాలురకి ప్రథమ, ద్వితీయ బహుమతులు ఈయబడ్డాయి. బహుమతి ప్రదాన సభకి రైజింగ్ క్లబ్ అధ్యక్షురాలు డా. (శ్రీమతి) పి. మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. "శిశు నికుంజ" అధ్యక్షురాలు శ్రీమతి ఎ. హైమవతి తదితరులు పిల్లలు తరఫున బహుమతులని స్వీకరించారు. 'శిశు నికుంజ' కార్యదర్శి శ్రీమతి ఎస్. సరోజ కూడా పాల్గొన్నారు.

పైచిత్రంలో వరుసగా శిశు నికుంజ కార్యదర్శి శ్రీమతి ఎస్. సరోజ, శ్రీమతి ఎ. హైమవతిదేవి, డా. పి. మహాలక్ష్మి, శ్రీమతి గ

గ్రంథసమీక్ష

అరవాలరాజు మాటలు-వరాల మూటలు

(సర్దార్ అడ్డాల అరవాలరాజు. క్రౌను పుటలు 116 వెల రు. 8. ప్రతులకు సర్దార్, అడ్డాల అరవాలరాజు, రాజపాలెం (వయా సీతానగరం, రాజమండ్రి తాలూకా, తూర్పుగోదావరి జిల్లా.)

స్వాతంత్ర్య సమర యోధుడూ, ఆంధ్ర పత్రిక గ్రహీత అయిన సర్దార్ అరవాల రాజు రచించిన 60గ్ మాక్తుల పేటిక ఇది. 'అరవాలరాజు మాట వరాల మూట' అనేది వీటికి వంకటంగా చివర తేల్చుకుంది. అయితే ఇవి పద్యాలు కావు. పద్యాల్లాగా ఉన్న తేటతెల్లమైన తెలుగుపద్యాలతో తీయ తీయని తేనెలూరించు సుభాషిత మాక్తులతో పద్యాంది వచనాలు. ఇవి చదువు కవితలూ, ముక్తకాల్లాటి వినీకవితలూ ప్రచారం పొందుతున్న ఈ రోజుల్లో ఈ మాక్తులు వింత అనిపించవు అయితే ఇటువంటి, మాక్తులు వినేవారూ, వాటిని తమిమిచ్చి ఆచరించే దాతలూ ఇంకా ఆంధ్ర లోకంలో ఉన్నందుకు మనం గర్వించాలి. మనకు ఎందరో వేమనలూ సుమతీతకకర్తలూ సుభాషితకారులూ ఉన్నారు పూర్వం నుంచీ అలాగే

పుదర పోషణ కొరకే
మనుజుడా ధర్మంలో (బతకకు
నీవన్న సార్థకంబు జగతిని
జ్ఞానివై తెలుసుకోమ్మో
కడుపుకై బ్రతికెడి కాకి
కలకాం వనుండదా!

ఇత్యాది మాక్తులు ఇందులో కూర్చారు అరవాలరాజగారు!

అయితే

రసవుష్టిగలిగి వనమల
రంజించ జేయు గలిగెడి
పద్యమొక్కటె చాలు వసలేని
పదివేల పద్యాల కంటె
హృదయ స్పందన కలిగించలేని
కవిత వృథా ప్రయాస!

అని వారే చెప్పిన మాక్తిని ఈ గ్రంథానికి ఆస్వాదించుకుంటే ఎంతబాగుండేది. (పు79)

త్రైలింగస్వామి

(పద్దాది సీతారామాంజనేయు కవి. వెల రు 2.50 పుటలు 12—72—4 క్రౌను దొరుకు చోట 25—10—38 నల్లావారి వీధి, విశాఖపట్నం —1, రామ కృష్ణ ఆశ్రమం, అశోక్‌నగర్, హైదరాబాద్.)

కవిసార్వభౌమ, సర్వజ్ఞకవి శ్రీ పద్దాది వారు రచించిన ఈ అవధూతేంద్రుని గాథ ఒక ఎర్రకావ్యం. అవతారిక, జన్మమట్టం, దుండగులు మన్నవు వీరు త్రాగించుట దిగంబరుడుగా మన్నందుకు కేను పెట్టుట, రామకృష్ణ పరమహంసతో సమాగమము, కత్తుల కథ, యోగసటన ఖండనము, వాస్తి కుర్తైన స్త్రీదరు కథ, ఉపాచరణుడు శిష్యు డగుట, అవతార పరిసమాప్తి మొదలైన భాగాలుగా ఈ కావ్యం రచించబడింది.

భారతదేశం ఎందరో యోగులకూ, సిద్ధులకూ పుట్టిల్లు. రెండు వందల ఏనభై సంవత్సరాల పాటు తన యోగశక్తు లనూ, జ్ఞానోపదేశాన్ని, ఆధ్యాత్మికసంపత్తినీ లోకానికి అందించిన త్రైలింగస్వామి జీవిత చరిత్రలోని ముఖ్యఘట్టాలను హృద్యమైన శైలిలో, సరళమైన భాషలో అందించారు ఈ కవిసార్వభౌములు. అష్టావధానులూ, నూరు పైగా గ్రంథాలు రాసిన జగజ్జట్టీ ఈయన. మిగతలో త్రైలింగ గీత, అనే పేరున అనుబంధంలో కూడా ఆ మహ నీయుని ఉపదేశ సారాంశాన్ని ఎర్రదుమదురంగా చెప్పాడు కవి.

ప్రకృతి యంతయు క్షణ భంగురమ్ము మమ్ము
స్థిరముగా నుండు నద్ది యొద్దియును లేదు (పు 26)

ఇత్యాది పాదాలు ఇందులో కోకొల్లలు. ఇది ఒక అవశ్యపఠనీయ కావ్యం.

— శివలెంక ప్రకాశరావు

అం. ప్ర. సి. ఎ. స. ఎ. సూ వె పి ర్

ఆంధ్రప్రదేశ్ సివిల్ ఎసిస్టెంట్ సర్జన్ ఎసోసియేషన్‌వారు ఏప్రిల్‌లో కాకినాడలో సమావేశం జరుపుకున్నారు. ఆ సందర్భంగా ఒక స్మారక సంచిక లేదా సావనీర్ వెలువరించారు. ఇందులో ప్రముఖుల సందేశాలు, వ్యాసాలు ఉన్నాయి. వైద్యుల వేతనాలకి సంబంధించిన అంశాలని వివరించే వ్యాసం చదువరుల దృష్టిని ఆకర్షించగలదు.

— ఒక సమీక్షకుడు

కులం పువాదులు

(రచన కె. పద్మారావు, వెల రు 8.00 ప్రతులకు కె. పద్మారావు, ఆంధ్రోపన్యాసకులు, పి.జి.సి.ఎస్. సంస్కృత కళాశాల పిఠాపురం 522124.)

ఆంధ్రప్రదేశ్‌లో కులవాదాలు వివిధ అంశాలను గురించి ప్రయోజనకరమైన తర్కాలు సాగిస్తున్నారు. పుస్తకాలను ప్రచురిస్తున్నారు. కానీ వారి లక్ష్యం ఏమిటో అర్థం కాకుండా పోతున్నది. ఉదాహరణకు ఈ 136 పేజీల పుస్తకాన్ని తీసుకుందాం. కులవ్యవస్థ నిర్వచనాలు ఎవరికి తెలియవు ఎవరో అందరికీ తెలిసి ప్రయోజనమేమిటి? ఈ పుస్తకంలోని చాలా అంశాలకీ కుల వ్యవస్థలో నమ్మకంఉన్న విద్వాంసులకుతగాదాలు వుండనక్కరలేదు. కొన్ని తరగతుల వారికి, కొన్ని జాతుల వారికి ఉద్యోగావకాశాల వంటి వాటిలో ప్రత్యేక పోకర్యాలు, వాటి ఉద్దేశం ఏమైనా కావచ్చు— రాజ్యాంగంలో ఉన్నంత కాలమూ కులాలను గురించి మీమాంసనేమి ప్రయోజనమేమిటి? కులసామరస్యం చరిత్రలో నిర్మాణాత్మకం మానవ వికాసానికి దోహదపడి ఉండలేదా? ఈనాడు పోతు వాదులు కోరుతున్నదేమిటో కులద్వేషం అంత రించాలని కాదా? కులాలు ఈ రూపంలో కాకపోయినా ఏదో ఒక రూపంలో ప్రతి దేశంలోనూ ఉన్న మాట నిజం కాదా మార్క్స్ వూహించిన కోవసాన్టి లాగా కులరహిత సమాజం కూడా ఒక ఉటోపియా కాదా! అయినప్పుడు మనుష్య ప్రతి, పురాణాలవంటి వాటిని యీ పుస్తకంలో ఉదహరించి ప్రయోజనమేమిటి? పోతువాదులు ఇలాంటి మనుష్యులను వదిలివేసి ఇంతకంటే నిర్మాణాత్మక కృషికి పూనుకుంటే మంచిది. మిగతా వాదాలవంటివి పోతువాదం కాదు. అనలు వాదం అనే మాటనీ పోతు అనే పదం తర్వాత చేర్చడం ఎంత సమంజసం?

రామకథాసుధ

(ఆంగ్ల మూలం: శ్రీ స్వామి భావానంద, అనువాదం: పి. సుబ్బరామయ్యనాయుడు వెల రు5.00, ప్రకాశకులు: ఆంధ్రప్రదేశ్ దివ్యజీవన సంఘము, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్.)

సర్వలోక ఆదర్శమూర్తి అయిన శ్రీరాముడి కథ గురించి ఎంతమంది ఎన్ని వ్యాఖ్యానాలు, వివరాలు ప్రవచనాలు, ఇంకా వ్రాయ వలసినది ఉండనే ఉంటుంది. సామాన్యుల జీవితాలకు ప్రతిబింబమూ, సన్నిహితమూ రామకథ కావడమే ఇందుకు కారణం. రామాయణ కథ ఎంత బాగా చెప్పగలిగారనేది ఆ చెప్పేవారి సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. బాలకాండము మొదలు ఉత్తర కాండము వరకూ 138 పుటలున్న యీ పుస్తకంలో శైలి సరళంగా ఉన్నది. పండిత పామరులందరూ నిత్యపారాయణకు యీ పుస్తకాన్ని ఉపయోగించుకొనవచ్చు. ఉత్తర కాండములో రావణుని జననము, రావణుని పూర్వ కృత్యములు, రావణుని అజయము వంటి కథలు యువతీ యువకులను ఆకర్షిస్తాయి. ఇలాంటి పుస్తకాలు చదవాలనే కోరికగలవారు ఈనాడు ఎంతమంది ఉంటారూ? చదవకుండానే అందులో దేనినున్నదిద్దు అని కొట్టివేయకపోతే వారి మనసులో అధునికత లోపించదా!

— వి. ఎస్. అవధాని

'కంవూచియా' అమెరికా చైనా కుట్రలు

రచన జి. ఆనందార్. ప్రచురణ విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, ధర రు. 5 లు.

కంవూచియాలో 'చైనా,' అమెరికా సహాయంతో కమ్యూనిస్టు నియంత పోల్‌పాట్ సాగించిన మారణహోమాన్ని గురించి— నవోపీ ప్రచురణాలయం మార్కు ప్రకటించిన అనేక సమాచార పత్రాల ఆధారంతో వ్రాయబడిన చిన్న గ్రంథం ఇది. మహా భయంకర క్రూరుడుగా ఆంగిఖాన్ చరిత్రలో ప్రసిద్ధికెక్కాడు. ఢిల్లీని స్వాధీనం చేసుకున్న తైమూర్ అరువందల సంవత్సరాల కుపూర్వం సాగించినహత్యాకాండ భయ కంపితమైంది. హిట్లరు, ముసోలినీ లాంటి నియంతల తరువాత మన్నూనిన్న నియంతలు చరిత్ర దుర్భటులను వణికించేంత క్రూరంగా ప్రవర్తించారు. కంవూచియాలో పోల్‌పాట్ నైశాచికత్వం దీనికి ప్రతిబింబం. 80 లక్షల జనాభాలో 30 లక్షల మందిని తరుమి హతమార్చాడు. ఘోర క్రూరకృత్యాలను ఎవరు సాగించినా సమర్థించడం ఆ క్రూరాలకన్నా నేరమవుతుంది. చైనా పాలకులలో మావో వాదులు అమెరికావారి ప్రోత్సాహంతో పోల్‌పాట్ ఈ క్రూరకృత్యాలు సాగించాడనడం అతిగా ధ్వనిస్తోంది. రష్యా—అమెరికా అగ్రరాజ్య వైరుధ్యంలో విధిగా తగులుకున్న చిన్న దేశాలు యిట్టి క్రౌర్యాన్ని బహుశా భరించక తప్పదేమో! అగ్రరాజ్య వైరుధ్యాలు చిన్న దేశాలను ఎంత క్లిష్ట పరిస్థితికి నెట్టుతాయో కంవూచియా కథనం ఒక ఉదాహరణ. ఈ చిన్న పుస్తకం రష్యా విధానాలను సమర్థిస్తూ— చైనా అమెరికాల నిందిస్తూ సాగినా కంవూచియా విషాద గాథ విపరాలు తెలుసుకొనను వనిపిస్తుంది.

జి. సి. కొండయ్య.

ఆచార్య సిటరాజరామకృష్ణ రూపకల్పన 'నవజనార్దన పారిజాతమ్'లో 'సత్యభామ'గా కళా కృష్ణ యిటీవల గుంటూరులో యిచ్చిన ప్రదర్శనలో ఒక భంగిమ.

పేదలకిచ్చిన భూములు లాక్కున్న భూస్వాములు

ఆలూరు, మే 9: ఆలూరు తాలూకా నగరడోన గ్రామంలో 1975లో సుమారు 150 మంది బలహీన, వెనుకబడిన వర్గాల వారికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి, అదే యేడు వారి వద్ద నుండి వాపసు తీసుకోవడం జరిగిందని ఆ గ్రామ ఉప సర్పంచ్ శ్రీ వి. వీరారెడ్డి ఆరోపించారు. అప్పటి ప్రభుత్వం ముగ్గురి భూస్వాముల వద్ద భూమి కొనుగోలు చేసి పట్టాలు పంచి పెట్టగా ఇప్పుడు ఆ భూస్వాములు పట్టాదారులను స్థలములోనికి వెళ్లనివి, బెదిరిస్తున్నారని ఆయనలన్నారు. ప్రభుత్వంవారు యిచ్చిన పట్టాలను వాపసు ఇవ్వడం జరగదని ఆ పట్టాదారులు ఆ భూస్వాములకు తెలిపినను బలవంతంగా పట్టాలు గుంజుకున్నారని, ఆయన తెలిపారు. ఈ విషయమై తగు విచారణ జరిపిస్తామని ఆలూరు తాలూకా తహసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్బారావు శ్రీ వి. వీరారెడ్డికి హామీనిచ్చారు.

ఆలూరుతాలూకాలోని బిళేహాలు గ్రామములో 14 మంది బలహీన వెనుకబడిన వర్గాల వారికి 1981లో ఉన్నికోడాని ఒక్కొక్కరికి రెండు ఎకరాల ఇరవయి సెంట్లు విస్తీర్ణం గల భూమిని ప్రభుత్వం పట్టాలుగా పంచి పెట్టారని అయితే భూస్వామివారిని స్థలములోనికి రానివ్వకుండా అడ్డగిస్తున్నట్లు పట్టాదారులు ఆరోపించారు. ప్రభుత్వం ఆ భూస్వామివద్ద భూమి కొనుగోలుచేసినట్లు వారు తెలిపారు. తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూస్వామి తన భూమిపై కోర్టులో తాత్కాలిక స్టే తెచ్చుకున్నట్లు భూసంస్కరణ అధికారి తెలిపారు. అభూమికి బదులు మరో భూమిని యిచ్చేందుకు భూస్వామి తగిన పేరే సర్వే నెంబర్లు కూడా పంపాడని తహసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్బారావు చెప్పారు. (ఆ)

ఆంధ్రపత్రిక

రు. 6,500కి పైగా బహుమతులు

గడువు తేదీ 12-5-'83

వనితాలోకం వ్యాసరచన పోటీ!

ఆడవారికి ఆస్తి హక్కు

- కొత్త ప్రభుత్వం వారు మగవారితో పాటు ఆడవారికి కూడా ఆస్తిలో హక్కులు ఉండాలంటున్నారు.
- దీని గురించి దేశం అంతటా చర్చలు జరుగుతున్నాయి.

ఈ చర్చలకి తగిన వేదిక ఒకటి ఏర్పాటుచేసే ఉద్దేశంతో ఆంధ్రపత్రిక వనితాలోకం "వ్యాసరచన పోటీ" ఒకటి నెలకొల్పుతోంది.

- ఇప్పుడు భారతదేశంలో ఆడవారికి లభిస్తున్న ఆస్తి హక్కులు ఎంతవరకూ వారికి న్యాయం చేకూర్చుతున్నాయి.
- ఆస్తి విషయంలో ఆడవారికి యింకా యేమేమి సదుపాయాలు వుంటే బాగుంటుంది?
- ఆడవారికి ఆస్తి హక్కు అధికం అయితే వరకట్నం సమస్యమీద దానిప్రభావం ఎట్లా వుండగలదు?

వ్యాసరచనపోటీకి బహుమతులు ఇలా వుంటాయి

మొదటిబహుమతి రూ. 1000	రెండవబహుమతి రూ. 900
మూడవబహుమతి రూ. 800	నాలుగవబహుమతి రూ. 700
ఐదవ బహుమతి రూ. 600	ఆరవ బహుమతి రూ. 500

ఇవిగాక రూ. 150 చొప్పున 15 ప్రత్యేక బహుమతులు వుంటాయి.

ఈ పోటీలో రచయిత్రులు ఉత్సాహంగా పాల్గొని దానిని విజయవంతం చేస్తారని ఆశిస్తాము!

ఈ క్రింది నిబంధనలు గమనించమని వనితాలోకానికి మనవి!

1. ఆంధ్రపత్రిక వనితాలోకం వ్యాసరచన పోటీలో వనితలు మాత్రమే పాల్గొనాలి. (పురుషులు పాలుగొనరాదు)
2. రచనలు పూర్తిగా తెలుగులిపిలోనే ఉండాలి.
3. రచనలు రెండు అరతాపు పేజీలకు మించరాదు. (ఒక అరతాపు పేజీ రెండు ఎక్సర్సయిజ్ బోటీబుక్ పేజీలతో సమానం.)
4. రచన కాగితానికి ఒక వయిపు మాత్రమే జరగాలి.
5. ప్రతి వ్రాత ప్రతిమీద రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి (పరే కాగితాలమీద పేరు, చిరునామా రాసి జతపరచరాదు)
6. ప్రతి వ్రాతప్రతికీ మా ఈ ప్రకటనలో పొందుపరచిఉన్న శీర్షిక కత్తిరించి జతపరచి పంపాలి. (శీర్షిక జతపరచని రచనలు పోటీకి పరిశీలించబడవు.)
7. రచన పంపే కవరుమీద "వనితాలోకం వ్యాసరచన పోటీకి" అని స్పష్టంగా రాసి ఉండాలి.

రచనలు:

సంపాదకుడు		సంపాదకుడు
* ఆంధ్రపత్రిక గాంధీనగరం	(లేదా)	* ఆంధ్రపత్రిక బషీర్‌బాగ్
* విజయవాడ- 520008 కి		* హైదరాబాద్- 500029 కి

పంపాలి. (వ్యక్తుల పేర పంపరాదు.)

8. రచనలు పోస్టు ద్వారా మాత్రమే పంపాలి. మనిషిద్వారా పంపినవి పోటీకి పరిశీలించబడవు.
9. రచనలు ఎటువంటి పరిస్థితిలోనూ తిప్పిపంపబడవు. [అందుకే వాటితో స్టాంపులు, స్వంత చిరునామా కల కవరులు పగలియిలా జతపరచవద్దని మనవి.
10. రచనలు ఏటువంటి పరిస్థితిలోనూ తిప్పిపంపబడవు.
11. ఆంధ్రపత్రిక వనితాలోకం వ్యాసరచనపోటీ రచనలు 12-5-1983 ముందుకావి అవాటికిగాని మా కార్యాలయాలు చేరాలి. [12-5-1983 తరువాత అందిన రచనలు పోటీకి పరిశీలించబడవు.]
12. వనితాలు జూలై 1983లో ప్రచురించబడటానికి ప్రయత్నిస్తాము.
13. రచనలు తమ స్వంతమేనన్న రచయిత్రి హామీ వ్రాత ప్రతిమీద రాసి ఉండాలి.
14. పోటీకి సంబంధించిన తుది నిర్ణయాలు అన్నీ ఆంధ్రపత్రిక సంపాదకుడివే. ఈ విషయములు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

↓ ఈ పేజీ పేపర్ కత్తిరించాలి ↓

ఆడవారికి ఆస్తి హక్కు

పేరు.....

ఇం. నెం.....వీధి.....

పేట.....

ఊరు..... పిన్ కోడ్.....

పల్లెసీమ

'పల్లెసీమ' శీర్షికలో పడ్డ లేఖలు పంపిన వారికి ఒక్కొక్కరికి రూ. 15 బహుమతి పారితోషికం పంపబడుతుంది. [సం.]

చెరువులోనే అన్ని పనులూ...

మా వూరి మంచి నీటికి ఏకైక ఆధారం పెద్ద చెరువు. ఈ చెరువుకు ఒక కొమ్మున కోరుకొండ రెండో కొమ్మున జంబూపట్నం గ్రామాలున్నాయి. దురదృష్టవశాత్తు ఈ చెరువు గాని ఎండిపోయినట్లయితే త్రాగేనీరు దొరక్క ప్రజలంతా కటకట లాడవలసిందే. త్రాగేందుకు ఉపయోగించే ఈ చెరువు నీటిని, లాపెట్రీ పదుపాయాల కోసం, ఉభయ గ్రామ ప్రజలు ఉపయోగించు కోవడం చాలా విచారకరం. జంబూపట్నం వాస్తవ్యులు ఈ చెరువులో గేదెలను కడగడం, అక్కడి నుండే బిందెలతో త్రాగే నీటిని తీసుకెళ్ళడం వల్ల నీరు అపరిశుభ్రంగా తయారౌతోంది. కోరుకొండ, జంబూపట్నం గ్రామపెద్దలు మంచినీరు కాలుష్యం కాకుండా గట్టి చర్యలు తీసుకొని, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించ వలసిందిగా కోరుతున్నాను.

పి. వ తేశ్వర రావు, జంబూపట్నం, తూ.గో.జిల్లా.

దాహం సమస్య

మా వూరిలో రెండు మంచి నీటి బావులున్నవి. ఒక బావిలో బండ వున్నది. వేరొక బావిలో రాయి, ఇసుక పడిపోయి అంతా పూడుకున్నది. ఆ బావిలో నీరు ఏమి లేవు. ఒక చలిమి మాదిరిగ యున్నది. వూరి వారు నీళ్లు అలాగే తెచ్చుకుంటారు. అవి చాలక వూరికి 1 కిలోమీటరు దూరము వున్న అడవిలోని బావులకు పోయి తెచ్చుకుంటారు. ఇంతకు ముందు ఇసుక బావి దగ్గర నీళ్ళ టాంకు కట్టించి ఆరు సంవత్సరాలు అవుతుంది అది కట్టించారు కాని యింత వరకు దానికి నీటి సప్లయి లేదు. కనీసము బావిలో నీరు అనేది లేదు. పోయిన అసెంబ్లీ ఎన్నికలం మండు మా వూరికి 1 కిలో మీటరు దూరమున ఒక బోరింగ్ వేసిపోయినారు. కాని అప్పటి కాంగ్రెసు ప్రభుత్వము వేసి పోయిన బావిని ఇప్పటి తెలుగు దేశం ప్రభుత్వము యింత వరకు పట్టించు కోలేదు. మా వూరి నీటి పరిస్థితి మనిషికి ఆరోగ్య పరిస్థితి ఎట్లా వుందో నీరు పరిస్థితి అట్లా వున్నది. కాని యిప్పటికైనా తొందరగా మా వూరికి నీటి గురించి తెలుగు దేశం ప్రభుత్వము పట్టించుకుంటారని మా వూరి వారంతా ఆశిస్తున్నాము.

ఎస్. జి. చంద్రన్న, అయిజ, (మహబూబ్‌నగర్).

బావులు అందరికీ కాదా?

గ్రామ ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే ఈ రోజుల్లో మీరు 'పల్లెసీమ' శీర్షికను ప్రవేశపెట్టడం మాకెంతో ఆనందం కలిగిస్తోంది.

కర్నూలు జిల్లా ద్రోణాచలం తాలూకా బేతంచెర్ల ఫిర్కాలోనున్న మా కమలాపురమ్ గ్రామం దాదాపు 400 ఇళ్ళు, 1400 జనాభా కలిగి అనేక సమస్యలతో అల్లాడు చున్నది. ఇంత జనాభా వుండి కూడా మా వూరికి బస్ లేదు. కనీసం లారీలు కూడా రావు. అసలు ఎడ్ల బండ్లు, సైకిళ్లు, రాకపోకలకు మా రోడ్డు చాలా ఇబ్బంది. నిత్యావసర వస్తువులకు కాలేజీ, ఐ. టి. ఐ. విద్యార్థులకు ద్రోణాచలం వెళ్ళి వచ్చుటకు బస్ లేదు. ఇక మా వూరి ఎలిమెంటరీ స్కూలుకు దాదాపు 200 మంది జనాభా వున్నా, అటస్థలం, బోరింగ్ లేవు. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాక బోరింగ్ అవసరం ఎక్కువైంది. ఇంతమంది పిల్లలకి ఇద్దరే టీచర్లు. మరో టీచర్ అవసరం ఎంతైనా వుంది. మా వూరి నుండి మల్కాపురంకు 6, 7 తరగతుల పిల్లలు దాదాపు 60 మంది వెళ్ళి రావాలి. అందుచేత ఈ స్కూలుని 'అప్పర్ ప్రైమరీ'గా చేయాలి. మా వూరికి 1 కి. మీ. దూరంలో గనుల్లో నున్నవు రాయి, రంగు రంగుల రాళ్లు ఎగుమతి అవుతాయి. మా వూరికి ఒక లైబ్రరీ అవసరం. మా స్టోరులో సరుకులు సరిగా లభ్యం కావు. పేదలకిది గోరుచుట్టు మీద రోకటిపోటు, మాకు కనీసం న్యూస్ పేపర్ కూడారాదు. ద్రోణాచలం వెళ్ళి కొనుక్కుంటాం. అందువల్ల ఎప్పటి వార్తలప్పుడు తెలుసు కోడానికి ఇబ్బంది. ఊరిలో 2 చేదుడు బావులు, 2 దిగుడు బావులు, 3 బోరింగు బావులున్నాయి. దిగుడు బావుల వల్ల రోగాలేమైనా వస్తే చికిత్సకు అనుపత్రి లేదు. డాక్టరు రాడు. అన్నట్టు మా వూర్లో "సర్వమానవ సమానత్వం" లేదు. బావులు. బోరింగుల దగ్గరకి రావడానికి కొందరిని ఆటకాయిస్తారు, మా వూరి సమస్యల్లో ఇది కూడా ముఖ్య సమస్యే.

సందం ఎస్. ఎ. ఎల్. రవికుమార్, కమలాపురం, కర్నూలుజిల్లా.

బ్రిటన్‌లో మధ్యంతర ఎన్నికలు

లండన్, మే 9:

బ్రిటన్‌లో కొంచెం ముందుగా పార్లమెంటరీ ఎన్నికలకు ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ నిర్ణయంగైకొన్నారు. జూన్ 9 న అంటే నెలరోజుల్లో ఎన్నికలు జరుగుతాయి. కన్సర్వేటివ్ పార్టీకి వాతావరణం అనుకూలంగా ఉన్నదని. ఎన్నికలు జరిగితే అధికార పార్టీయే గెలుస్తుందని ఇటీవల వివిధ సంస్థలు జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ వివరాలు వెల్లడించాయి.

లెక్కప్రకారం ప్రస్తుత మంత్రివర్గం పదవీకాలం మరో ఏడాదికి గాని పూర్తికాదు.

మే 25న మద్రాసులో అపూర్వ సమావేశం

మద్రాసు, మే 9:

మద్రాసు నగరం అవసరాలు తీర్చేందుకు కృష్ణా జలాల్లో కొంత వదులుకోవడానికి అంగీకరించిన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపేందుకు మే 25 న ఇక్కడ జరిగే సమావేశానికి ప్రధాని హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. ఆర్. స్వయంగా ఆహ్వానించారు. మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్యమంత్రులను ఆహ్వానించేందుకు ఇద్దరు కేబినెట్ మంత్రులు అరాష్ట్రాలు వెళ్తున్నారు

నేటినుంచి హోల్ మిల్క్ సప్లయి

హైదరాబాద్, మే 9,

అరుశాతం వెన్నతో కూడిన పాల సరఫరా నేడు నేటినుంచి తిరిగి ప్రారంభమవుతుందని, పాకెట్లపై "హోల్ మిల్క్" అని చిటి అంటించి వుంటుందని పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజరు ఒక ప్రకటనలో తెలిపారు.

మిథాని బస్సు బోల్తా

హైదరాబాదు, మే 9:

ప్రభుత్వరంగ సంస్థ "మిథాని" ఉద్యోగులను తీసుకువెళ్తున్న బస్సు సోమవారంనాడు సుల్తాన్‌బజార్‌లో లారీ ఢీకొనడంతో బోల్తాకొట్టి 15 మంది గాయపడ్డారు. లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు.

ఎన్.టి.ఆర్. వివరణ

(1 వ పేజీ తరువాయి)

చెప్పారు. ఈ కాలనీలో అన్ని వర్గాల వారు కలిసి మెలిసి నివసించేట్లు చూడవలసిందిగా చెప్పామని, ఇకమీదట గ్రామాలలో ప్రత్యేకంగా హరిజన వాడలు ఉండవని ఆయన చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకం

మధ్యాహ్న భోజన పథకం క్రింద పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఆహారం ఇవ్వాలనే విషయమై ప్రముఖుల అభిప్రాయాలు తెలుసుకొంటున్నామని. ఈ విషయమై కలెక్టర్లను గూడా తమ అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పథకం క్రింద ముఖ్యంగా అర్హులైన పిల్లలకే ఆహారం ఇవ్వాలనే ఉద్దేశ్యాన్ని ఆయన వ్యక్తపరిచారు. ఈ విషయమై విద్యా సంవత్సరం ప్రారంభంలోగా ఒక నిర్ణయంప్రభుత్వంగైకొంటుందన్నారు.

పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని తెలిపేందుకు కార్డులను ప్రవేశపెట్టవలసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించవలసిందిగా మహిళా మండలులను కోరడం జరగిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పాఠశాల భవనాల నిర్మాణానికి రు. 9.50 కోట్లు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి ఆ భవనాలను పూర్తి చెయ్యవలసిందిగా ముఖ్యమంత్రి కలెక్టర్లకు సలహా ఇచ్చారు.

రాష్ట్రంలో కొత్త గురుకుల పాఠశాలలకై ప్రభుత్వం వెంటనే రు. 2 లక్షలు విడుదల చేస్తుందని, ఈ పాఠశాలలు జూన్ నుండి పనిచేస్తాయని చెప్పారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ భవనాలు, ముఖ్యంగా నీటిపారుదలశాఖకు చెందిన వాటిని ఇందుకై ఉపయోగిస్తారు.

అంగవికలురు, అనాథలైన విధవలకు వృద్ధాప్య పింఛనులకై అదనపు నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేయబోతున్నట్లు శ్రీ రామారావు కలెక్టర్లకు తెలిపారు.

కాలం, ఖర్చు కలిసివచ్చే ఇళ్లనిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9:

అతితక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో కట్టుదిట్టంగా భవనాలను నిర్మించడానికి ముందుగా తయారుచేసిన కాంక్రీటు భాగాలను ఇక్కడ హరిహం మాడ్యులర్ స్టక్చర్స్ కంపెనీ తయారు చేస్తోంది.

ఈ కంపెనీ పునాదులు, గోడలు, ద్వారబంధాలపై పెట్టడానికి అవసరమైన బిల్లలు, పైకప్పు వాసాలు, పైకప్పు బ్రాకులు వంటివన్ని కాంక్రీటులోనే తయారు చేస్తుంది.

ముందుగా తయారైన ఈ కాంక్రీటు భాగాలన్నిటిలో నిర్మాణకాలం త్వరితంగా జరగడమేగాక, మామూలుగా జరుగుతున్న నిర్మాణపు ఖర్చులో 20 శాతం తగ్గుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్య, పంచాయితీరాజ్ శాఖలలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి రిటైరైన శ్రీ టి. ఎస్. స్వామి అధ్యక్షతన హరిహం మాడ్యులర్ స్ట్రక్చర్స్ సంస్థ నెలకొల్పబడింది.

శ్రీ స్వామి, ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. అశోక్‌నాథ్, సేల్స్ డైరెక్టరు, శ్రీ టి. రఘునాథ్ సోమ గూడా ఈ సంస్థ సమకూరుస్తుంది.

వారం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రెండంతస్తుల చిన్న ఇంటిని నెలరోజుల్లో నిర్మించ వచ్చునని చెప్పారు. ఈ కాంక్రీటు భాగాలతో నిర్మాణం భవనాల వల్ల తరచుగా పెరుగుతున్న నిర్మాణపు ఖర్చులను కూడా తొలగించ వచ్చునని వారు తెలిపారు. అంతేగాక భవన నిర్మాణాలకు కాంట్రాక్టర్లను నియమించవలసిన అవసరం కూడా ఉండదు.

యూరోప్, రష్యా, అమెరికా వంటి దేశాలలో ఇటువంటి కాంక్రీటు భాగాల ద్వారా భవనాల నిర్మాణం అనేక దశాబ్దాలుగా జరుగుతున్నాయి.

ఈ కాంక్రీటు భాగాలతో భవనాల నిర్మాణం వల్ల మన్నిక పెరగడమేగాక మేలు రకమైన, బలమైన, అగ్ని నిరోధక భవనాలను తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో నిర్మించి వచ్చునని వారన్నారు.

ఈ సంస్థ ప్రస్తుతం అంతనగరాలలో సుమారు అయిదు వందల భవనాలను నిర్మిస్తోంది. భవన నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని

తెలుగు దేశం నుంచి రాజీనామాలు

కదిరి మే 9:

అనంతపురం జిల్లా, సల్లమడ నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి, ఆయన అనుచరులు 800 మంది తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

అనంతపురం జిల్లాకు కృష్ణాజలాలు లేకుండా చేయడం, కదిరి శాఖాకాలే కడుపు తీప్రరూపం దాల్చిన ఎలాంటి కడుపు పనులు కల్పించక పోవడం ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధించడం వల్ల నష్టపోయేది ప్రజలే నని ముఖ్యమంత్రి గుర్తించక పోవడం విచారకరమని శ్రీ రామమూర్తి తమ ప్రకటనలో తెలియజేశారు. (కం)

సురక్షితమయిన కుటుంబనియంత్రణ సాధనం అవశ్యకత

న్యూఢిల్లీ మే 9:

సురక్షితమైన, దీర్ఘకాలం పనిచేయగల, అవసరమయితే తిరిగి మార్చడానికి వీలయిన సంతాన నిరోధక సాధనాన్ని పురుషులు లేదా స్త్రీలకు కనుగొనటానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రపంచ ఆరోగ్య విషయాల సమావేశంలో భారత ప్రభుత్వ ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీ బి. శంకరానంద్ సూచించారు. వర్ధమాన దేశాలలో జనాభా పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యిది అవసరమని చెప్పారు.

జెనీవాలో జరిగిన ఈ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శంకరానంద్ స్వచ్ఛంద ప్రాతిపదికపై కుటుంబ నియంత్రణను శక్తివంతంగా అమలు చేయడంద్వారా భారత ప్రభుత్వం జనాభా పెరుగుదల రేటును నిరుడు 2 శాతానికి దిగువనే తగ్గించ గలిగిందన్నారు.

సురక్షితమయిన సాధనాన్ని కనుగొనగలిగితే ఈ ప్రయత్నాలు ఇంకా సమర్థవంతం అవుతాయని, లక్ష్యాలు మరింత చేరువకాగలవని చెప్పారు. వివిధ ఆరోగ్య మంత్రుల సమావేశానికి శ్రీ శంకరానంద్ ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకొన్నారు.

కుష్టువ్యాధి గురించి ప్రస్తావిస్తూ ఈ వ్యాధి నిర్మూలనకు భారత ప్రభుత్వం కమప్రయత్నాలను మరింత పట్టుదలతో సాగిస్తోందని వ్యాధి నిరోధక టీకాలు కనుగొనటానికి జరిగే కృషి వరితం కోసం వేచి వుందని అన్నారు. వివిన్న దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారం ద్వారానే ఆరోగ్య రక్షణ విషయంలో పరస్పరం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు.

ప్రత్యేక ప్రావీణ్యతగల సమితి అనుబంధ సంస్థల మద్దతు సహకారం ధారణకు అవసరమని తెలిపారు.

'గాంధీ' వంటి చిత్రాల నిర్మాణానికి ద్రవ్య సహాయం చేయాలి

న్యూఢిల్లీ మే 9:

"గాంధీ" వంటి ప్రయోజనాత్మక చిత్రాలు ఎక్కువగా తీయడానికి జాతీయ ఫిలిం పరిశ్రమాభివృద్ధి సంస్థ ప్రోత్సాహం ఇవ్వాలని, పెట్టుబడి సమకూర్చాలని పార్లమెంటరీ కమిటీ సూచించింది. గాంధీ చిత్రం విజయవంతంగా నడుస్తున్నందున దేశంలోని వివిధ ప్రాంతీయభాషలలోను 'డబ్' చేసి చూపాలని కోరింది. వీలయినంత ఎక్కువ మంది జనం ఈ చిత్రం చూడటానికి ఈ పద్ధతి వీలుకల్పిస్తుందని అభిప్రాయ పడింది.

ప్రభుత్వరంగ సంస్థలపై ఈ పార్లమెంటనే కమిటీ తమ 15వ నివేదికలో ఈ సూచనలు చేసింది. ఎక్కువ చిత్రాలకు థియేటర్లకు ఈ సంస్థ ఋణ సహాయం చేయాలని తెలిపింది. భారతీయ ఇతిహాసాలు, మహర్షుల జీవితాలు శాస్త్రవేత్తల జీవితాలు చలనచిత్రాలుగా తీయడానికి ఈ సంస్థ ఇంతి వరకు ఎలాటి కృషి చేయలేదని పేర్కొంటించింది. ఈ సంస్థ ఏర్పడ్డాక ఇప్పటివరకు 11 భాషలలో 107 చిత్రాలకు ద్రవ్య సహాయం అందజేసింది, ఇందులో హిందీ 56, బెంగాలీ 16, మరాఠీ 13, కన్నడం 6, మలయాళం 2, తమిళం 3.

అమెరికా అధికారి బహిష్కరణ

ఇస్లామాబాదు, మే 9:

అమెరికా దౌత్య కార్యాలయాధికారి శ్రీ పీటర్ గ్రహంను 48 గంటలలోగా దేశం విడచి వెళ్లవలసిందిగా ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆదేశించింది. ఆఫ్ఘన్ వ్యతిరేక, మత వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఆయనపై ఆరోపణ చేసింది. బ్రిక్ కర్మల్ ప్రభుత్వం వెళ్లగొట్టిన తొలి అమెరికన్ అధికారి ఈయనే.

సభలు-సమావేశాలు

న్యూ వల్లకుంట, రామాలయంలో శ్రీ రమణ భక్త మండలి ఆధ్వర్యాన సాయంత్రం 6.30 నుండి భగవాన్ శ్రీ రమణ మహర్షి యొక్క 38 వ ఆరాధనోత్సవము, 122 మంగళవార సత్సంగ కార్యక్రమము, శ్రీ పెద్దేశ్వర కామరాజుగారి పంతావ సభ కూడా జరుగుతుంది.

తారాపూర్ కర్మాగారంలో ధార్మికశక్తి లీకేజి: లోక్‌సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, మే 9:

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రంలో హానికరమైన ధార్మికశక్తి లీకేజ్ అవుతుండటం వల్ల లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళనను వెల్లడించారు.

తారాపూర్ కర్మాగారంలో ధార్మికశక్తి లీకేజ్ అవుతున్నట్లు, పరిశ్రమ ఆ కేంద్రంలో విద్యుత్ పుట్టాలనే "కోత" పెట్టినట్లు న్యూఢిల్లీ నుండి వెలువడే పత్రికలో వచ్చిన వార్తను శ్రీ బి. డి. సింగ్, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ప్రభృతులు సభదారి దృష్టికి తెచ్చారు.

రూ 3462 కోట్ల చమురు దిగుమతులు

1983-84లో ముడిచమురు, చమురు ఉత్పత్తుల దిగుమతులకుగాను రూ 3462 కోట్లు విదేశీద్రవ్యం ఖర్చవుతుందని భావిస్తున్నట్లు ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ దర్బార్ సింగ్ రాజ్యసభలో చెప్పారు.

పెంబెహైల్ లభించే ముడిచమురు ఎగుమతులు లెక్కలోకి తీసుకున్నా దిగుమతులకు పైవిధంగా ఖర్చవుతుందని ఆయన శ్రీ ఎన్. పి. వెంగళరాయనాయకు చెప్పారు.

1983-84లో మొత్తం 141 లక్షల టన్నుల ముడిచమురు, 65.3 లక్షల పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకోవచ్చు నన్నారు.

ఈ దశాబ్దాంతానికి పెట్రోలియం విషయంలో దేశం స్వయం సమృద్ధమవుతుందని భావించ బడుతోందని మంత్రి చెప్పారు.

గిరిజనుల శ్రేయోరక్షణకు చట్టం సవరణ

గిరిజనుల శ్రేయోరక్షణకు, వారికి ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు భారత అటవీల చట్టాన్ని ప్రభుత్వం సవరించదలచిందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా లోక్‌సభలో చెప్పారు.

సెక్టరీల కమిటి చట్టంలోని ముఖ్యమైన సిఫారసులను పరిశీలిస్తోందని, గిరిజన విధానం వారి ఆర్థిక విషయాలను గిరిజనులకు ఉపాధి అవకాశాలనుకల్పించే సమస్యను దృష్టిలోకి తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

ఈసారి రబీ తరుణంలో రికార్డు స్థాయిలో 4 కోట్ల టన్నులకు పైగా గోధుమపంట పండుతుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ లోక్‌సభలో చెప్పారు.

సగటున రోజూ 2 లక్షల టన్నుల గోధుమలు మార్కెట్‌కు వస్తున్నాయని గోధుమ సేకరణ కూడా జోరుగుతోందని, వర్షాలవల్ల పంట పెద్దగానే నష్టమైందని, గత ఏడాది సేకరణ ధరలకు దెబ్బతిన్న గోధుమలను ప్రభుత్వం కొన్నదని మంత్రి చెప్పారు.

బొగ్గుధరలు పెంచే ఆలోచనలేదు

బొగ్గుధరలను పెంచే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని ఇంధన శాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ రాజ్యసభలో చెప్పారు.

65 మేజర్ ఇరిగేషన్ పథకాలలో 26 మూతపడే అరవ పంచవర్ష ప్రణాళికలో పూర్తవుతాయని ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ రామనివాస్ మీర్ధా లోక్‌సభలో చెప్పారు.

ఎన్ని శంకుస్థాపనలు చేస్తే ప్రజల్లో నమ్మకం అంత తగ్గిపోతుంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9:

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు నదీజలాల పంపిణీపై అందరి అభిప్రాయాలు తెలుసుకొని ఒక రాజకీయ ఒప్పందం సాధించడానికి ముఖ్యమంత్రి కృషి చేయాలని జనతాపార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి సూచించారు. వివిధ ప్రాంతాలు, జిల్లాలకు చెందినవారి ప్రకటనలు, నినాదాలవల్ల ప్రజల మనస్సులలో ఏర్పడిన గందరగోళాన్ని తొలగించడానికి ఇది అవసరమని ఆయన సోమవారం సదయం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు, వివిధజన సమావేశంలో ఈ ఒప్పందాన్ని రూపొందించవచ్చునని, వివిధ ప్రాజెక్టుల ప్రాముఖ్యాన్నిబట్టి వాటికి చేసే బడ్జెట్ కేటాయింపులనుకూడా ఈ ఒప్పందంలో సూచించాలని శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

కృష్ణా జలాలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులను అరేళ్లలో పూర్తి చేయగలమని ముఖ్యమంత్రి ప్రకటించారని, పరిమిత ఆర్థికవనరులతో ఇది సాధించడం సందేహాస్పదమనిఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఎన్ని ఎక్కువ శంకుస్థాపనలు చేస్తే, ఆయనపై నమ్మకం అంతగా తగ్గిపోగలదని శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో అమ్మకూడు, మక్తల్‌వంటి నిరంతర కరువు పీడిత ప్రాంతాలకు సేద్యపు నీరు సమకూర్చేందుకుకర్నాటకలో భీమా ప్రాజెక్టు ఒప్పందం కుదుర్చుకొనే అవకాశాలు గురించి పరిశీలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ రెగ్యులేటర్ మంచి మహబూబ్‌నగర్‌జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూలు శాఖాకాలకు సేద్యపునీరు సమకూర్చాలని, ఇందుకు నీటిని 'లిఫ్ట్' చేసే అవకాశాలు పరిశీలించాలని ఆయన కోరారు.

నంద్యాల మునిసిపల్ చైర్మన్ పదవి తెలుగుదేశం వశం కాకపోవచ్చు

నంద్యాల, మే 9:

నంద్యాల మున్సిపల్ చైర్మన్ పదవి నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి, మహానంది క్షేత్రం ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి తెలుగుదేశం వారెవరినైనా వరిస్తాయా అనేది చూడాల్సిన విషయం.

మున్సిపల్ చైర్మన్ పదవి గురించి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఏమంతగా పట్టించు కుంటున్నట్లు కనిపించడంలేదు. ఆ పార్టీ కౌన్సిలర్లలో ఐకమత్యం లోపించిందని అనుకుంటున్నారు. కనుక ఆపార్టీ వ్యక్తి ఏవరూ అస్థానాన్ని ఆక్రమించలేక పోవచ్చు.

ఇకపోతే నంద్యాల మార్కెట్ యార్డు బోర్డుచైర్మన్ పదవి ఖాళీ అయి దాలాకాలం అయింది. తెలుగు దేశం కార్యకర్తలు మూడు గ్రూపులై ఈ పదవికి పోటీపడుతున్నారు.

శ్రీ దాట్ల రామ్‌గోపాల్ రెడ్డిని బలపరచే వారు కొందరు శ్రీ యాతం వీరారెడ్డిని బలపరచే వారు మరికొందరు శ్రీ కాళ్ల వల్లి వీరయ్య మద్దతుదారులు మరికొందరు ఈ ముగ్గురి విషయంలో విజయం ఎవరిని వరిస్తుందో వేచిచూడాలి.

ఇక మహానంది క్షేత్రం ధర్మకర్తల మండలి పదవీకాలం జూలై ఆరవతేదీ మునియమండగా అప్పుడే దీని అధ్యక్ష పదవికి తెలుగుదేశం శాసన సభ్యులు ఇద్దరు చెరో అభ్యర్థిని బలపరుస్తున్నట్లు వినవస్తోంది. నంద్యాల శాసనసభ్యుడు శ్రీ వండీవరెడ్డి ఈ పదవికి తిమ్మాపురం గ్రామ అధ్యక్షుడు, పార్టీ కార్యకర్త అయిన శ్రీపాణ్యం రామయ్యను బలపరుస్తున్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యుడు శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి తమ బంధువు శ్రీ రామలింగారెడ్డిని బలపరుస్తున్నారు. వీరిలో ఎవరెవరు ఎన్నిక అవుతారో చూడాలి. (కం)

చిన్నవాళ్ళనోళ్ళు కొట్టి పెద్దల్ని మేపేందుకు జి.వో. సవరణ

హైదరాబాద్, మే 9:

ఇంటనగరాల్లో డ్రైవేజి పనులు చేపట్టడానికి 8 కోట్ల రూపాయలు ఖర్చు కాగల పథకం విషయంలో పెద్ద గుత్తస్వాములయిన వ్యాపారులకు సహాయ పడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శాసనసభలో సి.పి.ఎం. నాయకుడు శ్రీ ఎం. ఓంకార్ ఆరోపించారు.

ఈ పథకం రెండేళ్ల క్రితం రూపొందించబడిందని 1982 ఏప్రిల్‌లో దీనికి టెండర్లు పిలిచినా, కొన్ని గుత్త స్వామ్య సంస్థల విషయంలో ప్రభుత్వానికి గల ప్రేమ కారణంగా ఇంకా ఈ టెండర్లను ఖరారు చేయడం జరగలేదని ఆయన చెప్పారు.

1976లో జారీ అయిన ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం ఈ ప్రాజక్టుకు కావలసిన ఆర్.సి.సి. పైపులు రాష్ట్రంలోని లక్షు పరిశ్రమల నుంచే కొనుగోలు చేయవలసి వుండగా పెద్ద పారిశ్రామిక వేత్తలకు సహాయపడేందుకు గానూ ఆ ఉత్తరువును మార్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

ఈ పథకం, టెండర్లు మొదలైన వాటి గురించి అనేక సార్లు శాసన సభలో ప్రస్తావించడం జరిగిందని, ఆ శాఖ మంత్రి శాసనసభ సమావేశం ముగిసేలోగా అంటే 1983 మార్చి 24 లోగా ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఆ హామీని నిలుపుకొనక పోగా ప్రభుత్వ జీవోనాకు నష్టం, బొంబాయికి చెందిన గుత్త స్వామ్య సంస్థ వాల్‌చంద్ గ్రూప్‌కు లాభం చేకూర్చే విధంగా పాత ఉత్తరువును సవరించడానికి కూడా ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.

కొందరు అధికారులు ఈ గుత్త సంస్థలతో కుమ్మక్కు అయినట్లు ఎన్నో సార్లు పిర్యాదుచేసినా ప్రభుత్వం ఎల్లాటి చర్యలూ తీసుకోలేదని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వం ఈ పథకానికి ఏడాది క్రితమే కోటి రూపాయలు విడుదల చేసిందని, అయితే ఈ లాంటి దేవీల కారణంగా టెండర్లను కూడా ఆమోదించడం జరగలేదని ఆయన అన్నారు.

ఇంతకుముందున్న కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఈ వ్యవహారంలో కొన్ని అవకతవకలు జరిగాయని, అందుకే టెండర్లు ఆపామని ప్రకటించింది, అందువల్ల వెంటనే ఈ వ్యవహారంపై తెలుగుదేశం ప్రభుత్వం పరిశీలనజరిపి, లక్షుపరిశ్రమలవారికి న్యాయం చేకూర్చవలసివుందని శ్రీ ఓంకార్ అన్నారు.

సిక్కింలో ఇద్దరు కొత్త మంత్రులు

గాంగ్‌టక్, మే 9:

సిక్కిం కాబినెట్ మంత్రులుగా శ్రీ భీం బహదూర్ గురంగ్, శ్రీ రామ్ లేప్చా సోమవారంనాడు ఇక్కడి ప్రమాణస్వీకారం చేశారు. వీరితో ఈ రాష్ట్ర మంత్రివర్గ బలం ఏడికి పెరిగింది.

గవర్నర్ శ్రీ హోమి జె. టాట్. తల్వార్‌ఖాన్ రాజభవన్‌లో వారిచేత పదవీ, రహస్యగోపన ప్రమాణాలు చేయించారు. ముఖ్యమంత్రి శ్రీ నర్ బహదూర్ భండారీ, ఆయన మంత్రివర్గ సహచరులు, సభాపతి శ్రీ సోనం తెంసింగ్ ప్రమాణస్వీకారానికి హాజరైన వారిలో ఉన్నారు.

శ్రీ గురంగ్‌కు ఆర్థిక, న్యాయ, లెజిస్లేచర్ శాఖలు, శ్రీ లేప్చాకు స్థానిక సంస్థలు, గనులు, జియాలజీ శాఖలు కేటాయించారు.

లోక్‌సభలో హక్కుల తీర్మానం తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 9:

జేకీయాంగ మంత్రి శ్రీ పి. సేతీపై జనతా సభ్యుడు శ్రీ వి దండావతే తెచ్చిన హక్కుల తీర్మానాన్ని లోక్‌సభలో ఉపసభాపతి శ్రీ జి. లక్ష్మణన్ నేడు తిరస్కరించారు.

హక్కుల క్రిందికి రాదని రూలిచ్చారు.

అస్సాం ఎన్నికల సందర్భంగా చేసిన ప్రసంగాలలో రైల్వే మంత్రి శ్రీ పనిఫాన్ బొరా "మావారిని ఒకవేళ మీద పంపితే మీ వారిని ఇద్దరిని మేము పంపుతాం" అని అనలేదని శ్రీ సేతీ సభలో ఇదివరకు చెప్పి ఉన్నారు. దీని మీద ఈ హక్కుల తీర్మానం ప్రతిపాదించబడింది.

దొంగగా మారిన బడిపంతులు

కదిరి, మే 9

బడిపిల్లలకు విద్య ప్రాధమికోన్నత పాఠశాలలో హిందీపండితుడుగా పని చేస్తున్న నాగభూషణం పాఠశాలనేడు వీధిలో ఫక్రుద్దీన్ ఇంట్లో పట్టపగలు ప్రవేశించి రెడియో, నగదు తీసుకుపోతుండగా ప్రజలు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతనిని జ్యుడీషియల్ కస్టడీలో వుంచారు. ఇతను పిల్లలకు పాఠాలు సరిగా చెప్పకపోవడం, దొంగతనాలుచేస్తూ వుంటాడని తెలిసింది. (కం)

వంట చేస్తుండగా గృహిణి మరణం

కదిరి, మే 9:

కుటాగుర్జ గ్రామంలో శివయ్య భార్య సుశీలమ్మ (16) పొయ్యి రాజేస్తుండగా చీరె అంటుకుని గాయపడింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈమెకు ఏడాదిక్రితమే వివాహమయినది. (కం)

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మే 9:

హైదరాబాద్ మార్కెట్‌లో దరలు ఈవిధంగా వున్నాయి:

కియ్యం:	
మసూరి పాతది	రు. 360.00
కొత్తది	రు. 270.00
హంస పాతది	రు. 240.00
హంస కొత్తది	రు. 225.00
సాంబారు పాతది	రు. 355.00
కొత్తది	రు. 270.00
తొవ్వలు తెల్లది	రు. 200.00
పచ్చది	రు. 135.00
మొక్క తొవ్వ లోకల్	రు. 145.00
రాగులు	రు. 126.00
సజ్జలు	రు. 140.00
అముదాలు	రు. 400.00
నువ్వులు	రు. 775.00
మిర్చి మేలిరకం	రు. 520.00
పసుపు కొమ్ములు పొట్టివి	రు. 900.00
ఉల్లిపాయలు	రు. 75.00
దవియాలు	రు. 550.00
బింబిండు	రు. 400.00
వెల్లుల్లి అనకాపల్లి రకం	రు. 245.00
10 కిలోల కూరగాయల ధరలు:	
మిరాలంమండి:	
బంగాళాదుంపలు	రు. 17.00
టమాటాలు	రు. 14.00
బెండకాయలు	రు. 18.00
వంకాయలు	రు. 12.00
పచ్చిమిర్చి	రు. 33.00
హిమాయత్‌గంజ్:	
బంగాళాదుంపలు	రు. 18.00
టమాటాలు	రు. 12.00
గెండకాయలు	రు. 25.00
వంకాయలు	రు. 18.00
పచ్చిమిర్చి	రు. 45.00
పద్దిమండి:	
బంగాళాదుంపలు	రు. 19.00
టమాటాలు	రు. 14.00
బెండకాయలు	రు. 24.00
వంకాయలు	రు. 19.00
పచ్చిమిర్చి	రు. 39.00
పప్పు అరటిపళ్ళు గెలకు	రు. 35.00
మోసంబి వంద	రు. 50.00
పపాయా వంద	రు. 90.00
మామిడిపండ్లు వంద బేనిషాన్	రు. 80.00
రసాలు	రు. 120.00
ఆపిల్ 100	
మహారాజా	రు. 150.00
రాయల్ డెలీషియస్	రు. 230.00
ద్రాక్ష కె.జి. లనాట్ షాహి	రు. 5.00

కోడిగుడ్డు ధరలు

హైదరాబాదు, మే 9,

బొంబాయి మార్కెట్ ధర:

నూటికి రూ. 35.50

హైదరాబాదులో:

కొనుగోలు ధర నూటికి రూ. 31.00

కోడిఅమ్మకంధర నూటికి రు. 32.00

పిల్లల ధర నూటికి రూ. 33.00

ఉపాధికల్పనే ప్రధాన లక్ష్యం: పవార్

కాట్పిన్, మే 9:

ప్రణాళిక ప్రాధమ్యతలను మార్చి, జాతీయ అభివృద్ధి వ్యూహాన్ని మార్చాలని కాంగ్రెస్ (ఎస్) అధ్యక్షుడు శ్రీ శరద్ పవార్ కోరారు. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చి వారికి సంతృప్తి చేకూర్చడమే మన ప్రధాన లక్ష్యం కావాలన్నారు.

కాంగ్రెస్(ఎస్) ఎ.ఐ.సి.సి. సమావేశంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ, ఇంతకాలంగా ఆర్థికాభివృద్ధి మనలక్ష్యంగాను, ఉపాధి కల్పన దానికి అనుబంధంగాను చూడామని, ఈ విధానం వల్ల ప్రయోజనం లేదని తెలియదని, తమకి ఇప్పుడు ఉపాధికల్పనే మన ప్రధాన లక్ష్యంచేసి, వరితంగా ప్రజల కొమగోలుశక్తి పెరిగడం ద్వారాలభించే ఆర్థికాభివృద్ధిని సాధించడం అవసరమని ఆయన అన్నారు. ఆవిధంగా తమపార్టీ విధానంలో మార్పును సూచించారు.

అధిక పెట్టుబడితో కూడిన భారీ పరిశ్రమల వల్ల దుబారా ఎక్కువై, ఉత్పాదకశక్తిని పూర్తిగా వినియోగించుకోడం జరగడంలేదని, వరితంగా విక్యాపనరవస్తువుల కొరత ఎక్కువైందని శ్రీ పవార్ అన్నారు.

కనుక ఇకముందు ఎక్కువ మంది కార్మికులకు పని కల్పించే పరిశ్రమలు స్థాపించి చిన్న తరహా ఉత్పత్తిదారులు, పెట్టుబడిదారులను మనం సృష్టించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికీకరణం చేయాలని చెప్పారు.

అయితే ఎక్కువపెట్టుబడులతో కూడిన భారీపరిశ్రమలమనుగడపూర్తిగానిరాకరించాలనుకోవడం, రక్షణ, ఎగుమతి రంగాల

దక్షిణాది ముఖ్యమంత్రుల ద్వంద్వ వైఖరి: చిన్నారెడ్డి

గుంటూరు, మే 9: ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు రక్షణ ప్రధాన మంత్రి పదవి కావాల్సి పొందడానికి ఒక్కక్కప్రయత్నిస్తూ మంత్రి పదవుల్నిస్తున్నారని కేంద్రం పై వెబ్బలాడ దక్షిణాదిలోని కాంగ్రెసు (ఐ) యేతర ముఖ్యమంత్రులు ద్వంద్వనైతికతను అవలంభిస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెసు(ఐ)అధ్యక్షులు శ్రీ జి.చిన్నారెడ్డి విశదంగా విమర్శించారు.

శుక్రవారం విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపట్ల, కాంగ్రెసు (ఐ) పట్ల అనుసరిస్తున్న వైతరిక వైఖరిని బహిర్గతపరచడానికి ఇటీవలే జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో, కాంగ్రెసు (ఐ) అభ్యర్థుల పట్ల వేరొక్క పద్ధతిలో వ్యవహరించడం గమనించవచ్చునని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో, ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా, కోస్తాజిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలలో, కరువు పరిస్థితి తీవ్రంగాలుంటోందని కన్గిస్తున్నదని శ్రీ చిన్నారెడ్డి అన్నారు. ముఖ్యంగా అనంతపూర్ జిల్లాలో పరిస్థితి చాలా విషమంగా యున్నదని, ఏరువాక పండుగ సంవత్సరం తీవ్ర దుర్భిక్షానికి గురవుతున్నదని, ఎండిపోయిన గడ్డి లభ్యం కావడం లేదని ఆయన తెలిపారు.

కరువు నివారణ కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు పెట్టడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకువలసపోతున్నారని రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితి నుండెన్నడూ తీవ్రత లేదని ఆయన చెప్పారు.

రాయలసీమ ప్రజలు అల్లాడిపోతుంటే ముఖ్యమంత్రులు మంచివారా అని ఎన్నారు. ముఖ్యంగా అనంతపూర్ జిల్లా శ్రీ రామారావు ఎన్నారని సంప్రదాయాలకుండా పాడావిడిగా తెలుగు గంగను ప్రారంభించడంపట్ల శ్రీ చిన్నారెడ్డి ఆశ్చర్యం తెలిపారు. ఈ పథకంలో అనంతపూర్ జిల్లాగుండా కాలువ నిర్మిస్తే వెంటనే రాయలసీమలో కరువు శాశ్వతంగా తీరేదని ఆయన తెలిపారు.

రెండు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రారంభిస్తున్నట్లు, అనంతరం గ్రామస్థాయినుండి కమిటీలను నిర్వాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాస్థాయి రాజకీయ శిబిరాలు నిర్వహించగలమన్నారు.

ఢిల్లీలో వ్రత జిల్లా నుండి ఎన్నిక చేసిన ఒక్కొక్క కార్యకర్తతో 45 రోజుల శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో శిక్షణ పొందినవారు గ్రామ, తాలూకా స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ నివ్వడానికై 10 నెలల జీతంతీసుకొని పని చేయు గలరని శ్రీ చిన్నారెడ్డి అన్నారు. శ్రీ సంజయ్‌గాంధి వర్ధంతి జూన్23నంబర్నాడు దేశవ్యాప్తంగా ఆటల పోటీ నిర్వహించాలని నిర్ణయించినట్లు, హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాలకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పాల ధరను, బస్‌చార్జీలను పెంచడం సామాన్య ప్రజలకు అదనపు భారం కాగలదని ఆయన అన్నారు. కిరోసిన్యం రెండు రూపాయలకు పరిమితం ప్రజలందరికీ విస్తరించాలని ఆయన కోరారు. నేటి క్షీణ పరిస్థితులలో యువజన కాంగ్రెసు కార్యకర్తలందరూ మంచి పర్యత్నాలను విజయవాడ ఐక్యంగా పని చేయాలని శ్రీ చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు. (ఏ)

కరువు ప్రాంతాల పర్యటనకై వచ్చిన కేంద్రబృందం, తిరుపతి ఎస్. వి. విశ్వవిద్యాలయం సెనెట్ హాలులో జరిగిన జిల్లా అధికార అధికారుల సభలో పాల్గొన్న దృశ్యం. ఫోటోలో ఎడమనుండి కుడికి శ్రీ పార్థసారథి, శ్రీ ఎస్.పి. గిరి శ్రీ ఎం. ఎస్. చౌదరి ప్రభృతులు వున్నారు.

ఆర్టీసి సిబ్బందికి పనిభారం పెంచి ఇన్సెంటివ్ తగ్గించారు: చిన్నపరెడ్డి

హైదరాబాదు మే 9:

ఎక్కువ బస్సులను వెయ్యలేక, ప్రయాణీకుల రద్దీని ఎలాగో ఒకలా తట్టుకోడానికి ఆర్టీసీ యాజమాన్యం ప్రవేశ పెట్టిన ఇన్‌సెంటివ్ పథకం ద్వారా కండక్టర్లకు నెలకు ఐదారు వందలు అదాయం వస్తోందంటూ యాజమాన్యం చేస్తున్న వాదం వాస్తవ దూరమని ఆర్టీసి సిబ్బంది, కార్మికుల సమాఖ్య బయలుదేరింది. ఇంత మొత్తం సంపాదించేవారిని వేళ్ళమీద లెక్కించవచ్చునని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. చిన్నప్పరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అదనపు ఆదాయం వచ్చినప్పటికీ సిబ్బంది ఎంతో అదనపు పనిభారాన్ని భరించవలసి వస్తోందని ఆయన అన్నారు. పెద్దపెట్టెకింగ్ బస్సులు ప్రవేశపెట్టినందు వల్ల సిబ్బందిపై పనిభారం 20 శాతం పెరిగిందని. ఇన్‌సెంటివ్ మాత్రం 20 25 శాతం వుండేది. 3.5 శాతానికి తగ్గిందని ఆయన తెలిపారు. ఈ పథకంలో చేసిన మార్పులవల్ల వ్యత్యాసాలు తొలగించడం జరిగిందంటూ యాజమాన్యం చేసిన ప్రకటనలో కూడా వాస్తవం లేదని ఆయనన్నారు. వివిధ రూట్లకు సంబంధించి ఇచ్చే ఇన్‌సెంటివ్ మొత్తం వేరువేరుగా వుంటున్నదని ఆయనన్నారు.

సిబ్బందికి రోజువారీబేటా, డ్రెయివర్లకు పొడువుచేసిన ఇంధనంపై కొంత శాతం ఇస్తున్నామన్న ప్రకటన గురించి ప్రస్తావించి, ఇదేం కొత్తగా ఇస్తున్నది కాదని, అసలు సమస్యను పక్కదారి పట్టించడానికే దీని ప్రస్తావన తెచ్చారని శ్రీ చిన్నప్పరెడ్డి అన్నారు.

మార్చిన ఇన్‌సెంటివ్ పథకం వల్ల సిబ్బంది ఇంతకు ముందులాగానే అంత మని భారాన్ని భరించి ఇన్‌సెంటివ్ మాత్రం తక్కువ తీసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రజలు ఈ పరిస్థితిని అర్థం చేసుకుని సిబ్బందితో కొట్లాటలకు దిగక, ఎక్కువ బస్సులు వెయ్యమని ఆర్టీసీ యాజమాన్యం నేతిని కూచో వాలని ఆయన సూచించారు.

సిబ్బంది కోర్కెల విషయంలో గుర్తించబడిన ఆర్టీసీ సిబ్బంది పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడాన్ని ఆయన ఖండించారు.

"బొగ్గుపులుసువాయువు పెరిగితే హెచ్చు పంటలు"

న్యూఢిల్లీ, మే 9: ప్రపంచంలో బొగ్గుపులుసు వాయువు పెరిగితే దాని వల్ల వాతావరణ శాస్త్రజ్ఞుల ఆందోళన చెందుతున్నారు కాని, వాస్తవానికి ఇది వ్యవసాయదారులకు చాలా లాభకరమని ఒక అధ్యయనంలో తెల్పబడింది.

ఎంటలు అడవులపై బొగ్గుపులుసు వాయువు పెరుగుదల ప్రభావం అనే విషయమై జరిపిన అధ్యయన వివరాలను పరిశుభ్రతకు సంబంధించిన శాస్త్రజ్ఞుల "ఫ్రెస్" అనే పత్రికలో ప్రకటించారు. వారి పరిశోధన ప్రకారం ఈ వాయువు పెరుగుదల వల్ల సాయాచిక్కుడు, జొన్న వంటి పంట దిగుబడులు. ఫ్రెస్, స్వీట్‌గమ్ అనే రెండు అడవిచెట్లు పెరుగుదల బాగా ఉంటాయి, వాటి కలప ఎక్కువంటంటి పెరుగుతుందని వెల్లడించింది.

మొక్కలు ఎక్కువగా బొగ్గుపులుసు వాయువును గ్రహించివేయడంవల్ల వాటి పెరుగుదల, పంట ఎక్కువయింది గాని, వాటిలోని కొవ్వు, ప్రోటీను, పీచు పదార్థం మాత్రం పీచు పాలలేరు అని వారి పరిశోధనలో కనుగొనబడింది. ఉత్తరధ్రువాలలో విశ్వవిద్యాలయానికి చెందిన డా. హ్యూగో రోజర్స్, డా. జోడీ తోమాస్, లాన్స్ బ్రిడ్‌మోర్ జాతీయ లేబరేటరీకి చెందిన డా. గ్రేల్ బింగ్ హామ్ ఈ పరిశోధనలు సాగించారు.

ఇతర ప్రయోగాలవల్లవారుకనిపెట్టిన అంశాలు ధృవపడే పక్షంలో, నేటికి 50 సంవత్సరాలలో ప్రపంచంలో బొగ్గుపులుసువాయువు రెట్టింపయితే పంటలు పెరుగుతాయి.

బొగ్గుపులుసు వాయువు పెరిగినందు వల్ల భూమి ఉష్ణోగ్రత పెరుగుతుందని "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్" వల్ల ప్రపంచ వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంటున్నారు.

అయితే అమెరికన్ శాస్త్రజ్ఞుల అధ్యయనం ప్రకారం దీనివల్ల పంటలు, అడవి వృక్షాలు బాగా పెరుగుతాయి. వీరి ప్రయోగాలలో, మామూలు కన్నా సూదు రెట్లు బొగ్గుపులుసు వాయువు ఉన్న కృత్రిమ వాతావరణంలో మొక్కలను పెంచడం జరిగింది. ఇందులో మొక్కలు నీటిని మెరుగుగానాడుకున్నాయి. కిరణజన్య సంయోజక సామర్థ్యం పెరిగింది. ఆకులు సంపదపడినాయి. సోయా చిక్కుడు మీద దీనిప్రభావం బాగా ఎక్కువగా కనిపించింది.

తెలుగు గంగపై రఘురాంరెడ్డి విమర్శకు వెంకట్రామయ్య జవాబు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మే 9:

మద్రాసుకు కృష్ణాజలాలు మళ్లించే తెలుగు గంగా గురించి గానీ, శ్రీ శ్రీనివాసులు రెడ్డిని గురించిగానీ ఏమాత్రం విమర్శించే హక్కు రఘురాంరెడ్డికి లేదని కర్నూలు మున్సిపల్ వైస్ చైర్‌మెన్ శ్రీ యస్. వెంకట్రామయ్య ఘాటుగా విమర్శించాడు.

శ్రీ రఘురాం రెడ్డి జిల్లా రైతు సంఘ నాయకునిగా చెప్పుకుంటూ వారు రైతులకు ఏమి సాధించారని, జిల్లా అభివృద్ధికి ఏమి కృషి చేశారని ఎం సాధించారని కూడ శ్రీ వెంకట్రామయ్య ప్రశ్నించాడు.

ఏదో శ్రీ రామారావుగారి దయవల్ల "తెలుగు గంగ" ను రాయలసీమకు వరప్రసాదం చేస్తూవుంటే, దానికి తోడు శ్రీ శ్రీనివాసులు రెడ్డి కూడ ఏమాత్రం పక్షపాతం చూపకుండా రాయలసీమకు న్యాయమే చేకూర్చారని. కూడ శ్రీ వెంకట్రామయ్య అన్నాడు.

అయినా అమ్మగారి 35 సం.ల కాలంలో సాధించని ఎన్నోమన కార్యాలు తెలుగుదేశం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే చేపట్టి సాధించింది. అది ఓర్వలేక, ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు, ఇందిరా కాంగ్రీ వారు చేయలేని పనులు ఇతరులు చేస్తుంటే వారికి ఓర్వ్య నశించిందని శ్రీ వెంకట్రామయ్య గారు తెలిపారు.

మద్రాసుకు త్రాగేందుకు నీరు ఇవ్వడం మానవతా ధర్మమని. ఓ మంచి కార్యం జరుపుతూ వుంటే ప్రజలను తప్పుడు తోవలు పట్టించే ప్రకటనలు చేయడంలో అర్థం లేదని కూడ వారు అన్నారు.

అయినా శ్రీ రెడ్డి జిల్లాలో రైతు సంఘ నాయకునిగా వుంటూ ఎంతమంది రైతు సోదరులకు మేలు కలిగించారని? వారు ప్రశ్నించారు.

తెలుగు గంగవల్ల ఒక్క నెల్లూరు జిల్లా మాత్రమే లాభం పొందడంలేదని, కర్నూలు, కడప జిల్లా రైతులు కూడ కొంత మేలుపొందిన వారవుతారని కూడ శ్రీ వెంకట్రామయ్య తెలిపాడు.

కాబట్టి పేపర్లలో ప్రకటనలు చేసే ముందు సీనియర్ నాయకులు కాస్త ఆలోచించి అరోపణలు చేయాలని శ్రీ వెంకట్రామయ్య కోరాడు. అసలు శ్రీనివాసులు రెడ్డిపై రఘురాం రెడ్డికితన కౌన్సిల్ పదవి ఎక్కడ పూడుతుందోఅన్న ఈర్ష్యవల్లనే ఇలాంటి చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని, నిజంగా రైతుల మేలు కోరేవారైతే, జిల్లా అభివృద్ధియే కాంక్షించే వ్యక్తి అయితే, శ్రీ శ్రీనివాసులు రెడ్డి చేపట్టిన ఈ గొప్పపథకం నకు చేదోడుగా వుండి కృషిచేసేవారిని కూడ శ్రీ వెంకట్రామయ్య తెలిపాడు.

కరీంనగర్ జిల్లాలో టీచర్ల పోస్టులకు రాత పరీక్షలు

కరీంనగర్, మే 9:

టీచర్ల ఖాళీలు భర్తీ చెయ్యడానికొత్త అభ్యర్థులకు రాత పరీక్షలు ఈ నెల 15వ తేదీ ఉదయం 9 నుండి 11 వరకు కరీంనగర్ జిల్లా అన్ని కేంద్రాలలోను జరుగుతాయి. ఎంప్లాయిమెంటు ఎక్సేంజిలో పేరు నమోదు అయి, తగిన అర్హతలు కలిగిన వారు ఈ పరీక్ష రాయవచ్చు. ఈ నెల 10 లోగా రు.15 రిజిస్ట్రేషన్ ఫీజు రశీదులతో వికలాంగులను, వెనుకబడిన తరగతుల వారు ఉసుం కట్టనక్కర లేదు. (వి)

తెలంగాణా ప్రజా పార్టీలో చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 9:

తెలంగాణా ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ఇచ్చి తెలంగాణా ప్రజా పార్టీలో చేరుతున్నట్లు స్వాతంత్ర్య యోధుడు, హైదరాబాదు నగరపాలక సంఘ మాజీ కార్పొరేటర్ శ్రీ బోడిశల అంజయ్య ప్రకటించారు.

తెలంగాణా ప్రజల శ్రేయస్సును కాపాడేందుకు పరైన సమయంలో తెలంగాణా ప్రజా పార్టీని స్థాపించినందుకు ఆ పార్టీ కన్వీనర్ శ్రీ ఇబ్రహీం ఖాన్‌ను శ్రీ అంజయ్య అభినందించారు.

తెలంగాణా ప్రజల హక్కులను పరిరక్షించడంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. "అంధ్ర కేసరి", ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలుగు గంగ పేరుతో తెలంగాణా ప్రాంత ప్రజల హక్కులను తమవిలకు ధారాదత్తం చేశారని శ్రీ అంజయ్య ఆరోపించారు.

తెలంగాణా ప్రజా పార్టీలో చేరుతున్నట్లు పార్టీని బలపరిచబలపించిగా ఆయన తెలంగాణా ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు వల్లభనేని మృతికి సంతాపం

హైదరాబాద్, మే 9:

ఆదర్శ ఉపాధ్యాయునిగా రాష్ట్ర ప్రభుత్వ బహుమతిగ్రహీత, జాతీయ ఉపాధ్యాయోద్యమ నిర్మాత శ్రీ వల్లభనేని ప్రభాకరరావు ఆకస్మికమరణం వల్ల కానవసుందరి వద్దుడు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

కోకిలమ్మ - దీపక్, కోణార్క్, అమరావతి, శ్రీదేవి
వజ్రాలూరి పిడుగు - సుభాష్, గోకుల్, మీరాడీలక్స్, చిత్రాంజలి
ఆలయశిఖరం - దేవి, కోణార్క్
తిరుమల, రాజేశ్వర్, మీరా, సత్యం
ఇకనైనా మారండి - సంధ్య 35
ఎమ్.ఎల్.ఎ, ఏడుకొండలు - మేనక
ఖుదలేఖ - పాగల్
రాగమాలిక - వంగం
బంగారుభూమి - జనత్
అభిలాష - అప్సర
ఈనాడు - శ్రీ లక్ష్మీటాకీస్, అమర్
కిరాయి కోటిగాడు - సత్య టాకీస్
అడవిసింహాలు - శాంతి, పారడైజ్.
మనిషికో చరిత్ర - శారద
ముగ్గురు మొనగాళ్లు - వెంకటేశ్, అలంకార్
రెండుజెళ్ళ సీత - సుదర్శన్-70,
రాముడుకాదుకృష్ణుడు - సుదర్శన్ 35
ముందడుగు - సంధ్య 70, అంజలి,
చిలక జోస్యం - సుధా 35
కన్యాశుల్కం - రాధిక

హిందీ:

మైసుందర్ హూన్ - కల్పన
సన్యాసి - పద్మావతి
కప్తీవాడే - జగత్, రామ్
తేరీకసం - యశోదర
చోరీ చోరీ - వెంకటరమణ, సైక్లైన్
లవ్ స్టోరీ - సామ్
ఫ్యాషన్ - పరహీన్, విమల్,
రాజలక్ష్మి, ఆనంద్, అంబ 70, అశ్వ, శ్రీరమణ 70, రాజాడీలక్స్, శ్యామ్, కమల్, అల్కా
డాన్ - తారకరామా
ధర్మాత్మ - సవ్‌రంగ్
మన్-మూజీ - అశోక్
నాస్తిక్ - జియా టాకీస్
ముకద్దర్‌కా సికందర్ - రామకృష్ణ 70
గీత్ - ప్రకాష్
గీతా మేరా నామ్ - సుధాడీలక్స్
ఖాఖీ - లత
విధాత - మిథిలాలెస్
హీరాపేరి - జమ్మూర్, ప్లాజా
తక్ దీర్ - స్వప్న, సత్యరాజ్
ముజ్‌హే బిన్‌తాహై - ప్రభాత్ 35,
డిస్కో డాన్సర్ - మనోహర్
ప్రేమ తపస్య - రామకృష్ణ 35,
అందా కానూన్ - పరమేశ్వరి, సుంజ్,
కామ్‌చోర్ - రాయల్
అవతార్ - దిల్‌షాద్, ప్రశాంత్,
హిమ్మత్‌వాలా - విప్రకాంతి,
నికా - వంతోష్ 70
సమక్‌హాలాల్ - మహేశ్వరి

ఇంగ్లీషు:

ఇండిటిస్ - లిబర్టీ
ది సమెయ్యార్ - కిరాడి
మిస్టర్ బూ! - టిక్కోరి
ఫ్రయిడే ది థిర్టీన్త్ - శ్రీ వినాస
కోప్ అర్ కూక్ - స్టెర్లింగ్
రైడర్స్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్ - ప్రభాత్ 70
గాంధీ - సంగీత్ 70
ది అట్టిసిస్ట్ ఆఫ్ షాహాలిన్ - షాహీన్

మలయాళం:

పీనల్ - రైతహవున్
మధాలస - డ్రీంలాండ్

ఉర్దూ సినిమాలు

తెలుగు:

కోకిలమ్మ - [illegible]
కోకిలే గుర్రాలైతే - [illegible]
వెంకటలక్ష్మి
ప్రేమించి చూడు - [illegible] 70
ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య - సుధా డీలక్స్
అమ్మకోసం - వంగం
మొండి పుటం - గోకుల్
ఇంటికి దీపం ఇల్లాలె - సుభాష్
శ్యామా విజయం - తిరుమల 70
అగ్నిపరీక్ష - సత్యం 70
కోకిలమ్మ - మంజు
అలయశిఖరం - విప్రకాంతి
ఇకనైనా మారండి - అంజలి
రాగమాలిక - రాయల్
చిలక జోస్యం - పారడైజ్
వైవంతోషిమాత - శ్రీ లక్ష్మీటాకీస్
వంసారం సాగరం - కల్పన
ఈతరం మనిషి - బాలాజీ
ఎం.ఎల్ ఏ ఏడుకొండలు - పద్మావతి
అడవిసింహాలు - లత
మరో మాయాబజార్ - సుదర్శన్ 70,
కీర్తి కాంత కనకం - సుదర్శన్ 35, మనోహర్,
బందిపోటు రుద్రమ్మ - ప్రకాశ్
కన్యాశుల్కం - సంధ్య 70
అమావాస్య-చంద్రుడు - వెంకటేశ్
సింహబలుడు - సంధ్య 35
మొనగాడొస్తున్నాడు - జ్యోతి - దీపక్
మైనర్ బాబు - శ్రీనివాస
సత్యం - శివం - మీరా
మొనగాళ్ళకు మొనగాడు - కమల్
రక్తసంబంధం - జనత్

హిందీ:

నయాబాకు - మీరా డీలక్స్
దిల్‌దార్ - సవ్‌రంగ్
జాలీనోట్ - జమ్మూద్
కారాకెటా - లిబర్టీ
అన్ ఈవనింగ్ ఇన్ పారిస్ - దిల్‌షాద్
విజేత - మహేశ్వరి 70
దుల్‌హ బిన్‌తాహై - సంగీత్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి, సత్యరాజ్
పక్ కే షెహజాద - వర్హీన్
లావార్స్ - ప్రభాత్ 35
మేరెనసం - అనంద్
పత్థర్-కి-లకీర్ - రాజా డీలక్స్
ది ట్రైన్ - పద్మ

ఇంగ్లీషు:

గన్‌మెన్ - ప్రభాత్ 70 (1.45)

మలయాళం

మదాలస - కిషోర్
పంపురతి - ప్రభాత్ 70
హేపీవి హ్యాండ్ దిజార్ - అశోక్

4 నెలల్లో ఇళ్లులేని బలహీనవర్గాల వారికి ఇళ్లు: వరంగల్ కలెక్టర్ హామీ

వరంగల్, మే 9:

ఇళ్లు లేనటువంటి బలహీన వర్గాల వారికై దాదాపు వేయి గృహాలను నాలుగు నెలల వ్యవధిలో ప్రభుత్వం కట్టించి ఇస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ వి. పి. జె హరి తెలిపారు.

ఖాళీ స్థలాలు ఇప్పిస్తానని పేద ప్రజలనుండి డబ్బు గుంజి మోసగిస్తున్న కొన్ని సంఘటనలు పట్టణంలో ఇటీవల జరిగినందువల్ల తెలుగుదేశం కేంద్ర పరిషత్ సభ్యుడు శ్రీ రమేష్ బాబు, పట్టణ శాఖ కార్యదర్శి డా. హేమంత్ ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ జె హరిని కలిసి పరిస్థితి వివరించగా అయన పై విధంగా పేర్కొనడం జరిగింది. హరిజన, గిరిజన, వెనుకబడిన కుటుంబాల వారికి నివాస స్థలాలుగా దేవాలయ భూములు కాని నగరంలోని మరే ఇతర భూములని కాని కేటాయించడం జరగదనీ, వారికోసమై నగరం పరిసర ప్రాంతాల్లో యాభయి ఎకరాల స్థలం కేటాయించి, వేయి పక్కా ఇళ్లను నిర్మించే ప్రయత్నంలో ప్రభుత్వం వున్నదని, దీనికోసం వారు హడావుడి పడకుండా ఇవ్వడం చేయవలసిన అవసరం లేదని కలెక్టరు స్పష్టం చేశారు.

ఇళ్ళులేని వారు తమ పేరు, కులము, వయసు, చిరునామా, నెలసరి అదాయము మొదలయిన విషయాల్ని తహశీల్దారు వద్ద నమోదు చేయించు కోవాలనీ, తర్వాత తహశీల్దారు ఆర్. ఐ. లను నియమించి వారిచ్చిన వివరాలు సక్రమంగా వున్నట్లయితే ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని కూడ కలెక్టర్ శ్రీ జె హరి తెలిపారు. (వి)

రాడికల్స్ అరోపణ

వరంగల్, మే 9:

ఇటీవల జరిగిన "వరంగల్ బంద్"లో జరిగిన ఉద్రిక్త సంఘటనలకు పూర్తిబాధ్యులు జిల్లా కలెక్టర్ శ్రీ వి. పి. జె హరి, ఎస్. పి. శ్రీ రామా వతార్ యాదవ్ అని జిల్లా రాడికల్స్ విద్యార్థి సంఘం ఆరోపించింది.

వరంగల్ గోడలపై వెలిసిన వాల్ పోస్టర్లపై వారు ఈ విషయాన్ని పేర్కొన్నారు. బంద్ నాడు నగరంలో అందరూ దుకాణములు మూసివేస్తే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ యాదవ్ బలవంతంగా దుకాణములు తెరిపించారని, వీటి బస్సులు నడిపించారని, దీన్ని కాంతియుతంగా నిరోధించడానికి ప్రయత్నించిన తమపై పోలీసులు అన్యాయంగా దౌర్జన్యాలు జరిపారని వారు అందులో తెలిపారు. వాల్ రాడికల్ విద్యార్థి నాయకుడు శ్రీ కృష్ణాకర్ మ పోలీసులు హన్మకొండ రోడ్డుపై అమానుషంగా, స్పృహ తప్పి పోయేలా కొట్టారని కూడ వారు తెలిపారు.

ఈ వాల్ పోస్టర్ లో మరో కొత్త విషయంకూడా తెలుస్తుంది. పోలీసుల ఎదురు కాల్పుల్లో మరణించిన రాడికల్ యూత్ లీగ్ నాయకుడు శ్రీ హరిభూషణ్ ప్రముఖ సారా కంటాక్టర్ శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి అతని అనుచరుడు ఎర్రదాబు కలిసి చంపించారని వారు ఆ పోస్టర్లో వ్రాశారు. సర్పంచేతర కాలూకాలో వారు జరుపుతున్న అమానుషాలని, దౌర్జన్యాలనే, శ్రీలపై వారు జరుపుతున్న సామూహిక మాన భంగాలను తీవ్రంగా ఖండిస్తూ ఎదురు తిరగటం తో వారు శ్రీ హరిభూషణ్ మ తుంపించారని వారు ఆరోపించారు.

బంద్ లో కండక్టర్ శ్రీ పశార్ గాయపడి నందుకు విచారాన్ని వ్యక్తం చేశారు. (వి)

ఆర్. టి. సి. లో మే డే

వరంగల్, మే 9:

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. వరంగల్ బస్టాండులో మే దినోత్సవం జరిగింది. పథకు స్టేషన్ మేనేజర్ శ్రీ జి. జేమ్స్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు చక్రపాణి, లక్ష్మయ్య, ఎం. ఎ. బేగ్ ప్రభృతులు మే దినోత్సవము గూర్చి, పారిశ్రామిక విప్లవము గూర్చి ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆర్. టి. సి. కి చెందిన నాలుగు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

కళాసీ యూనియన్

వరంగల్ బస్‌స్టాండ్‌లో స్టేషన్ మేనేజర్ శ్రీ జి. జేమ్స్ (కళాసీ యూనియన్)కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ లైసెన్స్ కళాసీ ఉద్యోగుల్ని కార్పొరేషన్ దాస్య విముక్తి నెంట్ చేయాలనీ వారికి బట్టలనుకూడ సమకూర్చాలనీ ఆ కళాసీల్లో అకస్మాత్తుగా ఎవరైనా చనిపోవటం జరిగితే వారి కుటుంబంలోని వ్యక్తికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరారు. (వి)

ఆర్. టి. సి. లో మే డే

వరంగల్, మే 9:

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. వరంగల్ బస్టాండులో మే దినోత్సవం జరిగింది. పథకు స్టేషన్ మేనేజర్ శ్రీ జి. జేమ్స్ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు చక్రపాణి, లక్ష్మయ్య, ఎం. ఎ. బేగ్ ప్రభృతులు మే దినోత్సవము గూర్చి, పారిశ్రామిక విప్లవము గూర్చి ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆర్. టి. సి. కి చెందిన నాలుగు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

ఉచిత వైద్యసేవా సలహా కేంద్రం

వరంగల్, మే 9:

వరంగల్ కిషమీపంలో వున్న పెద్దమ్మ గడ్డలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ వారి సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహింపబడే డా॥ అంబేద్కర్ ఉచిత వైద్యసేవా-సహాయ కేంద్రాన్ని డా॥ శ్రీ గోపీనాథ్ ప్రారంభించారు. అర్థికంగా వెనుక బడిన హరిజన సోదరులంతా ఉచితంగా ఇక్కడ వైద్య చికిత్స పొందవచ్చనీ, అవసరమయితే ఇక్కడి డాక్టర్లు రోగులను నివాసులకు కూడ చూపుతారని ఆయన అన్నారు.

ఆర్. ఎస్ ఎస్. జిల్లా సంఘచాలక్ శ్రీ పి. వి. కతకోపాధ్యాయులు ప్రసంగించారు.

ఆర్. ఎస్. ఎస్. విభాగ్ కార్యవాహ శ్రీ రేవా కోటేశ్వరరావు, డా. శ్రీ వేదుల సత్యనారాయణమూర్తి ప్రసంగించారు. ఈ కేంద్రంలో డాక్టర్లుగా శ్రీయుతులు డా. రాజేశ్వరరావు, డా. క్లెమెంట్ డా. రమణమ్ మరియు డా. శ్రీమతి అరుణ పని చేస్తున్నారు.

వక్తకు శ్రీ పేర్ల అయ్య అధ్యక్షత వహించారు. (వి)

సెంట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ కార్యవర్గం

హైదరాబాదు, మే 9:

సెంట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైంది.

గౌరవ కార్యదర్శి శ్రీ కె. పట్టాభి రామయ్య, గౌరవ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. బిట్టయ్య కోశాధికారి బిషప్. కె. విజయ్‌రత్నం కమిటీసభ్యులు డా. వి. మదన్ మోహనరావు శ్రీ వి. ఈశ్వరరావు శ్రీ ఎం. సుధాకారరెడ్డి, డా. వి. వి. మద్దూరాయుడు, శ్రీమతి అబిదాబేగం శ్రీ లాకర్ వి. హనుమప్రసాద్‌ను శ్రీమతి కాన్ ప్రసాద్‌ను కమిటీ సభ్యులుగా గవర్నర్ నియమించారు.

కర్నూలు జిల్లా పరిషత్ ఎన్నికలు

కర్నూలు, మే 9:

కర్నూలు జిల్లా పరిషత్ ఎన్నికలు ఈ నెల 15 తేదీ ఉదయం 9 నుండి 11 వరకు జరుగుతాయి. ఎంప్లాయిమెంటు ఎక్సేంజిలో పేరు నమోదు అయి, తగిన అర్హతలు కలిగిన వారు ఈ పరీక్ష రాయవచ్చు. ఈ నెల 10 లోగా రు.15 రిజిస్ట్రేషన్ ఫీజు రశీదులతో వికలాంగులను, వెనుకబడిన తరగతుల వారు ఉసుం కట్టనక్కర లేదు. (వి)

కనీస సదుపాయాలు లేని నంద్యాల పారిశ్రామికవాడ

నంద్యాల, మే 9:

నంద్యాల పారిశ్రామికవాడలో కనీస సదుపాయాలు లేవని పారిశ్రామికులు ఫిర్యాదు చేస్తున్నారు.

పరిశ్రమలను అతిముఖ్యమైన నీరు ఇక్కడి బాలినంతగాలేదని, లైట్లు వెలగడంలేదని, రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు లేవని, టెలిఫోన్లు పనిచేయడం లేదని వీరు చెపుతున్నారు.

పారిశ్రామికవాడలో వీధి దీపాలున్నా అవి వెలుగవు. అందువల్ల సమయపూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్లే కార్మికులు అల్లు ఇబ్బందిగా వుంది.

ఈ పారిశ్రామికవాడలో పారిశ్రామిక ప్రోత్సాహక సదుపాయాలుకల్పించే ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారిభవనం ఒకటి వుంది. అందులో ఒక అధికారి, ఒక క్లర్కు, ఒక మెకానిక్ పనిచేస్తున్నారు. వీరంతా పారిశ్రామికవాడ అభివృద్ధికి ఏం పాటుపడుతున్నారో అర్థం కావడం లేదని పారిశ్రామికులు ఫిర్యాదు చేస్తున్నారు. పారిశ్రామిక వాడలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవీ చేపట్టక పోయినా, మెయింటెనెన్స్ బాధ్యతగా ఒక్కొక్క పరిశ్రమనుంచి నాలుగైదు వందల రూపాయలు వసూలు చేస్తున్నారని వీరు చెపుతున్నారు. అంతే కాకుండా కొందరు యజమానులు తమ స్థలాలు, భవనాలు వాయిదాలను పూర్తిగా చెల్లించినా వారి పేరిట అని ఇంతవరకూ రిజిస్టర్ చేయలేదని కూడా తెలిపారు.

ఈ పారిశ్రామికవాడలో 30 పరిశ్రమలున్నాయి. 600 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో చాలా యితీగా వ్యాపారంచేసేవారే ఎక్కువ మందివున్నా కొందరు పరిశ్రమలుమూసి, ప్రభుత్వం కేటాయించే ముడిసరుకులు లాభాలకుఅమ్ముకుంటున్నవారూవున్నారు. ప్రభుత్వసంస్థ అధికారులు వీరిపైకూడా ఏమీ చర్య తీసుకున్నట్టులేదు. అసలు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఆఫీసు కూడా ఇక్కడ దండగ అంటున్నారు. ఈ ఆఫీసులో జీతభత్యాలు వగైరాలకు ఏటా 50 వేల రూపాయలు ఖర్చవుతున్నట్లు రికార్డులు చెపుతోంది.

కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అయినా ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలూ తీసుకోవాలని పారిశ్రామికులు కోరుతున్నారు.

రాజధానిలో వర్షంతో చల్లబడ్డ వాతావరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9:

గత కొద్ది వారాలుగా మండిపోతున్న ఎండలకు విల్లడిల్లుతున్న రాజధాని వాసులకు ఆదివారం సాయంత్రం అకస్మికంగా కురిసిన కొద్దిపాటి వానజల్లులు ఎంతో ఊరట కలిగించాయి. ఉరుములు, మెరుపులతో పెద్ద అర్భాటంగా మొదలయినప్పటికీ 0.9 మిల్లిమిటర్ల వర్షం మాత్రమే కురిసింది. అయినా జంట నగరాలలో వాతావరణం చల్లబడిపోయింది. ఆదివారం నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 38 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 26 డిగ్రీలు నమోదయినట్టు వాతావరణ పరిశీలక కేంద్రం తెలిపింది. గాలిలో తేమ 96 శాతంవరకూ ఉంది.

ఖమ్మం జిల్లా బి.జె.పి. కన్వీనర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9:

భారతీయ జనతాపార్టీ ఖమ్మంజిల్లా కన్వీనర్‌గామేడపల్లికి చెందిన శ్రీ దారావు నేని కోటేశ్వరరావును పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. వి. చలపతిరావు నామినేట్ చేసినట్లు వార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీఖందాడు దత్తాత్రేయ ప్రకటించారు.



యముడన్నా భయం లేని పాలడైరీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు

కర్నూలు, మే 9:

కర్నూలు పట్టణంలో పాలకొరతతో పాటు అధికారుల నిర్లక్ష్యం కూడా విపరీతంగా పెరిగిందని, ముఖ్యమంత్రి భయంవుంటే అధికారులు ఇంతనిర్లక్ష్యంగా వుండేవారా? అని కర్నూలు జిల్లా హరిజన, క్రైస్తవ సంఘం అధ్యక్షులు శ్రీ పానుగంటి ప్రశ్నించారు.

ప్రయివేటు పాలవ్యాపారుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా అభివృద్ధి చెందుతుంటే ఈ ప్రభుత్వ పాలవ్యాపారం ఎందుకు దివాలా తీస్తుందని వారు సూటిగా ప్రశ్నించారు?

ఈ జిల్లాలో జరిగిన అనేక అక్రమాలకోణాలు ఏమయ్యాయి?

సాంఘిక సంక్షేమంలో జరిగిన లక్షల కుంభకోణంపై ఖిన్నంగా దర్యాప్తు చేయించవచ్చుగదా? అని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమ అధికారులు అవినీతి వలయంలో చిక్కుకున్నా వారి అక్రమాలు బహిరంగంగా సాగుతున్నా ముఖ్యమంత్రి ఆ శాఖపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంలో వారి వుద్దేశం ఏమిటని సూటిగా ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రజల విషయం పట్టించుకోవడం లేదని, కర్నూలుజిల్లా, హరిజన గిరిజన క్రైస్తవ అధ్యక్షులు, శ్రీ జాన్ మోసెస్ పానుగంటి విమర్శించారు. ఎప్పుడూ తాను తనపార్టీ, తనసహచరుల్లు అభివృద్ధికే శ్రీ రామారావు ఎక్కువగా పాటుపడుతున్నారని శ్రీ పానుగంటి విమర్శించారు.

ఆదోనిలో పాత బస్సు స్టాండుకు బస్సులు రావాలని విజ్ఞప్తి

ఆదోని, మే 9:

ఆదోనిలో కొత్త బస్సు స్టాండు నగరానికి దూరాన వుండటంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాక నూతన బస్సు స్టాండు ఇంకా అభివృద్ధి కావలసి వుంది. అందుచేత ప్రజలకు సౌకర్యముగా వుండటానికి వచ్చి పోయే బస్సులు పాత బస్సు స్టాండు మీదుగా రావాలని ఆదోని జనతా పట్టణ శ్రీ యస్. ప్రకాశ్ జైన్ విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ ఏ. బుద్ధిన్న, శ్రీ వరమేశన్న, శ్రీమతి హనుమంతమ్మలను తెలుగు దేశం పార్టీలో చేర్చుకొన్నట్లు యం, యల్. ఏ శ్రీ జైన్ మా విలేకరితో అన్నారు.

50కి.మీ. పరిధిలో ప్రయివేటుబస్సులు నడపాలని విజ్ఞప్తి

ఆంధ్ర వర్కర్ రోడ్డు రవాణా సంస్థ 50 కి. మీ. పరిధిలో ప్రాంతాలకు బస్సులు నడుపుటవలన నష్టం వస్తే ఆ రూట్లు ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తే వక్రమంగా నిర్వహిస్తాయని మాజీ ఎం ఎల్. ఎ. శ్రీ టి. టి. ఎల్. తిమ్మయ్య అన్నారు.

యం. జి. భద్రయ్య, టి. వి. యన్. వంటి ప్రయివేటు సంస్థలు బస్సులను వక్రమంగా నడుపుతున్నాయి.

ప్రయోగాత్మకంగా దీన్ని రాయలసీమ ప్రాంతంలో అమలుచేసి, తర్వాత ఇతర ప్రాంతాలకు వర్తింప చేయవచ్చునని, అప్పుడు రాష్ట్ర రవాణా సంస్థకు, ప్రయివేటు సంస్థలకు ఆరోగ్యకరమైన పోటీ వుంటుందని, అప్పుడే రాష్ట్ర రవాణా సంస్థ సమర్థత పెరిగే సూచనలుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.

జమ్మలమడుగులో ఎరుకల నివాస ప్రాంతంలో వసతులు

జమ్మలమడుగు, మే 9:

గ్రామంలో ఎరుకుల కుటుంబాలు నివసించే ప్రాంతంలో రోడ్డు, వీధి దీపాలు, త్రాగే నీరు వసతులు కల్పించాలని పట్టిడీ ఋణాలు మంజూరు చేయాలని, కోరుతూ పంచాయతి సర్పంచు శ్రీ సి. వి. శేషరావు, పంచాయతీ సమితి సభ్యుడు శ్రీ జి. వెంకటయ్య ఒక ప్రకటన చేశారు. కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వరాదని, ఎరుకల కుటుంబాలే రోడ్లు వేసుకునే విధం కల్పించాలని, హరిజన వాడలో చవక ధరల డిపో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో పెండేకంటి పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 9:

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఈ నెల 10 వ తేదీన ఇక్కడకు వస్తున్నారు. ఆదివారం అయిన కొడింగల్ వెళ్లి అ రాత్రికి ఇక్కడకు వస్తారు. ఈ నెల 12 వ తేదీన శ్రీ వెంకటసుబ్బయ్య విజయవాడ వెడతారు. ఆయన 14 వ తేదీన ఇక్కడికి వచ్చి, ఇక్కడనుండి కర్నూలు వెడతారు.

అన్నం పెట్టి అప్పులపాలయిన బీద విద్యార్థి హాస్టల్ వార్డెన్

కర్నూలు, మే 9:

అవినీతికి నిలయమైన సాంఘిక సంక్షేమశాఖను మాత్రం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఏమాత్రం లెంగతీసుకోలేకపోయారని, అయిన సింహమై గర్జిస్తున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని కర్నూలులో పేదల విద్యార్థుల హాస్టల్ నడుపుతున్న శ్రీ దేవవరం తెలిపారు.

శ్రీ దేవవరం కోట్ల మెమోరియల్ బోర్డింగ్ హోంకు గత 10 సం.లనుండి వార్డెన్‌గా పనిచేస్తున్నారు. గతంలో ఈ హాస్టల్ కరస్పాండెంట్‌గావున్న పి. రాజన్న బోర్డింగ్ హోం నిధులు దుర్వినియోగం చేశాడన్న నేరంపై తొలగించబడ్డారు. ఆ స్థానంలో హాస్టల్ వార్డెన్ కరస్పాండెంటు పదవుల రెండింటికి శ్రీ దేవవరాన్ని యస్.టి.పి సి. సంస్థ నియమించింది. వారి పుత్రుడ్ని పేరకి తాను 82.88 వరకునకు అన్ని మతాలకుచెందిన 60 మంది బీద విద్యార్థులకు హాస్టల్ వడిపారని, తానే స్వయంగా అన్ని అర్హులు తనిచి హాస్టల్ నడుపుతున్నట్లు, సాంఘిక సంక్షేమశాఖవారికి, విద్యాశాఖవారికి కూడా శ్రీ దేవవరం తెలియజేశారు.

సాంఘిక సంక్షేమశాఖ అధికారులు కోట్ల బోర్డింగు హోంను సందర్శించలేదు. గ్రాంటు విషయంలో కూడ ఏమాత్రం సహాయం చేయలేదు.

తానే నిజమైన కరస్పాండెంట్ వార్డెన్ అని గ్రాంట్లు వెంటనే ఇవ్వమని కోర్టు వారు కూడా ఆ శాఖవారికి ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు.

60 మంది బాలురకు అన్నం పెట్టి నందువల్ల వారికి అప్పులు ఎక్కువ అయాయని! ఆ అప్పులు తీర్చకపోతే తన జీవితం దుర్భరం అవుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం వారు వెంటనే తనకు న్యాయం చేకూర్చి తనకు కాలసిన బకాయి వెల్లించాలని శ్రీ దేవవరం విజ్ఞప్తి చేశారు. (కం)

పరిశ్రమలపై అన్ని కంట్రోళ్లు తీసివేయలేము: ప్రధాని

బొంబాయి, మే 9:

దేశంలో పరిశ్రమలపై కంట్రోళ్లన్నిటిని తీసివేసే సావకాశంలేదని, మధ్యంతర ఎన్నికలు జరిపే ప్రశ్నే లేదని ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

బొంబాయి నుండి వెలువడే ఒక పక్ష పత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో ఆమె యింకా యిలా తెలిపారు.

"విదేశాలను శీఘ్రగతిగా పరిష్కరించే దృష్ట్యా పారిశ్రామిక సంబంధాలను బట్టాన్ని హేతుబద్ధం చేయాలని ప్రభుత్వం శ్రద్ధాసక్తులతో వుంది.

కొన్ని పరిస్థితులలో పరిశ్రమలపై వున్న చాలా కంట్రోళ్లనుతొలగించడం సులువే అవుతుంది. అయితే అన్ని కంట్రోళ్లను తొలగించే ప్రశ్న లేదు.

పరిశ్రమల రంగంలో మొత్తం మీద తిరోగతి వుందని నేను అంగీకరించను.

శివార్లలో దొంగతనాలు పోలీసుల నిర్లక్ష్యం

తూప్రాన్, మే 7:

తూప్రాన్ గ్రామశివార్లలో రోడ్డుపై వెళ్లే వాహనములను ఆపి ప్రయాణీకులవద్దనున్న డబ్బును, గడియారాలను దొంగలు దొచుకుంటున్నారు. ఏ వస్తువు లేకపోతే బాటిలతో కొట్టుతున్నారు పోలీసు ఆఫీసర్లు ఎలాంటి చర్యలు తీసుకొనడం లేదు. తూప్రాన్ కాలనీకి బస్సు ఎప్పుడు చూసినా తాటిచెట్ల వద్ద ఉంటాయి. అల్లాపురం గ్రామసమీపములో నాదారం వాస్తవ్యుడు మోటారు సైకిల్‌పై పోతూవుండగా ఆపి అతని వద్ద ఉన్నడబ్బు గడియారాన్ని తీసుకుని అతని తలపై పెద్దగాయంచేసి పారిపోయారు. ఇన్నిజరుగుతున్నా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు

సింగరేణి కార్మికుల మెరుపు సమ్మె

కొత్తగూడెం, మే 9:

కొత్తగూడెం డివిజన్‌లోని సింగరేణి బొగ్గుగని కార్మికులు 8500 మంది గత శుక్రవారంనుంచి మెరుపు సమ్మె జరుపుతున్నారు.

6 బి గనిలో పిల్లర్‌గా పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదానికి గురికాగా అతనికి చికిత్సచేసి మళ్లీ పిల్లర్‌గానే పని చేయడానికి గనియాజమాన్యం పంపింది. అయితే పనివారి సంఘం ఇదివరకు అనుసరించిన పద్ధతి ప్రకారం అంటికి గని వెలుపల పని ఇవ్వాలని పట్టుబట్టింది. యాజమాన్యం అందుకు నిరాకరించడం ఈ సమ్మెకు కారణమైంది.

అన్న పంపిన బియ్యం ఏవి?

సంద్యాల, మే 9:

తగాదివారు పేదలకు "అన్న" పథకంక్రింద 2 రూపాయలు బియ్యం సంద్యాల తాలూకా తమ్మడపల్లె గ్రామంలో మాత్రం పంపిణీ కాలేదు.

ఇది పేదలే ఎక్కువగా వున్న గ్రామం, ఈ గ్రామంలో పేదలకిచ్చే అంత్యోదయ కార్డులు 270, పై తరగతి వారికిచ్చే పసుపు పచ్చ కార్డులు 30 పంపిణీ అయ్యాయి. గ్రామ జనాభా 2 వేలు

ఉగాదినుంచి బియ్యం బొకగా దొచుకుతాయనీ, నూకల జావకు, బొన్న రొట్టెలకు వ్యస్తి చెస్తే హాయిగా వరి అన్నం తినవచ్చని గ్రామ ప్రజలు ఉవ్విళ్లూరారు. ఈ ప్రాంతంలో అన్న చోట్ల పట్టిడీ బియ్యం పథకం జయప్రదమైంది. ఒక్క తమ్మడపల్లెలో తప్ప.

ఈ గ్రామంలో హరిజన చెంచన్న అనే హరిజనుడికి రేషన్షాపు అధికారులు బొక డిపో మంజూరు చేశారు. అయితే ఆర్థిక ఇబ్బందులవల్ల ఈ హరిజనుడు విక్రయవస్తువులు నూనెలు సకాలంలో తీసుకువెళ్లి పంపిణీ చేయలేక పోతున్నట్లు తెలిసింది. ఇతనికి అగిన ఆర్థిక సహాయం సమకూర్చి పంపిణీ సక్రమంగా జరిగేట్లు చూస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు

ఇది ఇలా వుండగా, సంద్యాల పట్టణంలోను, తాలూకాలోని కొన్ని గ్రామాల్లోనూ బొక బియ్యాన్ని దుకాణదారులు బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని అధిక లాభాలు గడిస్తున్నట్లు తెలుస్తోంది ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ప్రజలు కోరుతున్నారు. (కం)

స్వాతంత్ర్యోద్యమాన్ని పత్రేజంచేసిన భగవద్గీత

విజయవాడ, మే 8: స్వాతంత్ర్యోద్యమ నాలలో జాతిని ఉత్తేజంకలిగించిన భగవద్గీత స్వాతంత్ర్యానంతరం సామాజిక మార్పుకు కారణం చేయలేదని మార్క్సిస్టు తత్వవేత్త శ్రీ దిలీప్‌బోస్ పేర్కొన్నారు.

శుక్రవారంనాడిక్కడ ప్రెస్ క్లబ్‌లో మార్క్సిజం— భగవద్గీత అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

భగవద్గీత స్వాతంత్ర్యోద్యమానికి ఎంతో ప్రేరణయిచ్చిందని ఆయన పొరపాటుగా నివరించారు. బంకించంద్రుడు, అరవిందుడు, తిలక్, గాంధి ప్రభృతులు గీతలోని శ్లోకాలనుండి ఉత్తేజం పొందారనీ, ఖుదీరామ్ వంటి వారెందరో భగవద్గీతను చేతబట్టుకుని ఉరికంబం ఎక్కారనీ, మరణించేది శరీరమే కాని ఆత్మ కాదనే గీతాబోధ వారిలో తెగింపును కలిగించిందనీ, నిష్కామకర్మసిద్ధాంతం వారిని బ్రిటిష్ దురహంకారపాలనపై పోరాటానికి ధైర్యోత్సాహాలను కలిగించిందని శ్రీ బోస్ వివరించారు. ధర్మ సంస్థాపనకు మరల మరల అవతరిస్తానని గీతాకారుని ప్రవచనం భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షకు పురిగొల్పిందన్నారు. అయితే గీతాకారుడు ప్రవచించిన వాతావర్ణ వ్యవస్థ స్వాతంత్ర్యానంతర కాలంలో సామాజిక మార్పుకు అవరోధంగా నిలిచిందని ఆయన అన్నారు.

కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. ఉపేంద్రబాబు అధ్యక్షత వహించారు.

తె.దే. కుయుక్తులతో రామయ్య రాజీనామా

గుంటూరు, మే 9: గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సక్కుర్తి రామయ్య కాంగ్రెస్ (ఐ) పార్టీకి రాజీనామా పత్రం మాజీ శాసనసభ్యుడు శ్రీ సోమేపల్లి సోమయ్యకు విస్మయం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్‌లో అధికసంఖ్యాబలం ఇందిరా కాంగ్రెసుకు ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ కుయుక్తులకు లోనయి శ్రీ రామయ్య రాజీనామా చేశారని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిల్లాపరిషత్‌లను రద్దుచేయకోవడానికి తెలుగుదేశం నీతి బాహ్యమయిన చర్యలకు తలపెట్టుతున్నదని, అలాంటి చర్యల వల్లనే కొన్ని పరిషత్‌లను వశం చేసుకోగలిగిందని శ్రీ సోమయ్య విమర్శించారు. పార్టీ మారిన్నిడులను నిరోధిస్తామని వాగ్దానం చేసిన తెలుగుదేశం అటువంటి పార్టీ మార్పులను ప్రోత్సహించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపకుండా పార్టీ మార్పిడులను తెలుగుదేశం ప్రోత్సహించడం శ్రీ సోమయ్య విమర్శించారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన కిలో రెండురూపాయల బియ్యం పథకం ఆచరణలో విఫలమయిందని ఆయన విమర్శించారు. నెలకు కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇవ్వలసి ఉన్నప్పటికీ గత నెలలో రెండు కిలోల బియ్యం కూడా అందని కుటుంబాలు కూడా ఉన్నట్లు అధికార నివేదికలో తెలుపుతున్నాయని శ్రీ సోమయ్య అన్నారు. (వి)

టీవీలో ఈరోజు

భాగ్యవిధాత, డాక్యుమెంటరీ పాటలు -కనకవల్లి నాగేందర్, గ్రామగుడి ఎదుట కర్మాగారం. షాద్ మీరాజ్ ప్రత్యేక కార్యక్రమం. భారతీయ కార్యక్రమం.

40 వేలబయోగ్యాస్‌ప్లాంట్లు కె. వి. ఐ. సి. లక్ష్యం

బొంబాయి, మే 9: బయోగ్యాస్ ప్లాంట్లను, కమ్యూనిటీ ప్రాజెక్టులలోగాక, విడిగా కుటుంబాల కోసం వెలకట్టేందుకు ప్రాధాన్యమిస్తూ భారీ గ్రామోద్యోగకమిషన్ తన కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తున్నది.

గ్రామీణ ప్రాంతాలలో, విడిగా కుటుంబాలకు లభ్యమయ్యే ఏడాది ఆఖరుకు 40 వేల బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, యీ సంస్థ లక్ష్యంగా పెట్టుకొనింది. కమ్యూనిటీ ప్లాంట్‌కంటే కుటుంబాలకు ఉద్దేశించి బయోగ్యాస్ ప్లాంట్లు ఎక్కువగా విజయవంతం కావడంతో, యీ విధమైన మొగ్గు చూపటానికి కారణం అయింది. కమ్యూనిటీ ప్లాంట్లు, సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాలు ఇబ్బందులూ, ఒత్తిడులూ ఎదుర్కొనవలసి వుంటుందని భారీ గ్రామోద్యోగ కమిషన్ గౌరవాధ్యక్షుడు డైరెక్టర్ శ్రీ పెచ్. ఆర్. శ్రీనివాసన్ పత్రికలవారితో అన్నారు.

గత ఏడాది సాముదాయక ప్లాంట్లు కమ్యూనిటీ ప్రాజెక్టులఆధారిత బయోగ్యాస్ ప్లాంట్లు 12 నిర్మించగా 15 వేల విడికుటుంబాలకు బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణం జరిగిందని శ్రీ శ్రీనివాసన్ తెలిపారు.

స్త్రీపై 4 గురు అత్యాచారం

నెల్లూరు, మే 9: ఈనెల 2వ తేదీన ఆత్మకూరు దగ్గరలోని నెల్లూరు పాలెంలో ఒక యువతిని విద్యావంతులైన నలుగురు దుండగులు నానాభంగం చేసినట్లు తెలియవచ్చింది.

ఆ సమయంలో ఇంటిలో ఆమె భర్త లేదనీ ఆమె కేకలు వేసినా చుట్టుప్రక్కల వారు ఎవరూ అడ్డుకొనటకు రాలేదని కూడా తెలుస్తున్నది.

నూతాల సుధాకర్, భాదుపస్వామిలను పోలీసులు అరెస్టు చేశారు. శ్రీనివాసులు రెడ్డి, వెంగయ్యలు రెడ్డి అనేవారు ఇద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. సాంబశివరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇటువంటి అత్యాచారాలు ప్రజలను తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. (వి)

నూతన నటీనటులకు మంచి అవకాశం

(కొత్త, పాత నటీనటులుంటే మాచే (చంద్రశ్రీ ఫిల్మ్స్) తెలుగులో తీయబోవు "కళా పిపాసి" అను చిత్రంలో నటించుటకు నూతన నటీనటులు కావలెను. నటనానుభవం, అభిలాష కలవారు ఈ క్రింది చిరునామా వారితో సంప్రదించవచ్చును.

నిర్మాత: వి. జె. చంద్రశేఖర రెడ్డి

దర్శకత్వం: విజయరత్నం సంగీతం; వి. శివారెడ్డి

వి. జె. చంద్రశేఖర రెడ్డి

28/414 C-1, సంగమేశ నగర్, సంగమేశ్వర టాకీస్ వెనుక, అనంతపురం.



మేము చతుర్థ సంవత్సరములో అడుగిడిన శుభ సందర్భముగా మా అభిమానులకు, ఖాతాదారులకు హార్దిక శుభాకాంక్షలు!

హోటల్ మేడూరి

హై క్లాస్ బోర్డింగ్, లాడ్జింగ్ అండ్ రెస్టారెంటు (ఏ. సి.)

రాజమండ్రి.

ఫోన్ - 5271 [10 లైన్‌లు]

అత్యంత ఆధునిక సౌకర్యాలతో అన్ని వసతులు గలిగి, రాజమండ్రి పట్టణంలో నడిబొడ్డున వుంది సహజసిద్ధమైన వాతావరణంలో టెలిఫోన్, చానల్ మ్యూజిక్, అటాచ్డ్ బాతులతో విశాలమయిన గదులు [ఏ సి. మరియు నాన్ - ఏ. సి] సరసమయిన ధార్జీలతో — ఆదరపూర్వకమయిన సేవ నిస్తుంది

హోటల్ మేడూరి

విశాలమయిన కారు పార్కింగ్,

ఎయిర్ కండిషన్డు రెస్టారెంటు,

అన్నింటిని మించి పసందైన వంటకాలు, ఫలహారాలకు

హోటల్ మేడూరి

ప్రొపయిటర్స్:

మేడూరి సత్యనారాయణ అండ్ సన్స్

హోటల్ ఫోన్- 5271 రెసిడెన్స్- 4045

రైళ్ల రాకపోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

	పోక	రాక
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 2-50	సా. 4-15
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2-15	మ. 1-35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3-55	ఉ. 8-45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5-15	ఉ. 9-45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 5-40	ఉ. 8-30
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7-05	ఉ. 7-15
విశాఖపట్నం (శీలి) ఎక్స్‌ప్రెస్	రా. 8-55	ఉ. 6-15
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 9-05	ఉ. 5-50
నాగపూర్ పాసింజర్	ఉ. 6-20	రా. 11-55
రాయచూర్ పాసింజర్	ఉ. 6-55	ఉ. 11-15
వర్గాండ పాసింజర్	మ. 3-00	మ. 12-15
పూనె పాసింజర్	రా. 6-40	రా. 9-50
పర్లి పైజ్‌వాడ్ పాసింజర్	రా. 10-15	ఉ. 8-05

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

ఆంధ్ర ప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7-30	మ. 2-10
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 6-20	రా. 9-45
కొయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్	మ. 12-25	సా. 3-40
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2-50	మ. 12-55
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా. 4-35	ఉ. 7-55
మిరాజ్ ఎక్స్‌ప్రెస్	సా. 4-35	ఉ. 11-45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5-50	ఉ. 9-00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7-45	ఉ. 6-35
పరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9-00	ఉ. 6-20
విశాఖపట్నం (శీలి) ఎక్స్‌ప్రెస్	రా. 9-45	ఉ. 5-20
పర్లి పైజ్‌వాడ్ పాసింజర్	ఉ. 9-15	రా. 7-20
తిరుగంటి షటిలి	ఉ. 6-20	సా. 5-05
నాగపూర్ పాసింజర్	ఉ. 7-40	రా. 10-40
వర్గాండ పాసింజర్	సా. 3-50	ఉ. 11-15

గమనిక:

1. ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ వారమునకు మూడుసార్లు సికింద్రాబాద్ నుండి ఆది, మంగళ, బుధ శుక్ర వారములలో బయలుదేరును. తిరిగి నుండి వచ్చు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌వరకు ఆది, మంగళ, గురు, శుక్రవారములలో చేరును.

2. బెంగళూరు న్యూఢిల్లీ మధ్య కర్నాటక ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్ ద్వారా ప్రయాణించును. బెంగళూరు నుండి న్యూఢిల్లీ పోవు ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి సోమ, గురు వారములలో సికింద్రాబాద్‌నకు ఉ. 7.15 గం. లకు చేరి, ఉ. 7.30 గం.లకు బయలుదేరును. న్యూఢిల్లీ నుండి బెంగళూరు పోవు ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాద్‌నకు ప్రతి మంగళ, శుక్ర వారములలో ఉ. 5.45 నకు చేరి, ఉ. 6.00 గం.లకు బయలుదేరును.

సికిందరాబాద్ (మీటర్‌గేజ్)

కాజీపేట్ ఎక్స్‌ప్రెస్	సా. 5-10	ఉ. 8-10
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 3-05	ఉ. 9-40
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6-35	ఉ. 8-45
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బ్రాంచీ)	రా. 8-45	ఉ. 4-30
ముంబాయి పాసింజర్	ఉ. 5-15	రా. 10-40
విజయవాడ పాసింజర్	ఉ. 10-50	ఉ. 9-55
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ. 3-20	మ. 2-45
ముంబాయి ఫాస్ట్ పాసింజర్	రా. 9-20	ఉ. 6-30

కాచిగూడ (మీటర్‌గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3-28	ఉ. 9-15
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6-00	రా. 9-25
అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బ్రాంచీ)	రా. 8-05	ఉ. 5-10
భద్రాచలం పాసింజర్	ఉ. 6-10	రా. 9-10
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ. 9-15	సా. 5-45
అజ్మీర్ ఫాస్ట్ పాసింజర్	మ. 2-40	మ. 3-35
కర్నూల్ పాసింజర్	రా. 8-10	మ. 2-35
ముంబాయి ఫాస్ట్ పాసింజర్	రా. 8-40	ఉ. 7-15
హుస్సేన్ ఎక్స్‌ప్రెస్	సా. 5-33	ఉ. 7-35

Published by Nageswara R